


నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవసరం.


# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 • సంచిక : 207 • పేజీలు : 12 • శనివారం 20 ఏప్రిల్ 2024 • వెల : రూ. 5.00

Published from : Vijayawada | Visakhapatnam | Srikakulam | Rajahmundry | Kurnool | Guntur | Ongole | Nellore Tirupati


◆ జగన్‌ని ఇంటికి పంపాల్సిందే
◆ ఏపిలో వచ్చేది కూటమి ప్రభుత్వమే..
◆ కేంద్రం అండతో ఏపిని అభివృద్ధి చేద్దాం
◆ రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసిన జగన్
◆ అన్ని వర్గాలను మోసం చేసిన ఘనుడు జగన్
◆ వైకాపా పాలనలో ప్రజల ఆదాయం పెరిగిందా..?
◆ ఆంధ్రప్రదేశ్ చరిత్ర మార్చే కీలక తరుణమిది..
◆ రాయలసీమకు ఒక్క సాగునీటి ప్రాజెక్టు కూడా ఇవ్వలేదు
◆ విద్యపై పెట్టిన ఖర్చు ఎంత? వచ్చిన ఫలితాలేంటి?
◆ కేంద్రం సహకారం కూడా రాష్ట్రానికి అవసరం
◆ వైసిపికి అధికారం ఇస్తే అన్ని రంగాలను, వ్యవస్థలు ధ్వంసం



# ఏపికి ఒక్క పరిశ్రమ తెచ్చారా?

కర్నూలు జిల్లా ఆలూరు సభలో చంద్రబాబు విమర్శలు

**కర్నూలు, ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక):** ఈ ఎన్నికలు ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్‌ను మార్చే ఎన్నికలని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. అవినీతి చక్రవర్తి జగన్‌ను ఇంటికి పంపాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం రాబోతోందని, ఏపికి పట్టిన పీడ విరగడ అవుతుందని అన్నారు. కర్నూలు జిల్లా ఆలూరులో నిర్వహించిన ప్రజాగళం సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఏబీసీడీ వర్గీకరణ తెచ్చి మాదిగలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రాన్ని జగన్.. రూ.13లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చి, ఉద్యోగులకు జీతాలు కూడా మిగతా 7లో

## దుబాయ్‌లో స్తంభించిన జనజీవనం

◆ భారీ వర్షానికి దుబాయ్ అతలాకుతలం
◆ ఎన్నడూ లేనంతగా కుండపోత వర్షం
◆ వర్షపునీటితో నిండిపోయిన రహదారులు
◆ నాలుగు రోజులు గడుస్తున్నా దయనీయ పరిస్థితులు
◆ కనీస అవసరాలు తీరక అల్లాడిపోతున్న ప్రజలు
◆ పలు కార్యాలయాలు, స్కూళ్లకు సెలవులు ప్రకటన



**దుబాయ్,ఏప్రిల్ 19 :** గత మంగళవారం కురిసిన భారీ వర్షానికి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అతలా కుతలం అయింది. ఎన్నడూ లేనంతగా కుండపోత వర్షం కురిసింది. ఏడాదిన్నర వర్షమంతా కొన్ని గంట ల్లోనే కురిసి దుబాయ్‌ను దడదడలాడించింది. పలుచోట్ల రోడ్లు, ఇళ్లు ఏకమైపోయాయి. మరికొన్ని కోతకు గురయ్యాయి. భారీ నీటి మిగతా 7లో

## విపక్షాల మాటలు నమ్మకండి



◆ 14 ఏళ్లలో బాబు చేసిన మంచి పని ఒక్కటి కూడా లేదు
◆ చంద్రబాబు పేరు చెప్తే ఒక్క పథకమైనా గుర్తుకొస్తుందా?
◆ దత్తపుత్రుడు టికెట్లు ఇస్తే ఏర్పడిన కూటమి కాదు
◆ మేమంతా సిద్ధం సభలో సీఎం వైఎస్ జగన్

**కాకినాడ,ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక):** కాకినాడలో జరిగిన మేమంతా సిద్ధం సభలో సీఎం వైఎస్ జగన్ విపక్షాలపై నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో విపక్ష కూటమి చంద్రబాబు మిగతా 7లో

## కాంగ్రెస్‌పై మమతా సంచలన ఆరోపణలు



**కలకత్తా , ఏప్రిల్ 19 :** ఎన్నికల ప్రచారంలో మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈసారి ఆమె ఇండియా కూటమి పార్టీలు కాంగ్రెస్, వామపక్షాలపైనే విరుచుకుపడ్డారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీతో కలిసి కాంగ్రెస్, వామపక్షాలు తృణమూల్ కాంగ్రెస్‌పై కుట్ర పన్నుతున్నాయని ఆరోపించారు. అసలు ఇండియా కూటమిని ఏర్పాటు చేసిందే తానని, కూటమికి ఇండియా అనే పేరు మిగతా 7లో

## ఇరాన్‌పై ప్రతీకార దాడులు..

- క్షిపణి దాడులు చేసిన ఇజ్రాయిల్



**టెహ్రాన్,ఏప్రిల్ 19 :** ఇజ్రాయెల్ అన్నంత పనీ చేసినట్లు తెలుస్తోంది. ఇటీవల ఇరాన్ చేసిన దాడులకు ప్రతీకారంగా ఆ దేశం క్షిపణులను ప్రయోగించినట్లు అమెరికాకు చెందిన ఓ సైనికాధికారి వెల్లడించారు. ఇరాన్‌లో శుక్రవారం తెల్లవారుజామున పెద్ద ఎత్తున పేలుడు శబ్దాలు వినిపించినట్లు వార్తలు మిగతా 7లో

## ఓటేయకున్నా ఫర్వాలేదు..

◆ మీ కుమారుడిని ఆశీర్వదించండి
◆ మాజీ రక్షణమంత్రి ఆంటోనికి రాజ్‌నాథ్ సూచన

7లో



## కేసుల భయంతో హోదా తాకట్టు

◆ జగన్ ప్రభుత్వం..శిలాఫలకాల ప్రభుత్వం ◆ జగన్ తీరుపై షర్మిల మండిపాటు



**ఆలూరు,ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక):** రాష్ట్ర మంతా వైకాపా మాఫియా రాజ్యమేలుతోందని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఎక్కడ చూసినా మద్యం మాఫియా, మట్టి మాఫియా, ఇసుక మాఫియా చెలరేగిపోతోందన్నారు. "వేదవతి ప్రాజెక్టును పూర్తి చేస్తానని జగన్ హామీ ఇచ్చారు. ఐదేళ్లలో ఒక్క మిగతా 7లో

## ప్రజలు కాంగ్రెస్‌ని తిరస్కరించారు



◆ వద్దని చెప్పినా వాళ్లు మళ్లీ వస్తున్నారు..
◆ ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు

**అమ్రోహా,ఏప్రిల్ 19 :** కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ, సమాజ్ వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ పై ప్రధాని నరేంద్ర మోదీ మిగతా 7లో



## ఏపిలో ట్రిబుల్ ఇంజన్ పాలన..

◆ నామినేషన్ దాఖలు చేసిన పురందేశ్వరి
◆ కేంద్రమంత్రి వికె సింగ్ హాజరు..
◆ మహిళలపై పెరిగిపోయిన దాడులు
◆ ఏపీలో కొత్త పరిశ్రమలు రావటం లేదు
◆ ఐదేళ్ల వైసీపీ పాలనలో విధ్వంసం..

**రాజమండ్రి,ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక):** ఏపీలో ట్రిబుల్ ఇంజన్ పాలన అవసరమని బీజేపీ అధ్యక్షురాలు, రాజమండ్రి బీజేపీ పార్ల మెంట్ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. శుక్రవారం నాడు తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాజమండ్రి మిగతా 7లో

## జగన్‌పై చర్యలు తీసుకోండి




◆ జగన్‌పై ఎన్నికల సంఘానికి జనసేన ఫిర్యాదు..
◆ పోలీసుల వైఖరిపై తెదేపా ఫిర్యాదు..
◆ సీఎం వ్యాఖ్యలు కోడ్ ఉల్లంఘన కిందకు వస్తాయి..
◆ సానుభూతితో ఎన్నికల్లో గెలిచేందుకు ప్రయత్నాలు

7లో

## బాబు తరఫున భువనేశ్వరి నామినేషన్..



◆ రాక్షస పాలనను అంతం చేయాలి
◆ రాష్ట్రంలో జోరుగా నామినేషన్ల సందడి
◆ తొలి రోజునుంచే మొదలైన నామినేషన్లు

**కుప్పం,ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక):** తెదేపా అధినేత చంద్రబాబు తరఫున ఆయన సతీమణి నారా భువ నేశ్వరి నామినేషన్ వేశారు. కుప్పంలో రిటర్నింగ్ అధికారి (ఆర్వో)కి నామి నేషన్ పత్రాలను ఆమె సమ ర్పించారు. అంతకుముందు భారీ ర్యాలీగా ఆర్వో కార్యాలయం మిగతా 7లో

## తిరుమలలో అగ్నిప్రమాదం



◆ భారీగా ఎగసిపడుతున్న మంటలు..!
◆ అప్రమత్తమై మంటలను అదుపు చేసే ప్రయత్నం
◆ ఈ ప్రమాదం ఎలా జరిగిందనేది ఇంత వరకు ఎవరికి సమాచారం లేదు..

**అమరావతి,ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక):** పముఖ పుణ్యక్షేత్రం తిరుమలలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. తిరుమల నుంచి మిగతా 7లో

## ముగిసిన తొలి విడత ఎన్నికల సమరం

◆ దాదాపు 60% పోలింగ్ నమోదు..
◆ దేశవ్యాప్తంగా తొలిదశ పోలింగ్ ప్రారంభం
◆ తమిళనాడులో స్టాలిన్ సహా ప్రముఖుల ఓటు..
◆ రాజస్థాన్‌లో ఓటేసిన సిఎం భజన్‌లాల్ శర్మ
◆ మధ్యప్రదేశ్‌లో ఓట్ వేసిన కమల్‌నాథ్





**న్యూఢిల్లీ,ఏప్రిల్ 19 :** సార్వత్రిక ఎన్నికల సమరంలో తొలి విడత పోలింగ్ శుక్రవారం ముగిసింది. పలు చోట్ల స్వల్ప హింసాత్మక ఘటనలు మినహా ప్రశాంతంగా జరిగింది. సాయంత్రం మిగతా 7లో

ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# అమెరికాలో ఆదిశంకరాచార్య

అమెరికాలోని అట్లాంటాలో 108 అడుగుల ఆదిశంకరాచార్య విగ్రహం స్థాపించడానికి ప్రణాళికలు జరుగుతున్నాయి.మన తెలుగువారైన మోచర్ల శశిభూషణ్ ఈ మహానిర్మాణానికి మూలస్థంభంగా నిలుస్తున్నారు. 500 ఎకరాల స్థలాన్ని ఇప్పటికే సేకరించారు.అఖండ భారత ఖ్యాతిని అఖండ జ్యోతిగా వెలిగించే అపురూప నిర్మాణాలు ఎన్నో ఇక్కడ రూపుదాల్చుకోనున్నాయి. అందులో శంకరాచార్య విగ్రహం ప్రధాన ఆకర్షణగా నిలువనుంది. ఈ విగ్రహాన్ని ఎలా నిర్మాణం చెయ్యాలనే అంశంపై పరిశోధనలు జరుగుతున్నాయి.ఈ విగ్రహ నిర్మాణానికి సుమారు 200 కోట్ల రూపాయలు కావాల్సివస్తుందని లెక్కలు వేస్తున్నారు.పూర్తి సమాచారం ఇంకా తెలియాల్సివుంది. అత్యంత త్వరలో ఆ అద్భుతం ఆవిష్కరణ కానుంది. మన పీఠాధిపతులు,ప్రధానమంత్రి,దేశాధినేతల సమక్షంలో ఈ మహోత్సవం జరపాలని నిర్వాహకులు భావిస్తున్నారు. అమెరికా ప్రభుత్వం నుంచి కూడా మంచి సహకారం అందుతున్నట్లుగా శశిభూషణ్ మాటలు బట్టి తెలుస్తోంది. అమెరికాలో నివసిస్తున్న మన భారతీయలే కాక, అమెరికన్లు మొదలు మిగిలిన దేశస్థులు ఎందరో ఈ మహాయజ్ఞంలో భాగస్వామ్యులు కావడానికి సిద్ధపడడం శుభ పరిణామం. కుర్తాళ పీఠాధిపతి శ్రీ సిద్ధేశ్వరానంద భారతీస్వామి ఆశీస్సులతో ఈ ప్రాజెక్టుకు ప్రారంభించినట్లు సమాచారం. ఈ 500 ఎకరాల ప్రాంగణంలో దేవాలయాలు, యోగా కేంద్రాలు, సంప్రదాయ వ్యవసాయ క్షేత్రాలు, గోశాలలు,ఆరోగ్య నిలయాలు, 64 కళల స్వరూపాలు, వేద విద్యా భాండాగారాలు మొదలైన భారతీయ ప్రతిరూపాలు ఎన్నో దర్శనం కానున్నాయి. ఈ ప్రాజెక్టు విలువ 3 వేల కోట్ల రూపాయల వరకూ వుంటుందని అంచనా వేస్తున్నారు. ఈ తరుణంలో ఆదిశంకరాచార్యుల ప్రాభవాన్ని, ప్రభావాన్ని ఒకసారి తలుచుకుందాం. భారతీయ సంప్రదాయంలో ముగ్గురిని 'జగద్గురువులు'గా భావించి గౌరవించి పూజిస్తారు. ఒకరు సాక్షాత్తు శ్రీకృష్ణ పరమాత్మ. రెండవవారు వ్యాస భగవానుడు. మూడోవారు ఆది శంకరాచార్యులు. వీరిలో శ్రీకృష్ణుడు దైవం, వ్యాసుడు మహర్షి,ఆదిశంకరుడు తత్త్వవేత్త. ఆది శంకరాచార్యుడిని అపర శంకర స్వరూపంగా అభివర్ణిస్తారు. ప్రపంచవ్యాప్తంగా హిందూ మతాన్ని ఉద్ధరించిన ఈ మనీషామూర్తిని వర్ణించాలంటే మాటలు సరిపోవు.ఆ ప్రతిభ జగదాశ్చర్యకరం. ఆ బోధనలు జగదానందకారకం."రెండు లేవు, అంతా ఒకటే" అంటూ అద్వైత సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన తీరు, సమతను స్థాపించిన వైనం పరమాద్భుతం! ఆయన జనన,మరణ కాలాదులపై స్పష్టత లేకపోయినా,కేవలం కొన్ని వందల సంవత్సరాల క్రితం ఈ భూమిపై నడయాడిన దైవస్వరూపంగా విశ్వసిస్తారు. దేవభూమిగా మన్ననలు అందుకున్న కేరళ రాష్ట్రం ఈ మాననీయుని జన్మభూమి. ఆర్యుల జన్మల గురించి ఎంచరాదని పెద్దల మాట. కేవలం 32 ఏళ్ళు మాత్రమే భౌతికంగా ఈ భూమిపై నడయాడినా,అనంతకాలంలో నిలబడే సారస్వతాన్ని మనకు గొప్ప కానుకగా అందించి వెళ్లిపోయాడు.వందల ఏళ్ళనాడే ఆసేతు శీతాచలం సంచరించి, విస్తృతంగా జ్ఞాన బోధ చేసి మానవాళి ఐక్యతకు పునాదులు వేశాడు. వేదమయమైన వ్మాయానికి అద్భుతమైన వ్యాఖ్యలు రచించాడు. బ్రహ్మసూత్రాలు, ఉపనిషత్తులు, భగవద్గీతకు ఆదిశంకరుడు చేసిన భాష్యం అమృత తుల్యం. హిందూ మతంలోని సౌందర్యాన్ని తాను దర్శించి మనకు దర్శనం చేయించాడు. ఈ ప్రస్థానంలో ఉపన్యాసాలు, చర్చలు, బోధనలు,రచనలు వంటి అనేక మార్గాలను ఎంచుకున్నాడు. భరతభూమిలోని నాలుగు ప్రాంతాలలో నాలుగు విశిష్ట పీఠాలను స్థాపించాడు. సనాతన హిందూ సంప్రదాయ పునరుద్దీపనకు ఆదిశంకరుడు చేసిన కృషి అనన్య సామాన్యం. ఈ మహనీయుని జీవితానికి సంబంధించి అనేక గాథలు ప్రచారంలో ఉన్నాయి. ఆ గాథలను పరిశీలిస్తే,ఆ విశేషాలు తెలుసుకుంటే పులకిత గాత్రులమవుతాము. కేరళలోని పూర్ణానది ఒడ్డున ఉన్న కాలడిలో ఆర్యాంబ, శివగురులకు జన్మించినట్లు తెలుస్తోంది. వైశాఖ శుద్ధ పంచమి నాడు శివుని జన్మనక్షత్రమైన ఆరుద్ర నక్షత్రంలో జన్మించారని చెబుతారు. ఈ పుట్టు ప్రతిభావంతుడి విశేషాలు ఆశ్చర్యజనకాలు.జ్ఞాన దర్శనం, ప్రదర్శనం,కవితా ధార,ధారణ, గ్రాహ్యం అన్నీ అపూర్వమైనవే. ఆయన దివ్య మేధ నుంచి పుట్టిన స్తోత్రాలు సాక్షాత్తు శారదా గాత్రాలు. సౌందర్యలహరి, కనకధారాస్తవం వంటివి ఎన్నో గొప్ప ఉదాహరణలుగా నిలుస్తాయి.నర్మదా నదీ తీరంలోగోవింద భగవత్పాదులను దర్శనం చేసుకున్న శుభవేళ చెప్పిన 'దశశ్లోకి'ని విన్నంతనే.. దివి నుంచి భువికి దిగివచ్చిన సాక్షాత్తు శంకర స్వరూపంగా ఆదిశంకరుడిని భగవత్పాదులు దర్శించారు. గోవిందునికి తొట్ట తొలిగా శంకరుడు పాదపూజ చేసి తన గురుభక్తిని చాటుకున్నారు.అలా గురుసేవకు, గురు –శిష్య పరంపరా సంప్రదాయానికి బీజం వేశాడు. తదనుగుణంగా గురు శుశ్రూష చేసి విద్యాభ్యాసం చేశాడు. అక్కడ నుంచి వారణాసి పయనమై అనేక దివ్య జ్ఞానానుభూతులు పొందాడు. అక్కడే సదానందుడు అనే బ్రహ్మచారి ప్రథమ శిష్యుడుగా దొరికాడు. గంగానదికి కాలకృత్యాలకు వెళ్తున్న సమయంలో చండాలుడు ఎదురైన వేళ చెప్పిన 'మనీషా పంచకం' పరమ రమణీయం. ఇవి కేవలం ఐదు శ్లోకాలు మాత్రమే. అలా పరమశివుడు నుంచి కర్తవ్యబోధ పొందాడు. అక్కడ నుంచి బదరికి వెళ్ళాడు. అక్కడ జరిగిన పండిత గోష్ఠి అద్భుతం. ఉపనిషత్తులకు, భగవద్గీతకు,బ్రహ్మసూత్రాలకు భాష్యం రాశాడు. దీనినే 'ప్రస్థానత్రయం' అంటారు. వ్యాసభగవానుడితో జరిగిన చర్చ అపురూపం. ఈ ప్రస్థానంలో ఆదిశంకరుడికి అనేకమంది మహనీయులైన శిష్యులు కూడా ఏర్పడ్డారు.బౌద్ధ,జైన మత ప్రభావాలతో హిందూమతానికి కాస్త క్షీణదశ ఏర్పడిన క్రమంలో ఆదిశంకరాచార్యుడి అవతారం అద్భుతమైన విజయాలను సనాతన హిందూ సంప్రదాయానికి అందించింది. శృంగేరి, ద్వారక, పూరి, జ్యోతిర్మఠంలో ఆయన స్థాపించిన పీఠాలు ఆధ్యాత్మిక జ్ఞాన పీఠాలుగా నేటికీ అఖండ జ్యోతులు వెలిగిస్తున్నాయి. లోకశంకరుడైన శంకరుని అవతారం సత్యం, శివం, సుందరం.

## తెలుగు చిత్రసీమలో

# ప్రథమ నేపథ్య గాయకుడు ఎమ్మెస్

**- ఏప్రిల్ 20...ఎమ్మెస్ రామారావు వర్ధంతి**



"శ్రీ హనుమాన్ గురుదేవులు నా యెద పలికిన సీతా రామ కథ....నే పలికెద సీతా రామ కథ"... ఎమ్మెస్ రామారావు సుమధుర కంఠం నుండి జాలువారిన సుందరాకాండ వినని తెలుగు వారు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. హనుమాన్ జయంతి, శ్రీ రామ నవమి నేపథ్యం లో, హనుమాన్ మండల దీక్షలు, రామ నవరాత్రుల సందర్భంగా ఎక్కడ విన్నా సుందరా కాండ వినిపించడం సర్వ సాధారణమే. అంతేకాక, ఆంజనేయ, రామాల యాలలో నిరంతరం మైకుల ద్వారా రామారావు గానం చేసిన సుందరా కాండ ప్రతిధ్వనించడం కద్దు. మోపర్తి సీతారామారావు అంటే ఎవరో చాలామందికి వెంటనే స్ఫురించక పోవచ్చును. కాని ఎం.ఎస్.రామారావు అనగానే తెలుగు సినిమాల తొలి నేపథ్య గాయకునిగా సంగీతాభిమానులకు, పాత తరం సినీ ప్రేక్షకులకూ ఆయన గుర్తుంటారు. సుందరదాసు' అన గానే ఆయన యావత్ తెలుగు ప్రజలందరికీ సుపరిచితులు, సుప్రసిద్ధులు. ఆయన రచించి, సంగీతం సమకూర్చి గానం చేసిన 'సుందరకాండ' గీతాలు యావ దాంధ్ర దేశంలోనూ మారు మ్రోగాయి. మారు మ్రోగుతు న్నాయి. ఇంకా మారు మ్రోగుతూనే ఉంటాయి. రామాయణంలోని మధురమైన 'సుందరకాండ' కథను, తేట తెలుగులో, మృదు మధుర మైన శైలిలో ఆయన పాడిన తీరు అసమానం, అపూర్వం, అద్వితీ యం. ఇలా మూడు విధాలుగా స్వీయ రచన గావించి, సంగీతం సమకూర్చి, స్వయంగా గానం చేసిన అసమాన ప్రతిభాశాలి ఎమ్మెస్ రామారావుకు ముందు మరొక లేరనడం అతిశయోక్తి కాదు. ఆయనకు "సుందర దాసు" అనే బిరుదు ఉంది. గేయ రూపంలో రచించి గానం చేసిన రామాయణ భాగం సుందరకాండము "ఎమ్మెస్ రామారావు సుందర కాండ" గా సుప్రసిద్ధం. తులసీదాసు రచించిన హనుమాన్ చాలీసాను తెలుగులోకి అనువదించి ఆకాశవాణిలో పాడారు. ఆ రెండూ ఆయనకు మంచి గుర్తింపును, ఖ్యాతిని తెచ్చిపెట్టాయి. ఎమ్మెస్ రామారావు (మోపర్తి సీతారామారావు) 1921 మార్చి 7న గుంటూరు జిల్లా అమృతలూరు మండలానికి చెందిన మోపర్రు గ్రామలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు మోపర్తి రంగయ్య, మంగమ్మ గార్లు సీతారామ భక్తులు. చిన్నతనం నుండే రామారావు గారు పాటలు పాడుతుండేవారు. ఆయన విద్యాభ్యాసము నిడుబ్రోలు ఉన్నత పాఠశాలలో, గుంటూరు హిందూ కళాశాలలో జరిగింది. ఇంటర్మీడియేట్ రెండవ సంవత్సరం చదువుతున్న రోజుల్లో (1941లో) అంతర్ కళాశాలల లలిత సంగీత పోటీలో మొదటి బహుమతి గెలుచుకున్నారు. న్యాయనిర్ణేతల్లో ఒకరైన అడవి బాపిరాజు చలన చిత్ర రంగంలో ప్రవేశించమని ఆయనను చాలా ప్రోత్సహించారు. 1944లో ప్రఖ్యాత సినీ దర్శక నిర్మాత వై.వి.రావు తన తహసీల్దార్ చిత్రంలో ఎమ్మెస్ చేత మొదటి సారిగా "ఈ రేయి నన్నొల్ల నేరవా రాజా" అనే ఎంకి పాట పాడించారు. ఆ చిత్రంలో కథా నాయకుని పాత్ర పోషించిన సి.హెచ్. నారాయణరావుకు పాడారు. తెలుగు చలన చిత్ర చరిత్రలో ఇది మొట్ట మొదటి నేపథ్య గానం. అలా తెలుగు చలనచిత్ర చరిత్రలో మొట్టమొదటి నేపథ్య గాయకు లుగా గుర్తింపు పొందారు. తరువాత ఎమ్మెస్ దీక్ష, ద్రోహి, మొదటిరాత్రి, పాండురంగ మహాత్యం, నా యిల్లు, సీతారామ కల్యాణము, శ్రీరామాంజనేయ యుద్ధము మొదలైన సినిమాలలో పాడారు. 1944 నుంచి 64 వరకు తెలుగు చలన చిత్రాలలో నేపథ్య గాయకునిగా మద్రాసులో నివసిం చిన ఆయన 5 సంవత్సరాల పాటు కర్ణాటక శాస్త్రీయ సంగీతం నేర్చు కున్నారు. కొన్ని పాటలు రాసి నల్లపిల్ల, తాజ్ మహల్, హంపి, కనీసం, హిమాలయాలకు రాలేనయ్యా, మొదలైన గ్రామఫోన్ రికార్డులు ఇచ్చారు. నీరాజనం చిత్రంలో "ఈ విశాల ప్రశాంత ఏకాంత సౌధములో నిదురించు జహాపనా" పాటలో ఎమ్మెస్ గొంతు వినిపించింది. 1963 సంవత్సరాంతంలో మద్రాసు వదిలి వెళ్లి, రాజమండ్రి చేరుకుని 1974వరకు అక్కడే నివసించారు. అక్కడ నవభారతి గురుకులంలో పది సంవత్సరాలు ఉద్యోగం చేసా రు. 1970 లో పెద్ద కుమారుడు బాబూరావు భారతీయ వాయుసేన ఇండియన్ ఏర్ ఫోర్స్‌లో పైలట్ ఆఫీసరుగా నియమితు డైనారు. 1971లో పాకిస్థానుతో జరిగిన యుద్ధ కాలంలో అతని ఆచూకీ తెలియ లేదు. తల్లి తండ్రులిద్దరూ భయం చెంది కుమారుని క్షేమం కోసం వాయు కుమారుడైన హను మంతుని ఆరాధించడం మొదలు పెట్టారు. తర్వాత కొంత కాలానికి అబ్బాయి క్షేమంగా ఇల్లు చేరడంతో శ్రీ హనుమానుడే వారి ఇష్ట దైవమై నాడు. ఆయన హనుమాన్ చాలీసా, సుందరకాండ వ్రాయ డానికి అదే ప్రేరణ. 1972 నుండి 74 వరకు తులసీదాసు హనుమాన్ చాలీసాను హిందీ నుంచి తెలుగు లోనికి అనువదించారు, తన పేరుతో అవినాభావ సంబంధమేర్పడ్డ సుందరకాండ గేయ రచన చేశాడు. 1975 నుంచి హైదరా బాదులోని చిక్కడపల్లిలో నివసించారు. రామారావుకు 1977 సంవత్సరంలో సుందరదాసు అనే బిరుదాన్ని ఇచ్చారు. ఈయన ఏప్రిల్ 20, 1992న హైదరా బాదులో తుది శ్వాస విడిచారు.

-రామ కిష్టయ్య సంగన భట్ల

## రంగస్థల నటుడు, దర్శకుడు

# బోలంపల్లి భాను ప్రకాష్

**జననం: 1939 ఏప్రిల్ 21**
**మరణం: 2009 జూన్ 7**



విద్యార్థి దశలో నటించాల్సిన అవసరం ఏర్పడింది. అదే జీవిత లక్ష్యమైంది. ఎందరో నటుల్ని తయారుచేసే అవకాశం కల్పించింది. దర్శకునిగా తీర్చి దిద్దింది. సినీరంగ ప్రవేశం కల్పించింది. లెక్కకు మించి బహుమతులు అందించింది. ఇంటిపేరును తెరమరుగు చేసింది. 'గాలివాన బాబు'గా చరిత్రలో నిలిపింది. నాటకం సజీవంగా బ్రతకాలని, ఎందరికో మార్గదర్శకం కావాలని ఆశించారు, అభిలాషించారు. అందుకోసం అహర్నిశలు శ్రమించారు బోలంపల్లి భాను ప్రకాష్. బోలంపల్లి భాను ప్రకాష్ 1939 ఏప్రిల్ 21న జన్మించారు. నల్గొండ వీరి జన్మస్థలం. తల్లి ఆండాలమ్మ, తండ్రి వెంకట హరి. ప్రాథమిక విద్య పూర్తయ్యాక, ప్రాథమికోన్నత విద్య నభ్యసించే తరుణంలో ముఖానికి రంగు పూసుకుని నటించే అవకాశం వచ్చింది. పాఠశాల వార్షికోత్సవాలకు నాటిక, నాటకాలు ప్రదర్శించటం ఆ కాలంలో ఆనవాయితీ. వీరి మేనమామ ధరణి శ్రీనివాసరావు నాటక రచయిత. వార్షికోత్సవాల సందర్భంగా భాను ప్రకాష్ చదివే కేశవా మెమోరియల్ స్కూలులో 'తారుమారు' అనే నాటకం ప్రదర్శించే ఏర్పాటు చేశారు. దానిలో ఒక పాత్ర ధరించే బాలుడు తక్కువయ్యాడు. మేనల్లుడు భాను ప్రకాష్‌కి అ పాత్ర యిచ్చి ప్రాక్టీసు చేయించి నటించే ఏర్పాట్లు చేశారు. అక్కడి ఉపాధ్యాయ బృందం ఆశించిన దానికన్నా మిన్నగా నటించాడు భాను ప్రకాష్. స్కూలు ప్రధానోపాధ్యాయులు ప్రశంసించటమే కాక బహుమతి కూడా అందించారు. అప్పటికి భాను ప్రకాష్ వయసు కేవలం 11 ఏళ్ళు మాత్రమే. అటు తర్వాత నటనపై ఆసక్తిని పెంచుకున్నారు. తమ కాలనీలోని పిల్లలను పోగు చేసి నాటకాలు ప్రాక్టీసు చేయటం ప్రారంభించారు. వినాయకచవితి, దసరా లాంటి పండుగలకు నవరాత్రులు జరిపించటం, రాత్రిళ్ళు హరికథలు, నాటకాల ప్రదర్శనలు ఏర్పాటు చేయటం ఆ కాలం ఆనవాయితీ. విద్యార్థి దశలో భాను ప్రకాష్ తయారు చేసిన నాటకాలకు మంచి డిమాండ్ వుండేది. నాటకం ప్రదర్శించమని కోరిన కొందరికి అవకాశం ఇవ్వలేకపోయేవారు కూడా. ఇంటర్ చదివే రోజుల్లో సైఫాబాద్ సైన్స్ కళాశాలలో విద్యార్థులకు నాటక పోటీలు నిర్వహించారు. స్వీయ దర్శకత్వంలో "డా.యజ్ఞం" నాటికను రూపొందించి, దానిలో డా.యజ్ఞం పాత్రను ధరించారు. ఉత్తమ దర్శకునిగా బహుమతి అందుకున్నారు. దర్శకునిగా మొదటి ప్రయత్నమే బహుమతి అందించటంతో ఆ తర్వాత నటుడిగా, దర్శకునిగా కొనసాగారు. ఇంటర్ చదువుతున్న రోజుల్లోనే 'హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్'లో యల్.డి.సి గా అవకాశం వచ్చింది. ఆ అవకాశం వారి జీవితానికి గొప్ప మలుపు. భాను ప్రకాష్ నాటక కళకు అక్కడ మంచి ప్రోత్సాహం లభించింది. 1957లో ఉద్యోగంలో చేరటం, నాటక ప్రదర్శనలు పెంపొందించటం జరిగేది. ఆర్.వి.యన్ రామస్వామి అనే ఒక నాటక రచయితతో పరిచయం పెరిగింది. 1960లో ఆయనతో కలిసి 'కళారాధన' అనే ఒక కళాసమితిని ఏర్పాటు చేశారు. కళారాధన ద్వారా రూపొందించిన వాటిని స్థానికంగా ప్రదర్శించటానికి మాత్రమే పరిమితం కాకుండా పోటీలలో ఎక్కువగా పాల్గొనేవారు. అలా వారికి మంచి గుర్తింపు వచ్చింది. ఎక్కడ పోటీలు నిర్వహించినా కళారాధన తరపున ప్రదర్శన లివ్వటం, బహుమతులు అందుకోవటం ఆనవాయితీగా మారిపోయింది. ఆర్.వి.యన్ రామస్వామి రాసిన 'గాలివాన' నాటకంతో పాటు, "గుడిగంటలు', 'గాలిపటం', 'శ్రీమాన్ శ్రీమతి' వంటి నాటకాలకు దర్శకత్వంతో సరిపెట్టుకోకుండా, పాత్రధారణ కూడా చేశారు. 1964లో రూపొందించిన 'యాచకులు' నాటకానికి మంచి గుర్తింపు వచ్చింది. 'వలయం', 'కెరటాలు' లాంటివి కూడా వీరి కళారాధన ద్వారా వెలుగులోకి వచ్చినవే. నాటకాలే కాదు నటులు కూడా వెలుగులోకి వచ్చారు. నూతన ప్రసాద్ అనే సినీ నటుడు ఈ కళారాధన ద్వారానే వెలుగు చూసిన నటుడు. భాను రూపొందించిన 'చీకటి కోణాలు' నాటకాన్ని తిలకించిన స్థానం నరసింహారావు ఆయన్ని ప్రశంశలతో ముంచెత్తారు.పగలు ఉద్యోగం, రాత్రి నాటకాలు నిత్యకృత్యమైపోయి, క్షణం తీరుబడి లేని దశలో 1967లో వివాహ ప్రయత్నాలు చేయగా, సరస్వతి అనే మహిళతో వివాహం జరిగే ముందే ఆమెతో నిబ్బరంగా మాట్లాడి, తన ఆశయాన్ని చెపుతూ– "జీవితంలో అవసరమైతే నిన్నైనా వదులుకుంటాను కానీ నాటకాలను వదులుకోను" అని చెప్పారట. అందుకామె అంగీకరించటంతో 1967 జూన్ 11న వారి వివాహం జరిగింది. ఆకాశవాణి 'ఏ' గ్రేడ్ ఆర్టిస్టుగా కొనసాగి వందల నాటకాల్లో తన వాణిని వినిపించారు. సాంఘిక నాటకాలకు హైదరాబాదులో మంచి గుర్తింపు తెచ్చిన భాను ప్రకాష్ ఢిల్లీ, మద్రాసు, కలకత్తా, కాన్పూర్ మొదలైన నగరాలలో కూడా పెక్కు ప్రదర్శనలు యిచ్చారు. 'చంద్రగుప్త', 'కన్యాశుల్కం', 'విశ్వశాంతి', 'సుడిగాలి', 'ఆపద్బాంధవులు, న్యాయం', 'పత్తర్ కీ ఆంసూ', 'తాజ్ కీ ఛాయా మే', 'గాలివాన', 'జీవన్నాటకం', 'ఒంటికాలి పురుగు', 'గాలిగోపురం', 'బాపూ బాటలో' లాంటి నాటకాలు వారికి మంచి పేరు తెచ్చి పెట్టాయి. అన్నపూర్ణ ఫిలిమ్స్ అధినేత దుక్కిపాటి మధుసూదనరావు భాను ప్రకాష్ నాటకాలను తిలకించి, వారి నటనను అభినందించి, తాను తీస్తున్న 'డాక్టరు చక్రవర్తి' (1964)లో చిన్న పాత్ర యిచ్చారు. ఆ తర్వాత 1967లో 'పూలరంగడు' చిత్రంలో మంచి పాత్ర లభించింది. ఆ తర్వాత 'చదువుకున్న అమ్మాయిలు', 'బుద్ధిమంతుడు', 'ఆత్మీయులు', 'అమాయకురాలు', 'విచిత్రబంధం', 'భక్త తుకారాం', 'అన్నదమ్ముల అనుబంధం', 'కల్పన', 'అన్నదమ్ముల సవాల్', 'ముద్దుల కొడుకు', 'సీతే రాముడైతే', 'పారిజాతం', 'శుభోదయం', 'అగ్ని సంస్కారం', 'గురుశిష్యులు', 'రాధాకృష్ణ', 'చిల్లర దేవుళ్ళు', 'దయామయుడు', 'శంకర్ దాదా జిందాబాద్' లాంటి చిత్రాల్లో నటించారు.సుమారు 50 ఏళ్ల పాటు నాటక, చలన చిత్రరంగాల్లో రాణించిన భాను ప్రకాష్‌కి రెండు రంగాల్లోనూ మంచి గుర్తింపు వచ్చింది. సుడిగాలి, గాలివాన నాటకాలకు ఉత్తమ దర్శకునిగా మూడేసిసార్లు రోలింగ్ షీల్డులు అందుకున్నారు. 1972లో రెండు బంగారు పతకాలు అందుకున్నారు. 1974లో బళ్ళారి రాఘవ పురస్కారంగా వెండి కిరీటం అందుకున్నారు. యువవాహినీ కళా సంస్థనేత కె.వెంకటేశ్వ రరావు పురస్కారం అందుకున్నారు. తెలుగు విశ్వవిద్యాలయం వారి ఉత్తమ నటుడి అవార్డు అందుకోవటంతో పాటు, 1992లో ఎ.ఆర్ కృష్ణ స్మారక పురస్కారం అందుకున్నారు. 1998లో ఉగాది పురస్కారం, జూలూరు వీరేశలింగం పురస్కా రం, కిన్నెర ఉగాది పురస్కారం, నాటక కృషీవలుడి పురస్కారం అందుకున్న భాను ప్రకాష్, 20 17లో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాకరంగా పంపిణీ చేసే నందమూరి తారక రామారావు రంగస్థల పురస్కారం కూడా అందుకున్నారు (మరణం తర్వాత అందజేయబడింది). తెలుగు రంగస్థల కళాకారులకు పరిచయం అవసరం లేని భాను ప్రకాష్ నాటకమే శ్వాసగా, నాటక మే జీవితంగా బ్రతికిన ఆదర్శ కళాకారుడు. గొప్ప నాటకాలకు తన నటనతో, దర్శకత్వ ప్రతిభతో జీవంపోసిన భాను ప్రకాష్ 2009 జూన్ 7న ఈ లోకాన్ని వీడి వెళ్ళిపోయారు.

– దాసరి ఆళ్వారస్వామి

# పోరాట యోధుడు కోసూరి అమర్నాథ్

**- ఏప్రిల్ 20 అమర్నాథ్ తృతీయ వర్ధంతి**

ఆయన ఒక పోరాట యోధుడు. కార్మిక ఉద్యమ కారుడు. సీనియర్ పాత్రికేయుడు. సీనియర్ వర్కింగ్ జర్నలిస్ట్ ఉద్యమనేత, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మాజీ సభ్యులు.రాజ్యాంగం, కోర్టులు, చట్ట సభలు, రాజకీయ ఘటనలు, సినిమాలు, ట్రేడ్ యూనియన్ ఉద్యమం వంటి అంశాలలో ఆయన ఒక విజ్ఞాన సర్వస్వం. పశ్చిమ గోదావరి జిల్లా పెనుమంట్ర మండలం మాముడూరు గ్రామంలో రైతు కుటుంబంలో కోసూరి సీతారామరాజు, సుభద్రమ్మ దంపతులకు 1952 సెప్టెంబర్ 15న అమర్నాథ్ జన్మించారు.అమర్నాథ్ ప్రాథమిక విద్యాభ్యాసం మాముడూరులో, ఎస్.ఎస్.ఎల్.సి. పొల మూరు హైస్కూల్ లో జరిగింది. భీమవరంలో పియుసి పూర్తి చేశారు. అమర్నాథ్ చిన్నతనంలోనే ఇంగ్లీష్ భాషలో గట్టి పట్టు సాధించారు. ఆయన సోదరులు ఆర్టీసీలో, రైల్వేలో ఉద్యోగాలు చేస్తూ ఏ.ఐ.టి.యు.సి. అనుబంధ కార్మిక సంఘాలలో క్రియాశీల నేతలుగా పని చేయగా, వారి ప్రభావంతో అమర్నాథ్ బాల్యంలోనే వామపక్ష భావ జాలంతో మమేకం అయినారు. బాల్యం నుండే బ్లిట్జ్ పత్రికను క్రమం తప్పకుండా చదివే అలవాటు చేసుకుని, ఆ పత్రికలో "వక్స్ పాపులీ" కాలమ్‌కు ఆరోజుల్లోనే రాస్తుండేవారు.ఇంగ్లీష్‌లో వచ్చిన మార్కుల ఆధారంగాఆయన 1972 ప్రాంతంలో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు ఎంపికయ్యారు. పదేళ్లపాటు న్యూఢిల్లీలో యు.పి.ఎస్.సి.కేంద్ర కార్యాలయంలోఉద్యోగం చేశారు. ఆయనకు భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ అగ్ర నేతలతో మంచి పరిచయాలు ఏర్పడ్డాయి.సి.పి.ఐ. కేంద్రకార్యాలయం అజయ్ భవన్ తోనూ,ఏ.ఐ.టి.యు.సి. కేంద్రంతోనూ సంబంధాలు ఉండటంతో ఆయనకు కార్మికోద్యమంతో మంచి సాన్నిహిత్యం ఏర్పడింది. కాని ఆరోగ్య కారణాలతో ఆయన ఉద్యోగాన్ని విడిచి ఆంధ్రప్రదేశ్‌కు తిరిగి వచ్చారు. 1984లో హైదరాబాద్‌లో ఆంధ్ర భూమిలో సబ్ ఎడిటర్‌గా చేరారు. విశాఖ పట్టణం, రాజమండ్రి, విజయవాడ కేంద్రాల్లో చీఫ్ సబ్ ఎడిటర్‌గా, న్యూస్ ఎడిటర్‌గా పనిచేశారు. హైదరాబాద్‌లోనే 2010 ప్రాంతంలో న్యూస్ ఎడిటర్‌గా పదవీ విరమణ చేశారు. తర్వాత ఎన్.ఎస్.ఎస్.వార్తా సంస్థకు కొంతకాలం పని చేశారు. కొన్నాళ్ళు ప్రజాతంత్ర వార పత్రికకు కూడా వ్యాసాలు రాశారు. ఏ.పి.యు.డబ్ల్యు.జే. రాష్ట్ర కార్యదర్శిగా, రాష్ట్ర అధ్యక్షునిగా సేవలు అందించారు. ఐ.జే.యు.జాతీయ కార్యవర్గ సభ్యునిగా, జాతీయ కార్యదర్శిగా పని చేశారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రెస్ అకాడమీ పాలక మండలి సభ్యునిగా రెండు సార్లు నియమితులు కాగా, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు రెండుసార్లు సభ్యునిగా ఎన్నికయ్యారు. పాత్రికేయులపై దాడులు-వారి భద్రతకు సంబంధించి ప్రెస్ కౌన్సిల్ ఏర్పాటుచే సిన సబ్ కమిటీకి చైర్మన్ గా పలు చోట్లకు వెళ్ళి, నివేదికలు సమర్పిం చారు. పాత్రికేయుల పై దాడులు జరిగినా, పత్రికా స్వేచ్ఛకు భంగం వాటిల్లినదని భావించినా పిలవని పేరంట మైనా, వెంటనే స్పందించిన కార్యశీలిగా గుర్తింపు పొందారు. ప్రెస్ కౌన్సిల్ కు ఫిర్యాదులు చేసి వాటిపై చర్యలు తీసుకోవాలని పెద్ద పోరాటం సాగించేవారు. కొన్నేళ్లుగా అధిక టీవీ న్యూస్ చానెళ్లలో అనుభవం గల విశ్లేషకునిగా పాల్గొన్నారు. ఐ.జే.యు. ప్రచురిస్తున్న "స్క్రైబ్స్ న్యూస్" ఆంగ్ల మాస పత్రిక సంపాదకునిగా పని చేశారు. గత పాతికేళ్ళుగా విరామం లేకుండా ఏ.పి.యు. డబ్ల్యు.జే, ఐ.జే.యు, సంబంధించి నివేదికలు, పత్రాలు, తీర్మానాలు, వేజ్ బోర్డుకు వినతి పత్రాలు తయారు చేయడంలో అమర్నాథ్ కీలకపాత్ర పోషించారు. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సమావేశాల కోసం ఢిల్లీ వెళ్లివచ్చిన అమర్నాథ్ కరోనా బారినపడి, నిమ్స్ ఆసుపత్రిలో చేరి మూడేళ్ల క్రితం ఏప్రిల్ 20న ఈ లోకాన్ని వదిలి వెళ్లారు.



## కాగితకు అడుగడుగునా

# జన నీరాజనం







**బంటుమిల్లి 19 ఏప్రిల్ (ఆంధ్రపత్రిక) :** కృష్ణా జిల్లా పెడన నియోజకవర్గం బీజేపీ జనసేన బలపరిచిన టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి కాగిత కృష్ణా ప్రసాద్‌కు ప్రజల్లో ఆదరణ గణనీయంగా పెరుగుతుంది. ప్రతి ఇంట్లోను కాగిత కృష్ణా ప్రసాద్ ను మహిళలు హరతులతో స్వాగతం పలకడం విశేషం. రోజు రోజుకి ప్రత్యర్థి పార్టీల నుంచి ఎన్‌డిఏలోకి వలసలు బాగా పెరుగుతున్నాయి. మరోవైపు గ్రామస్తులు పూలమాల లు వేస్తూ, శాలువాలతో కృష్ణా ప్రసాద్‌కు సన్మానం చేస్తుండటం చూస్తుంటే పెడనలో కాగిత గెలుపు పక్కా అని మెజారిటీ 20000 లా 30000 అనేదే తేలాలి అని రాజకీయ విశ్లేషకులు చర్చలు జరుపుతున్నారు. శుక్రవారం అర్తమూరు పంచాయతీలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కాగిత కృష్ణా ప్రసాద్ ముందుగా సర్దార్ గౌతు లచ్చన్న 18 వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులు అర్పించి, నారా చంద్రబాబు సూపర్ 6 పథకాల కు అకర్షితులై వైసీపీ నుంచి టీడీపీ లోకి జాయిన్ అయిన కాగిత అమరనాథ్, కాగిత రాంబాబు, యార్లగడ్డ రాంబాబు, తోకల సోములకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం బాసి నపాడు రామాలయంలో పూజ చేసి ప్రచారం ప్రారంభించారు. పార్టీ కార్యకర్త అనిల్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బీజేపీ జనసేన నాయకులు పంచకర్ల సురేష్, మురళి, కూనపురెడ్డి వీరబాబు, ర్యాలీ సత్యనారాయణ, బండ్రెడ్డి ఆంజనేయులు, బొర్రా కాశీ, యిల్లూరి లీలా, కూనసాని చిన్న, పిన్నెంటి రత్తయ్య, యార్లగడ్డ శ్రీను, సుజ్ఞానం బాషు, భూపతి రమేష్, తాత రాజా, ఎండీ నజీర్, రత్నం తదితరులు పాల్గొన్నారు.

# నిజాన్ని గెలిపించండి

### కొండపల్లిలో 15వ వార్డులో ఎన్నికల ప్రచారం
### ఇంటింటికి వెళ్లి ఓట్లను అభ్యర్థించిన తెదేపా అభ్యర్థి వసంత కృష్ణ ప్రసాద్

**మైలవరం, (కొండపల్లి), ఏప్రిల్ 19: (ఆంధ్రపత్రిక):** మైలవరం నియోజకవర్గ తేదేపా అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు శుక్రవారం ఉదయం కొండపల్లిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్‌తో పాటు మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి అక్కల రామ్మోహన్రావు (గాంధీ) కూడా పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ ఆయన సైకిల్ గుర్తుకు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా మహిళలు హారతులు ఇచ్చి కేపీకి ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు వీరతిలకం దిద్దారు. మైలవరం నియోజకవర్గంలో తిరుగులేని విజయంతో వర్ధిల్లాలని మహిళలు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ తనతోపాటు విజయవాడ పార్లమెంటు అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)కి కూడా తమ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి గెలిపించాలన్నారు. రాష్ట్ర అభివృద్ధికి, పేద ప్రజల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సూపర్ సిక్స్ పథకాల గురించి పొందుపరిచిన కరపత్రాలను ప్రతి ఇంటిలో తన కుటుంబ సభ్యులకు అందజేశారు. ఎన్డీఏ కూటమి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలోకి రావలసిన ఆవశ్యకత గురించి వివరించారు. మీ ఆశీస్సులు, దీవెనలు తప్పనిసరిగా తనకు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. బీజేపీ నాయకులు, జన సైనికులు, వీర మహిళలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# ముద్రబోయిన పోటితో ఎసరు పడేది ఎవరికి

**- టీడీపీకే ఎసరు అని కొంతమంది**
**- వైసీపికే ఎసరు అని మరికొందరు**

**నూజివీడు ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక) :** మాజీ ఎమ్మెల్యే ముద్రబోయిన వెంకటేశ్వరావు ఇండిపెండెంట్ బరిలో ఉంటే ఎవరికి ఎసరు పడుతుందనే చర్చ నూజివీడు నియోజకవర్గంలో కొనసాగుతుంది. ముద్రబోయినకి 2014న 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో టీడీపీ టిక్కెట్‌ను చంద్రబాబు కేటాయించారు. నూజివీడు నియోజకవర్గం మొత్తం ఓటర్లు 2.30 లక్షల వరకు ఉండగా అందులో యాదవ సామాజిక వర్గం ఓట్లు 40 వేల వరకు ఉన్నాయి. అయితే టీడీపీ తరుపున ముద్రబోయిన రెండు సార్లు పోటీచేసినా యాదవ సామాజిక వర్గం ఓట్లని రాబట్టడంలో విఫలం అయ్యారు. దీని ఫలితంగా 2014లో 9 వేలపై చిలుకు, 2019లో 16 వేలపై చిలుకు ఓట్లతో వైసిపి అభ్యర్థి ప్రతాప్ అప్పారావు చేతిలో ఓటమి పాలయ్యారు. 2014లో టీడీపీ గాలిలో కూడా ముద్ర బోయిన విజయం సాధించలేకపోయారు. అయితే 2024 ఎన్నికల లో సైతం ముద్రబోయినకు సీటు ఇస్తే విజయం సాధించడం కష్టమేనని పలు సర్వేల ఆధారంగా టీడీపీ అధినేత చంద్రబాబు నిర్ధరణకు వచ్చారు. ఈ నేపథ్యంలో పెనమలూరు వైసిపి ఎమ్మెల్యే టీడీపీలో చేరడంతో ముద్రబోయినని పిలిచి ఆయనకి నచ్చచెప్పి కొలుసు పార్థసారధికి నూజివీడు టిక్కెట్ ని కేటాయించారు. అయితే ముద్రబోయిన చంద్రబాబు దగ్గర కొలుసు పార్థసారధికి టీడీపీ టిక్కెట్ ఇవ్వడానికి అంగీకరించి నూజివీడుకి వచ్చేసరికి ప్లేట్ పిరాయించారు. నూజివీడులో సమావేశాన్ని నిర్వహించి టిక్కెట్ ఇవ్వకుండా చంద్రబాబు అన్యాయం చేశారని హంగామా చేసి కన్నీరు పెట్టుకున్నారు. అనంతరం మరుసటి రోజు నూజివీడు వైసీపీ ఎమ్మెల్యే ప్రతాప్‌తో కలిసి ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని కలిశారు. అయితే అక్కడ ఏం జరిగిందో ఏమో గాని నూజివీడుకి విచ్చేసిన ముద్రబోయిన ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు.



ఇండిపెండెంట్‌గా పోటీచేస్తున్నానని హడావిడి చేస్తూ నూజివీడు పట్టణంతో పాటు నియోజకవర్గంలోని గ్రామాలలో ముద్రబోయిన విస్తృత ప్రచారం చేస్తున్నారు. అయితే ముద్రబోయిన ఇండిపెండెంట్ గా నిజంగా గెలవాలని అనుకుంటే ఓసి, బీసీ, ఎస్సీ, ఎస్టీ, అన్ని ప్రాంతాలలో ప్రచారం చెయ్యాలి. కానీ ముద్రబోయిన మాత్రం కేవలం యాదవులు ఉన్న కాలానీలలోనే ప్రధానంగా ప్రచారం చేస్తున్నట్లు విమర్శలు వ్యక్తం అవుతుంది. ప్రచారంలో భాగంగా ఎంతసేపు టీడీపీ అభ్యర్థి కొలుసు పార్దసారదిపై తనకున్న అక్కసు వెళ్ళకక్కుతూ మాట్లాడుతున్నారు. టీడీపీలో ఉన్నప్పుడు వైసిపి అభ్యర్థి ప్రతాప్ అప్పారావుపై తీవ్ర పదజాలంతో ముద్రబోయిన విమర్శించేవారు. అలాంటిది ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని అని ప్రకటించిన తర్వాత ప్రచారంలో ఎక్కడ కూడా ప్రతాప్ అప్పారావుని పల్లెత్తు మాట అనక పోవడం పలు విమర్శలకు తావిస్తుంది. ప్రతాప్ అప్పారావుని మాట మాత్రం అనని ముద్రబోయిన పెద్దాయన అని గౌరవంగా మాట్లాడం వెనుక ఉన్న మర్మం ఏమిటో అర్ధం కానీ పరిస్థితి. వైసిపి అభ్యర్థి ప్రతాప్ అప్పారావు కూడా తన ప్రచారంలో ముద్రబోయినని పల్లెత్తు మాట అనడం లేదు, కేవలం పార్థ సారధిపైనే ఆయన కూడా విమర్శలు గుప్పిస్తున్నారు. శత్రువుకి శత్రువు మిత్రుడు అనే ధోరణిలో ముద్రబోయిన, ప్రతాప్ అప్పారావులు కలిసి కొలుసు పార్థసారదిని ఓడించడానికి లోపాయికారి ఒప్పందంతో కుయక్తులు పన్నుతున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ముద్రబోయిన తాను గెలవడానికి పోటీచేయ్యడం లేదని యాదవ ఓట్లని చీలగొట్టి ప్రతాప్ అప్పారావుకి ప్రయోజనం చేకూర్చడమే ముద్రబోయిన ముఖ్య ఉద్దేశ్యం అనే విమర్శలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. ముద్రబోయిన, ప్రతాప్ మధ్య ఉన్న చీకటి ఒప్పందం మేరకే ముద్రబోయిన ప్రతాప్ విజయం కోసం పావులా పనిచెస్తున్నారని నియోజకవర్గం మొత్తం కోడై కూస్తోంది. కానీ తాను ఒకటి తలిస్తే దైవం మరొకటి తలిసిందనే సామెత లాగ టీడీపీ రెబల్ గా ముద్రబోయిన ఇండిపెండెంట్ గా పోటీచేస్తే టీడీపీ ఓట్లు మాత్రమే చీలి పోతాయి. ప్రతాప్ అప్పారావు గెలుపునల్లేరుపై నడకే అని అందరు అనుకున్నారు. అదే జరుగాలని, జరుగుతుందని ముద్రబోయిన, ప్రతాప్ అప్పారావు అనుకున్నారు. అయితే వైసిపి అభ్యర్థి అయిన ప్రతాప్ అప్పారావు మూడు సార్లు గెలిచి మూడు మంచి పనులు చెయ్యలేదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఐదేళ్లలో అక్రమార్గంలో విచ్చల విడిగా అర్జించారని వైసిపిలోనే తీవ్రంగా వ్యతిరేకత ఉంది. ఈ నేపథ్యంలో వైసిపి అభ్యర్థిపై వ్యతిరేకంగా ఉన్న వైసిపి ఓట్లన్ని ఇండిపెండెంట్‌గా పోటీచేస్తున్న ముద్రబోయినకి గంపగుత్తుగా పడే అవకాశాలు ఎక్కువుగా కనిపిస్తున్నాయి. ముద్రబోయినకి పడే ఓట్లలో వైసిపి ఓట్లు 70 శాతం ఉండగా, టీడీపీ ఓట్లు కేవలం 30 శాతం మాత్రమే పడే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతుంది. ముద్రబోయిన ఎన్ని ఓట్లు అధికంగా చీల్చితే అంత వైసీపీకే నష్టం అనే అభిప్రాయం ప్రజలలో వ్యక్తం అవుతుంది. మొన్నటి వరకు ముద్రబోయిన ఉంటే టీడీపీ నష్టం అని వాదించిన వారు కూడా ప్రస్తుతం వైసీపీకే నష్టం అని తీవ్రంగా చర్చించుకుంటున్నారు. ఇందులో ఏది వాస్తవమో, ఏది అవస్తమో తెలియాలంటే జూన్ 3వ తేదీ వరకు ఆగాల్సిందే.

### గ్రామాల్లో అన్ని రాజకీయ పార్టీలు

# కలిసి మెలిసి ఉండాలి

### ఎస్.ఐ.వి.సతీష్

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక) :** జనరల్ ఎలక్షన్ సందర్భం తిరుమలగిరి గ్రామంలో అన్ని రాజకీయ పార్టీ నాయకులతో ఎలక్షన్స్ జరిగే వరకు ఎటువంటి గొడవలు జరగకుండా ఉండేందుకు అందరూ కలిసిమెలిసి ఉండాలని స్వచ్ఛందంగా ఓటును వినియో గించుకునేలా చూడాలని శుక్రవారం మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగినది. అని చిల్లకల్లు ఎస్.ఐ.వి. సతీష్ తెలిపారు. ఏవైనా సందర్భాల్లో మనస్పర్ధలు వెళ్తే ఎవరికి వారు స్వచ్ఛందంగా గొడవలుపోకుండా కలిసిమెలిసి ఉండాలని, విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని ఉంటారు కాబట్టి గొడవలకు ఎవరు వెళ్ళద్దు. యువత భవిష్యత్తును పాడు చేసుకోవద్దు. కలిసి మెలిసి ఓటు వినియోగించుకోండి భావితరాలకు దిక్సూచిగా నిలవండి అని ఎస్ ఐ



వి సతీష్ వారిని కోరగా మూకుమ్మ తిరుమలగిరి గ్రామస్తులు వారి సంఘీభావాన్ని తెలిపారు. తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ద్వారకాతిరుమల చైర్మన్ ఎస్.వి సుధాకరరావు ఆశీస్సులు అందుకున్న సర్నాల తిరుపతిరావు



**మైలవరం, ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక) :** మైలవరం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు ఈనెల 20న నామినేషన్ వేయి సందర్భంగా మైలవరం పుర ప్రముఖులు, ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త పాలకమండలి చైర్మన్ సూరానేని వెంకట సుధాకరరావుని శుక్రవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా సుధాకర్ రావు మాట్లాడుతూ తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు మీకు తప్పకుండా వుంటాయని నీకు విజయం చేకూర్చాలని ఆశీస్సులు ఇవ్వడం జరిగింది. అనంతరం మైలవరం పుర ప్రముఖులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కటారి ఉమామహేశ్వరరావును ఆయన కార్యాలయంలో కలిసి ఆయన ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం మైలవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, మైలవరం మండల వైయస్సార్సీపి మాజీ అధ్యక్షులు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు పామర్తి శ్రీనివాసరావును కలిసి ఆయన ఆశీస్సులు, సలహాలు, సూచనలు అందుకున్నారు.

## పేదలకు చేయూత అందిస్తున్న మైత్రి..!

**మచిలీపట్నం, ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక) :** మైత్రి ఆధ్వర్యంలో మహిళకు ఆర్థిక సాయం మరియు నిత్యావసర సరుకుల వితరణ చేశారు. శుక్రవారం బందరు మండలం తాళ్లపాలెం పంచాయితీ సజ్జల వారిపాలెం గ్రామానికి చెందిన మహిళ కుటుంబానికి మైత్రీ ఫౌండేషన్ అండగా నిలబడింది. వివరాల్లోకి వెళితే శీలం లక్ష్మీ పార్వతి(వయసు 28) అనే మహిళ



భర్త గ్రామ వీఆర్ఏగా పనిచేస్తూ 2 నెలల క్రితం అనారోగ్యంతో మరణించారు. వారికి ముగ్గురు పిల్లలు సంతానం. ప్రస్తుతం ఆ కుటుంబానికి ఎటువంటి ఆధారం లేక ఇల్లు గడవడానికి కూడా ఇబ్బందులు పడుతున్నారని స్థానికుల ద్వారా తెలుసుకున్న మైత్రీ ఫౌండేషన్ ప్రతినిధులు శుక్రవారం ఆ బాధిత కుటుంబానికి 2 నెలలకు సరిపడా బియ్యం నిత్యావసర వస్తువులు, 2000/- రూపాయల ఆర్థిక సాయం అందజేసి సేవలో ఎప్పుడు ముందే ఉంటాం అని పెద్ద మనసు చాటారు. ఈ కార్యక్రమంలో మైత్రి ఫౌండేషన్ అధ్యక్షులు కాసాని వేణు కుమార్, సభ్యులు రామకృష్ణ మాస్టారు, రిలాక్స్ ప్రసాద్, వక్కంటి రమాదేవి, రహీమ్ మాస్టారు, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి అభ్యర్థిగా ప్రతాప్ అప్పారావు నామినేషన్



**నూజివీడు ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక) :** నూజివీడు అసెంబ్లీ నియోజకవర్గ వై.ఎస్.ఆర్.సి.పి. అభ్యర్థిగా మేకా వెంకట ప్రతాప్ అప్పారావు శుక్రవారం నూజివీడు ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ వై. భవాని శంకరి కి నామినేషన్ పత్రాన్ని దాఖలు చేశారు.

## పార్థసారధికి బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

**నూజివీడు ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక) :** నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి కొలుసు పార్థసారథి ముసునూరు మండలం గోగులం పాడు, చింతల వల్లి, సింహాద్రిపురం, కొర్లగుంట గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. గ్రామ ప్రజలు పూలమాలలతో, జేజేలు కొడుతూ ఘన స్వాగతం పలికారు.



ఎన్నికల ప్రచారంలో భాగంగా సారధి మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించడం జరిగింది. అదేవిధంగా సారధి మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమం, ప్రజాస్వామ్య పరిరక్షణ ఎన్డీయే కూటమితో మాత్రమే సహకారం అవుతుందని తెలిపారు. ఘన స్వాగతం పలికిన గ్రామ ప్రజలకు, మహిళలకు సారధి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తెలుగు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వేలాదిమంది వెంటరాగా వైసీపీ అభ్యర్ధి ఆసిఫ్ నామినేషన్



**విజయవాడ పశ్చిమ, ఏప్రిల్ 19, (ఆంధ్రపత్రిక) :** వేలాదిమంది వెంటరాగా భారీర్యాలీతో విజయవాడ పశ్చిమ నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి షేక్ ఆసిఫ్ శుక్రవారం తన నామినేషన్ దాఖలు చేసారు. పంజా సెంటర్‌నుంచి కొత్తపేట నెహ్రూబొమ్మ సెంటర్, చిట్టినగర్, సితారసెంటర్, కుమ్మరిపాలెం సెంటర్ మీదుగా జరిగిన ఆసిఫ్ నామినేషన్ ర్యాలీ పండుగ వాతావరణాన్ని తలపించింది. ప్రచార రథంపై విజయవాడ ఎంపీ కేశినేని నాని, విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, వైసీపీ నాయకులు పోతిన మహేష్ తదితరులు నిలుచుని ప్రజలకు అభివాదాలు చేసారు. ర్యాలీలో విచిత్ర వేషధారణలు, నృత్యాలు చూపరులను అలరించాయి. వైసీపీ కార్పొరేటర్లు, నాయకులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరక్టర్లు ర్యాలీలో పాల్గొన్నారు. వైసీపీ ర్యాలీ ఆద్యంతం మంచి హుషారుగా సాగింది. ర్యాలీలో పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొని ఫ్యాన్ గుర్తుక ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ర్యాలీలో పలుచోట్ల క్రేన్‌ల సాయంతో భారీ పూలమాలలను ఆసిఫ్ మెడలో ఆయా ప్రాంతాల్లోని వైసీపీ నాయకులు వేయడం కన్పించింది. ర్యాలీమధ్యలో ఆలయాలను అభ్యర్ధి దర్శించుకున్నారు. నామినేషన్ ర్యాలీలో యువత మోటార్ సైకిళ్లపై సందడి చేసారు.

## పేట కాంగ్రెస్ అభ్యర్థిగా కర్నాటి నామినేషన్

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక) :** జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజకవర్గ నామినేషన్ల కార్యక్రమం రెండవ రోజున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కర్నాటి అప్పారావు నామినేషన్ దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారి జి.వెంకటేశ్వర్లు తెలిపారు. వారితోపాటు దాచేపల్లి వీరభద్రరావు. శివ. ఖాజా లుపాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ




అభ్యర్థి శ్రీరామ్ రాజగోపాల్ తరపున కొత్త మాసు మల్లికార్జునరావు నామినేషన్ పత్రాలను అందజేశారు.

### ఆప్యాయతల నడుమ ఉప్పాల హారిక రాము

# ఎన్నికల ప్రచారం



**గూడూరు, ఏప్రిల్ 19: (ఆంధ్రపత్రిక):** గూడూరు మండలం తరకటూరు ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజా దీవెన కార్యక్రమం మొత్తం ఆప్యాయతలు నడుమ జరిగింది. తరకటూరు గ్రామంలోని ప్రతి గడపగడపను సందర్శిస్తున్న పెడన నియోజకవర్గ శాసనసభ అభ్యర్థి ఉప్పాల రాము మరియు కృష్ణా జిల్లా జడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారిక ప్రజా దీవెన కార్యక్రమం నిర్వహిస్తూ ప్రతి గడప గడపకూ వెళ్లి కరపత్రం పంపిణీ చేస్తూ ప్రతి ఒక్కరిని మర్యాదపూర్వకంగా కలిసి వారి సమస్యలు ఏమైనా ఉంటే అడిగి తెలుసుకుని దానికి వెంటనే పరిష్కారం చూపుతూ ముందుకు సాగుతున్న ఉప్పాల హారిక రాము ఎన్నికల ప్రచారం. మీ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి పెడన నియోజకవర్గ శాసనసభ్యుడిగా ఉప్పాల రాము మరియు మచిలీపట్నం పార్లమెంట్ సభ్యునిగా సింహాద్రి చంద్రశేఖర్ ని గెలిపించాలని ఉప్పాల రాము కోరారు. ఈ కార్యక్రమంలో పెడన నియోజకవర్గ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### వైసీపీ పాలన అవినీతిమయంగా సాగిందని

# దుట్టాశివ రాజయ్య



**కోడూరు, ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక) :** అవనిగడ్డ నియోజకవర్గం అవనిగడ్డ వైసీపీ పాలన అవినీతిమయంగా కొనసాగిందని వైసీపీ మోపిదేవి మండల మాజీ అధ్యక్షులు దుట్టా మోహన శివరాజయ్య అన్నారు. మోపిదేవి మండలం నుంచి శివరాజయ్య, కే కొత్తపాలెం ఎంపీటీసీ మత్తి లత, మరో ఇరవై మంది అవనిగడ్డలో మండలి బుద్ధప్రసాద్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శివరాజయ్య మాట్లాడుతూ వైసీపీ పాలనలో ఇంటి స్థలానికి రూ.20వేలు, హౌసింగ్ స్కీమ్ కోసం రూ.30వేలు, ఫ్యామిలీ మెంబెర్ సర్టిఫికెట్ కోసం రూ.20వేలు ఈ విధంగా ప్రతి పనికి లంచాలు పెరిగిపోయాయన్నారు. నియోజకవర్గంలో షాడో ఎమ్మెల్యే కడవకొల్లు నరసింహారావు కొనసాగించే వ్యవహారాలు అన్ని ఎమ్మెల్యేకు తెలుసన్నారు. ఇలాంటి పార్టీలో ఉండలేక ఏడాది క్రితం వైసీపీకి రాజీనామా చేసినట్లు తెలిపారు. సింహాద్రి రమేష్ కంటే మండలి బుద్ధప్రసాద్ తీరు పూర్తిగా విభిన్నం కావటంతో ఆయన సమక్షంలో జనసేనలో చేరినట్లు తెలిపారు. బుద్ధప్రసాద్, బాలశౌరిలకు ప్రతి పోలింగ్ కేంద్రంలో మెజారిటీ తెచ్చి చూపిస్తామన్నారు.

## ఘనంగా జిల్లా పరిషత్ పాఠశాల వార్షికోత్సవం



**కోడూరు ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక) :** కోడూరులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ స్వతంత్ర పురం కోడూరు మండలం 75వ వార్షికోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి టీవీ ఎం రామదాసు ఎంఈఓ 2 వి శ్రీనివాసరావు రిటైర్డ్ ఎంఈఓ కాటూరి మోహన్రావు ప్రధానోపాధ్యాయులు ఏవి రమేష్ పాఠశాల పూర్వ విద్యార్థి ఆర్యవైశ్య ప్రముఖులు బోరుగడ్డ హరినాథ్ బాబు పాఠశాల పూర్వ విద్యార్థి అన్నం జయప్రద అన్నం దానరావు మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు అన్నం సురేష్ పాఠశాల పూర్వ విద్యార్థి సంఘ సభ్యులు అన్నం యోగానంద జెడ్పిహెచ్ఎస్ లింగారెడ్డి పాలెం హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కే నాగరత్న కుమార్ జడ్పీహెచ్ఎస్ కోడూరు ప్రధానోపాధ్యాయిని సుధారాణి రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎస్ బుజ్జి బచ్చు ప్రభాకర్ రావు హాజరై ఎక్కడమిక్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ సాంస్కృతి కార్యక్రమాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.

## ప్రత్యేక హెూదా సాధన కోసం కృషిచేస్తాం

### జైభారత్ పార్టీ పశ్చిమ అభ్యర్థి పోతిన వెంకట రామారావు



**విజయవాడ పశ్చిమ, ఏప్రిల్ 19, (ఆంధ్రపత్రిక) :** ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదాతోనే అభివృద్ధి సాధ్యమని, జై భారత్ నేషనల్ పార్టీ ప్రత్యేక హెూదా కోసం కట్టుబడి ఉందని జై భారత్ నేషనల్ పార్టీ పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థి పోతిన వెంకట రామారావు చెప్పారు. శుక్రవారం ఆయన పశ్చిమ నియోజకవర్గం కొత్తపేట సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం కొండ ప్రాంతంలో , తదితర ప్రాంతాల్లో తమ ప్రచారాన్ని నిర్వహించి రానున్న ఎన్నికల్లో బ్యాటరీటార్చ్ లైట్ గుర్తుకు ఓటు వేసి జైభారత్ పార్టీని గెలిపించాలని కోరారు. కేంద్రంలో బిజెపి నేతృత్వంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం పార్లమెంట్లో ఏ బిల్లు ప్రవేశపెట్టినా వైసిపి, తెలుగుదేశం ఎంపీలు ఆపార్టీకి మద్దతు ఇస్తున్నారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా ఇవ్వకపోయినా, రైల్వే జోన్ ఇవ్వకపోయినా, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపుదల చేయకపోయినా వైసివి, తెలుగుదేశంలు బిజెపి ప్రభుత్వానికి మద్దతు ఆపడం లేదని ఆయన ఘాటుగా ధ్వజమెత్తారు. అందుకే వైసిపి, తెలుగుదేశం కూటమిలో ఏ పార్టీకి ఓటు వేసినా అవి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికే లాభిస్తాయని చెప్పారు . ఇటువంటి దుర్మార్గపు చేష్టలను అడ్డుకోవాలంటే బ్యాటరీ టార్చి గుర్తుపై ఓటు వేసి జైభారత్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధి చేసేందుకు తమ పార్టీ కృతనిశ్చయంతో ఉందని ఆయన చెప్పారు

## మంత్రి పెద్దిరెడ్డికి అభినందనలు తెలిపిన ఆకుల శ్రీనివాస్



**విజయవాడ పశ్చిమ, ఏప్రిల్ 19, (ఆంధ్రపత్రిక) :** పుంగ నూరు అసెంబ్లీ స్థానానికి వైసీపీ అభ్యర్థిగా నామినే షన్ వేస్తున్న సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచం ద్రారెడ్డిని తిరుపతిలో శుక్రవారం కలిసిన వైఎస్ ఆర్సిపి పెనమలూరు ఎన్నికల పరిశీలకులు, వైసిపి రాష్ట్ర నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలియజేశారు. మంత్రి పెద్దిరెడ్డి అఖండ విజయం సాధించి మంత్రి కావాలని కోరుతూ విజయవాడ శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి గుడిలో పూజలు చేయించి, అమ్మవారి ప్రసాదాన్ని పెద్దిరెడ్డికి ఆకుల శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వారి దయతో, బెజవాడ శ్రీకనకదుర్గమ్మ తల్లి చల్లని ఆశీస్సులతో మంత్రి పెద్దిరెడ్డి మరోసారి ఘనవిజయం సాధించడం ఖాయమని అన్నారు. 13వ సారి శాసనసభ్యునిగా నామినేషన్ వేస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిచి మరింతగా ప్రజాసేవ చేయాలని ఆకాంక్షించారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్న ప్రమాణస్వీకారం చేయడం ఖాయమనీ, సీఎం జగనన్న మంత్రివర్గంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ప్రముఖ స్థానం లభిస్తుందన్న ఆకాంక్షను ఆకుల శ్రీనివాస్ వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ధూళిపూడి వల్లభరావు, ప్రముఖ కాపు నాయకులు కూనిశెట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### తిరువూరు నియోజకవర్గ

# అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తా

### కొలికపూడి శ్రీనివాసరావు

### అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్న ప్రజలు



**ఎ.కొండూరు ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక) :** రాష్ట్రా భివృద్ధి, సంక్షేమ పాలన చంద్రబాబు తోనే సాధ్యపడుతుందని, సూపర్ సిక్స్ పథకాలే విజయానికి సోపానాలని అమరావతి ఉద్యమకారుడు, జేఏసీ కన్వీనర్,తిరువూరు నియోజకవర్గ జనసేన బిజెపి బలపరిచిన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కొలికపూడి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం రాత్రి ఎ.కొండూరు మండలంలోని గొల్ల మందల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అంతకుముందు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు కొలికి పూడి శ్రీనివాసరావుకు ఈ సందర్భంగా ప్రజలు అడుగడుగున బ్రహ్మరథం పడుతూ ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు ఇచ్చి దీవించారు.కొలికిపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. జగన్ ప్రభుత్వ వైఫల్యాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగడుతూ ప్రభుత్వం అమలు పరుస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యవంతులు చేసేందుకు కార్యచరణ రూపొందించి ఎన్నికల ప్రచారంలో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. జగన్ ఐదేళ్ల పాలనలో ఈ రాష్ట్రం అధోగతి పాలైందని, తిరిగి జగన్ ముఖ్యమంత్రిగా గెలిస్తే ఈ రాష్ట్రానికి భవిష్యత్తు ఉండదన్నారు జగన్ ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ఈ రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందన్నారు. చంద్రబాబు గొప్ప విజన్ గల నాయకుడని, చంద్రబాబును గెలిపిస్తే ఈ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రజలే దేవుళ్ళు అన్న సిద్ధాంతంతో ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తానన్నారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ మేనిఫెస్టో అంశాలను ప్రజలకు వివరిస్తూ బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగు నింపుతాయన్నారు. ప్రజలు రాష్ట్రంలో మార్పును కోరుకుంటున్నారని, సంక్షేమం అభివృద్ధి కావాలని ప్రజల మనసులో ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబు అన్నదాతలకు పూర్తిస్థాయిలో అండగా ఉన్నారని, రైతు సంక్షేమమే ధ్యేయంగా పెట్టుకుని పని చేశారన్నారు. 2024 ఎన్నికలు చారిత్రక అవసరమని తెలుగుదేశం పార్టీకి ఎంతో అవసరం అన్నారు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ గెలుపే ధ్యేయంగా ఉద్యమ స్ఫూర్తితో పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలందరూ సైనికుల్లా పనిచేసి చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. తిరువూరు నియోజకవర్గ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, ప్రజలు ఒక్క అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి జిల్లాలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే ,ఎ.కొండూరు మండలంలో కిడ్నీ సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని, తండావాసులకు కృష్ణా జలాలు రప్పించి, స్వచ్ఛమైన తాగునీరు అందిస్తామన్నారు. తాను ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలుపొందితే నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని, తాను తిరువూరులోనే నివాసం ఉంటానని ప్రజలకు హామీ ఇచ్చారు. త్వరలో తిరువూరు కోటపై పసుపు జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. ఇప్పటికే అన్ని గ్రామాల్లో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, తెలుగుదేశం పార్టీ విజయం తధ్యమన్నారు. ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుపై ఓటు వేసి, తనను, విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో తీర్థం పుచ్చుకున్న వారిని పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు ఈకార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు గద్దె కృష్ణారెడ్డి, తిరువూరు ఏఎంసి మాజీ చైర్మన్ అలవాల రమేష్ రెడ్డి, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి వాసం మునియ్య, జనసేన తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జ్ మనుబోలు శ్రీనివాసరావు, చెరుకూరి రాజేశ్వరరావు మాజీ ఎంపీపీ కొరివి రామారావు దాడి రామారావు నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

### నామినేషన్ ప్రక్రియని పరిశీలించిన

# కీర్తి నారాయణ్

**నూజివీడు, ఏప్రియల్ 19 (ఆంధ్రపత్రిక) :** జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు పి . కీర్తి నారాయణ్ నూజివీడు ఆర్డీఓ కార్యాలయంలో శుక్రవారంనూజివీడు అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి కార్యాలయం ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల ఎన్నికల ఖర్చులు నమోదు రికార్డులను పరిశీలించారు. నియోజకవర్గంలో సర్వేలెన్స్ బృందాలు, ఎక్సపెండిచర్ అబ్జెర్వర్లు, మైక్రో అబ్జర్వర్లతో సమావేశం నిర్వహించి అభ్యర్థుల ఎన్నికల అభ్యర్థుల వ్యయ నమోదు ప్రక్రియ విధానాన్ని తెలియజేసారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధన మేరకు గరిష్ట పరిమితికి మించి ఖర్చు చేస్తే అనర్హులవుతారని, కావున ఎన్నికల వ్యయం పై అభ్యర్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నిర్వహించే ర్యాలీలు, బహిరంగ సభలు, ఫ్లెక్సీ, బ్యానెర్లు, తదితర అంశాలపై వ్యయాలను లెక్కించే విధానాన్ని తెలియజేసారు. ఎన్నికల వ్యయాన్ని లెక్కించే సమయంలో ఎన్నికల కమిషన్ జారీ చేసిన నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ముందుగా నూజివీడు ఆర్డీఓ వై. భవాని శంకరి పూల మొక్కని ఇచ్చి పి . కీర్తి నారాయణ్ కు స్వగతం పలికారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి మరియు తాసిల్దార్, సర్వేలెన్స్ బృందాలు, ఎక్సపెండిచర్ అబ్జెర్వర్లు, మైక్రో అబ్జర్వర్ల ప్రభృతులు ఉన్నారు.



### జిల్లాలో రెండో రోజు

### మొత్తం 18 మంది అభ్యర్థులు

# నామినేషన్లు దాఖలు

- విజయవాడ పార్లమెంటు నియోజకవర్గానికి మూడు నామినేషన్లు
- ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు 15 నామినేషన్లు దాఖలు
- జిల్లా ఎన్నికల అధికారి ఎస్.డిల్లీరావు



**విజయవాడ, ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక) :** నామినేషన్ల దాఖలు ప్రక్రియలో భాగంగా జిల్లాలో రెండో రోజున మొత్తం 18 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారని.. ఇందులో విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించి మూడు నామినేషన్లు, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి 15 నామినేషన్లు దాఖలైనట్లు జిల్లా ఎన్నికల అధికారి ఎస్.డిల్లీరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.మే 13న నిర్వహించనున్న పార్లమెంటు, అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి పోటీ చేసే అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. నామినేషన్ల స్వీకరణలో భాగంగా రెండో రోజు అయిన 19వ తేదీ శుక్రవారం వివిధ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు కలిపి మొత్తం 18 నామినేషన్లు దాఖలైనట్లు వివరించారు. ఇందులో భాగంగా విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) ఒక సెట్, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అథవాలే)కు చెందిన పేరం శివనాగేశ్వరరావు రెండు సెట్లు, తెలుగు రాజాధికార సమితి పార్టీకి చెందిన బి.శ్రీనివాసరావు రెండు సెట్ల నామినేషన్లు సమర్పించడం జరిగిందన్నారు.విజయవాడ పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి నాలుగు నామినేషన్లు దాఖలయ్యాయని.. ఇందులో వైఎస్ఆర్ సీపీ నుంచి షేక్ ఆసిఫ్, సీపీఐ పార్టీకి చెందిన జి.కోటేశ్వరరావు, ఎంసీపీఐ (యూ)కి చెందిన ఖదీర్ భాషా షేక్, స్వతంత్ర అభ్యర్థిగా రత్నావత్ కిశోర్ కుమార్ ఒక్కో సెట్ నామినేషన్లు దాఖలు చేశారన్నారు. విజయవాడ సెంట్రల్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి నాలుగు నామినేషన్లు దాఖలయ్యాయని.. ఇందులో స్వతంత్ర అభ్యర్థిగా బొప్పన గాంధీ, తెలుగు దేశం పార్టీ అభ్యర్థిగా బోండా ఉమామహేశ్వరరావు, సీపీఎం (మార్క్సిస్ట్) అభ్యర్థిగా చిగురుపాటి బాబూరావు, జాతీయ జనసేన పార్టీ అభ్యర్థిగా కె.శివశంకర్‌లు ఒక్కో సెట్ నామినేషన్లు దాఖలు చేశారు.విజయవాడ తూర్పు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి మూడు నామినేషన్లు దాఖలు కాగా ఇందులో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులుగా గద్దె రామ్మోహన్, గద్దె అనూరాధ, గద్దె క్రాంతికుమార్‌లు ఒక్కో సెట్ నామినేషన్లు దాఖలు చేశారు.మైలవరం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి రెండు నామినేషన్లు దాఖలు కాగా.. ఇందులో స్వతంత్ర అభ్యర్థులుగా వేములపల్లి పృథ్వి, వెల్పూరి కనకదుర్గాదేవి ఒక్కో సెట్ నామినేషన్లను దాఖలు చేయడం జరిగిందని తెలిపారు. జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి రెండు నామినేషన్లను స్వీకరించడం జరిగిందని.. ఇందులో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అభ్యర్థిగా కర్నాటి అప్పారావు, తెలుగు దేశం పార్టీ అభ్యర్థిగా రాజగోపాల శ్రీరామ్ (తాతయ్య)లు ఒక్కో సెట్ నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. నందిగామ అసెంబ్లీ నియోజకవర్గం, తిరువూరు అసెంబ్లీ నియోజకవర్గానికి శుక్రవారం అభ్యర్థులెవరూ నామినేషన్లు దాఖలు చేయలేదని జిల్లా ఎన్నికల అధికారి ఎస్.డిల్లీరావు ప్రకటనలో వివరించారు.

## ప్రజలను ఓటు వేయడానికి ప్రేరేపిస్తూ బంగూర్ సిమెంట్ ప్రచారం

**విజయవాడ, ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక) :** దేశంలోని ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా స్ఫూర్తినిస్తూ కొత్త మల్టీమీడియా ప్రచారాన్ని బంగూర్ సిమెంట్ ప్రారంభించింది. 'ఓట్ సాలిడ్, దేశ్ సాలిడ్' అనే ఈ ప్రచారం, దేశాన్ని మరింత పటిష్టంగా చేయడంలో ప్రతి వ్యక్తి ఓటు యొక్క విలువను వెల్లడిస్తుంది. ఈ ప్రచారం వినూత్నమైనది ఎందుకంటే ఇది ప్రముఖ బాలీవుడ్ స్టార్ సన్నీ డియోల్ నటించిన మునుపటి బ్రాండ్ లాంచ్ ప్రచారానికి సీక్వెల్ గా ఇది వచ్చింది. 'ఓట్ సాలిడ్, దేశ్ సాలిడ్' అన్నది ప్రచారంలోని కీలక సందేశం.

### త్యాగానికి మారు పేరు

# గౌతు లచ్చన్న..

### శొంఠి శివరాం ప్రసాద్ గౌడ్



**విజయవాడ, ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక) :** సర్దార్ గౌతు లచ్చన్న గారి 18వ వర్ధంతి కార్యక్రమము పెనమలూరు తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బోడె ప్రసాద్ పాల్గొన్నారు.ముందుగా లచ్చన్న గారి చిత్రపటానికి బోడే ప్రసాద్ మరియు బీసీ నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కృష్ణా జిల్లా బీసీ గౌడ్ సాదికారిగా కన్వీనర్ సొంటి శివరాం ప్రసాద్ గౌడ్ మాట్లాడుచు తన రాజకీయ గురువు ఎన్జీ రాంగా గుంటూరు పార్లమెంటు ఎన్నికలకు ఓటమి చెందితే లచ్చన్న గారు గెలిచిన శ్రీకాకుళం పార్లమెంటు స్థానానికి రాజీనామా చేసి రంగా గారిని గెలిపించిన త్యాగ శీలి గౌతు లచ్చన్న గారని పేర్కొన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో చిన్న వయసులోనే పాల్గొని కొన్ని నెలల పాటు జైలు గడిపిన ఉద్యమకారుడు స్వాతంత్ర సమరయోధుడు లచ్చన్న గారిని, సర్దార్ వల్లభాయ్ పటేల్ తర్వాత సర్దార్ అని పిలిపించుకున్న వ్యక్తి లచ్చన్న గారిని, 29 సంవత్సరాలు వయసులోనే ఇచ్ఛాపురం నుండి తడ వరకు 2400 జమీందారీ, ఇనామ వ్యవస్థల రద్దు కోసం సుదీర్ఘ పాదయాత్ర నిర్వహించి పెను సంచలనం సృష్టించారు అన్నారు. అంటరానితనం పై కత్తి జులిపించిన సర్దార్ గౌతు లచ్చన్న హరిజనులకు దేవాలయ ప్రవేశం, విద్యాభివృద్ధికి విశేషమైన కృషి చేశారన్నారు. ఐదుసార్లు శాసనసభ్యునిగా, ఒకసారి శాసనమండలి సభ్యునిగా సుదీర్ఘకాలం చట్టసభల్లో ప్రజా గొంతుకై ప్రాతినిధ్యం వహించిన వ్యక్తి లచ్చన్న గారు అన్నారు.టంగుటూరి ప్రకాశం పంతులు, బెజవాడ గోపాల్ రెడ్డి గారి మంత్రివర్గాలలో లచ్చన్న గారు రాష్ట్ర వ్యవసాయ శాఖ, కార్మిక శాఖ మంత్రిగా పనిచేశారని అన్నారు.1975లో ఇందిరా గాంధీ ఇచ్చిన ఎమర్జెన్సీ ని లచ్చన్న గారు వ్యతిరేకిస్తూ చేసిన ఆందోళన ఫలితంగా 1975లో అరెస్టు చేసి 1977లో ఎమర్జెన్సీ ఉపసంహరణ అనంతరం విడుదల చేశారన్నారు. లచ్చన్న గారికి ఆంధ్ర, నాగార్జున యూనివర్సిటీలో గౌరవ డాక్టరేట్లు ప్రధానం చేశారని, బీసీల అభివృద్ధి కోసం వృత్తిపరంగా రాష్ట్రంలో గౌడ ,ఈడిగా, శెట్టిబలిజ, శ్రీశైన, యాతా కులస్తులందరిని కలిపి ఒకే గౌడ కులంగా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం నుండి జీవోను తీసుకువచ్చి ఐక్యత చాటారన్నారు. లచ్చన్న గారి ఆదర్శాలకు అనుగుణంగా తెలుగుదేశం పార్టీ బీసీలకు ప్రాధాన్యత కల్పించడం వారి కుమారుడు శివాజీ, మనవరాలు శిరీష్‌లకు కూడా తెలుగుదేశం పార్టీలో శాసనసభ్యులుగా, పార్టీ పదవులు ఇచ్చి గౌరవించారన్నారు. లచ్చన్న గారిని ఆదర్శంగా తీసుకుని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు నడుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జర్వర్ జువాది రామకృష్ణ నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు సాంగేపు రంగారావు రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి పితా గోపీచంద్ మున్సిపాలిటీ అధ్యక్షులు అనుమోలు ప్రభాకర్ కృష్ణాజిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ బుజ్జి వణుకూరు విక్రమ్ మాధు సోభన్ కొండవీటి శివయ్య దేవినేని రాజా తాడి సెటి వీరస్వామి ఆరేపల్లి దాసు కొప్పునాతి రమేష్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఖండకావరంతో మాట్లాడుతున్న పేర్ని నాని..!

## మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ఆరోపణలు



**మచిలీపట్నం, (బందరు కోట) ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక) :** మీరా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల గురించి మాట్లాడేది అని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఖండ కావరంతో మాట్లాడే మాటలను ప్రజలు పట్టించుకోరు అన్నారు.శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మీరా మమ్మల్ని ఆక్షేపించేది? అని ప్రశ్నించారు. పేర్ని నానిపై నిప్పులు చెరిగారు. మచిలీపట్నంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల ప్రజాగళం సభ గ్రాండ్ సక్సెస్ అయిందన్నారు.ప్రజాగళం సభకు వచ్చిన జన ప్రభంజనానికి వైయస్సార్సీపి వారికి ఏం చేయాలో తెలియడం లేదన్నారు. పేర్ని నాని చంద్రబాబుపై విమర్శలు చేయడం భావ్యమా? అని ప్రశ్నించారు.చంద్రబాబుని విమర్శించే స్థాయి నానికి లేదన్నారు.కొడుకును ప్రమోట్ చేసుకోవడం తప్ప చేసిన తప్పులకు పశ్చాతాప పడాలనే ఆలోచన నానికి లేదన్నారు.నామినేషన్లు అయిపోయిన తర్వాతే మీ అవినీతి చిట్టా మొత్తం బయటకు వస్తుందన్నారు.ఐదేళ్లలో బందరుకు ఏం చేయలేకపోయారన్నారు.బందరు పోర్టుని గోగులేరుకు అమ్మేసింది మీ ప్రభుత్వం కాదా? అన్నారుగోగులేరులో పోర్టు నిర్మాణానికి సమ్మతిస్తూ 2007 జనవరి 16న సంతకం పెట్టింది మీరు కాదా.? అని ప్రశ్నించారు. మీ బిడ్డ మీద ప్రమాణం చేసి చెప్పగలరా? అని అన్నారు.అప్పుడు మేం పెద్ద ఎత్తున ఉద్యమిస్తే ఉద్యమాన్ని అణిచివేసింది మీరు కాదా? అన్నారు.పెయిడ్ ఉద్యమం అని ప్రజా ఉద్యమాన్ని ఎగతాళి చేయలేదా? అన్నారు.అమ్మ తోడు పెదపట్నంలోనే పోర్టు" అన్నది నిజం కాదా అని ప్రశ్నించారు. పోర్టు గురించే మాట్లాడే అర్హత మీకు ఉందా? అన్నారు. 2014లో బందరుకు పోర్టు తీసుకురాకపోతే కోనేరుసెంటరులో ముక్కు నేలకు రాసి, రాజకీయ సన్యాసం చేస్తా అన్న మాటలు ఏమైపోయాయన్నారు.2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత మేం రైతులకు పెద్ద ఎత్తున పరిహారం ఇచ్చి పోర్టు నిర్మాణ పనులు ప్రారంభించాం అని రవీంద్ర అన్నారు.అప్పుడు కూడా రైతుల్ని రెచ్చగొట్టి పోర్టు నిర్మాణానికి అడ్డంకులు సృష్టించిన మాట వాస్తవం కాదా? అన్నారు. మీరొచ్చిన తర్వాత పోర్టు నిర్మాణానికి సహకరించామే గానీ ఏ రోజు కూడా రైతుల్ని రెచ్చగొట్టలేదన్నారు. పోర్టు శంకుస్థాపనకు మేం 8కోట్ల రూపాయలు ఖర్చు పెట్టామని అనడం భావ్యమా? అన్నారు. లెక్కలు తీయడానికి సిద్ధం అన్నారు.నాలుగున్నర సంవత్సరాలు పోర్టు గురించి అసలు పట్టించుకోకుండా ఇప్పుడు ఇష్టం వచ్చినట్టు మాట్లాడటం భావ్యమా అన్నారు? కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వంలో విప్ కోసం, ఈ ప్రభుత్వంలో మంత్రి పదవి కోసం పోర్టుని తాకట్టు పెట్టారన్నారు. మచిలీపట్నంకు మెడికల్ కాలేజ్ కావాలని ఏ రోజైనా ఆలోచన చేశారా? అని ప్రశ్నించారు. పదేళ్లు ఎమ్మెల్యేగా ఉన్నారు . ఒక్క రోజైనా బందరుకు మెడికల్ కాలేజ్ కావాలని మాట్లాడారా.?, ఒక్క పేపర్ స్టేట్మెంట్ అయినా ఇచ్చారా అని రవీంద్ర అన్నారు. మచిలీపట్నంలో 350 బెడ్లతో ఉన్న జిల్లా ప్రభుత్వాస్పత్రిని 500 బెడ్లకు పెంచాం..ఇక్కడ మెడికల్ కాలేజ్ కావాలని ప్రతిపాదన చేసింది మేమే అని కొల్లు తెలిపారు.అందులో భాగంగానే మచిలీపట్నంకు మెడికల్ కాలేజ్ వచ్చిందన్నారు.మీ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ప్రభుత్వం నుండి ఒక్క రూపాయి అయినా మెడికల్ కాలేజీకి ఖర్చు చేశారా అన్నారు.మెడికల్ కాలేజ్ భూముల కేటాయింపులో 8 కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని కాగ్ చెప్పిందన్నారు.తిరుపతి బై ఎలక్షన్ ప్రచారానికి వెళ్లి వచ్చి బందరులో కరోనా వ్యాప్తికి కారకులైంది ఎవరని ప్రశ్నించారు.మీ అబ్బాయి కరోనాలో సేవలు చేశారని చెబుతున్నారు. కొడుకు కరోనాలో సర్వీస్ చేస్తే ప్రభుత్వాస్పత్రిలో ఆక్సిజన్ లేక ఆరుగురు కరోనా పేషెంట్స్ ఎందుకు చనిపోయారని ప్రశ్నించారు.బెడ్లు లేక వందల మంది ఎందుకు చనిపోయారన్నారు. ఫోటో ఫోజుల కోసం హాస్పిటల్ లో కరోనా జాగ్రత్తలు తీసుకోకుండా వెళ్లి ఎంతో మందికి కరోనా అంటించింది వాస్తవం కాదా ? అని రవీంద్ర ఆరోపించారు.కరోనా సమయంలో నేను ఇంట్లో పడుకున్నానా!? నేను ఇంట్లో పడుకుంటే నాపై కరోనా కేసులు ఎందుకు పెట్టించారో చెప్పాలన్నారు.చిలకలపూడిలో రెడ్ జోన్లు పెట్టి ఇంట్లో నుంచి ఎవరినీ బయటకు రానివ్వకుండా నిర్బంధించారన్నారు. కోవిడ్‌తో చనిపోయిన వ్యక్తి కుటుంబ సభ్యులను పరామర్శించడానికి నేను వెళితే పోలీసులతో నన్ను అడ్డుకున్న మాట వాస్తవం కాదా అన్నారు.కరోనా సమయంలో మీరు, మీ అబ్బాయి చేసింది షో తప్ప ఇంకేమిలేదన్నారు.కోవిడ్ నిబంధనలు అతిక్రమించారన్నారు. బందరును ఒక గంజాయి కేంద్రంగా మార్చారన్నారు. నగరంలో అడుగడుగునా దాడులు జరుగుతున్న మాట వాస్తవం కాదా అన్నారు.పోలీస్ స్టేషన్ పై దాడి చేసింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు.జనసేన నేతకు చెందిన బార్ పై దాడి చేసింది వాస్తవం కాదా!? అన్నారు.ఓ పెళ్లిలో తోట యశ్వంత్ అనే జనసేన కార్యకర్త భోజనం చేస్తుంటే దాడి చేసింది వాస్తవం కాదా, అని రవీంద్ర అన్నారు.ఈ ఐదేళ్లలో నాపై ఎన్ని అక్రమ కేసులు పెట్టారో, తెలీదా అన్నారు.చేయని నేరానికి 54 రోజులు నన్ను జైలు పెట్టించలేదా? అన్నారు.మీ అరాచకాలకు, బెదిరింపులకు మేం ఎవ్వరం భయపడం అన్నారు.రేపు అధికారంలోకి వచ్చేది మేమే అని రవీంద్ర అన్నారు.పోర్టు నిర్మాణం, అగిపోయిన అభివృద్ధిని పూర్తి చేసిది కూడా మేమే అని అన్నారు.

# అభివృద్ధి సంక్షేమం దిశగా అడుగులు వేస్తున్న జగన్ ప్రభుత్వాన్ని గెలిపిద్దాం

## మాజీ మంత్రి, బందరు శాసనసభ్యులు పేర్ని నాని



**మచిలీపట్నం ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక) ;** అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా నిరంతరం చిత్తశుద్ధితో పనిచేస్తున్న జగన్ ప్రభుత్వాన్ని మరోమారు గెలిపిద్దామని మీ ప్రాంత పురోగతికి పాటుపడిన వారికి మీరు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ విజయం చేకూర్చాలని మాజీ మంత్రి బందరు శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య బందరు నియోజకవర్గ ప్రజల్ని, పార్లమెంటు పరిధిలోని ప్రజల్ని కోరారు. శుక్రవారం బందరు వైయస్సార్సీపి పార్లమెంటు కార్యాలయాన్ని బందరు పార్లమెంట్ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర రావు, పేర్ని కృష్ణమూర్తి (కిట్టు )లు స్థానిక లక్ష్మీ టాకీస్ సెంటర్ వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా పేర్ని నాని మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం జనం ప్రభుత్వం అని పేదల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడడమే కాకుండా ఎస్సీ బీసీ, ఎస్టీ, మైనారిటీల సంక్షేమానికి చిత్తశుద్ధితో, అంకితభావంతో పనిచేస్తుందని అన్నారు. యువ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నిరంతరం పేదల సంక్షేమానికి కృషి చేస్తున్నారని అన్నారు. బందరు వైయస్సార్సీపి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర రావును, బందరు అసెంబ్లీ అభ్యర్థి యువకుడు పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) లను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర రావు తన పర్యటనల్లో ఎవరికైనా అనారోగ్యంగా ఉన్నా వారికి వైద్యం అందిస్తూ పర్యటనలు కొనసాగించడం సంతోషదాయకమైన విషయం అన్నారు. ప్రముఖ క్యాన్సర్ వైద్యుడిగా ఆయనకు మంచి పేరు ప్రతిష్టలు ఉన్నాయన్నారు. ఈ ప్రాంతంలోని ప్రజలకు తన వైద్యంతో డాక్టర్ చంద్రశేఖరరావు సుపరిచితులేనన్నారు. మృదుస్వభావి, కపటమెరుగని మహా మనిషి డాక్టర్ చంద్రశేఖర రావు, అని అన్నారు. అలాంటి వ్యక్తిని జగన్మోహన్ రెడ్డి ఎంపిక చేయడం బందరు పార్లమెంటు అభ్యర్థిగా ఎన్నుకోవడం మన అందరి అదృష్టం అన్నారు.బందరు పార్లమెంట్ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర రావు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వ ఆశయాలకు ఆకర్షితుడనై తాను రాజకీయాల్లోకి రావడం జరిగిందని, ప్రజాసేవే లక్ష్యంగా అంకితభావంతో పని చేస్తానని,అన్నారు. తనని ఎంపిక చేసినందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తనని, బందరు శాసనసభ అభ్యర్థి పేర్ని కిట్టును, అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అందరికీ అందుబాటులో ఉండాలని స్థానిక లక్ష్మీ టాకీస్ సెంటర్లో వైయస్సార్ సిపి పార్లమెంట్ కార్యాలయాన్ని నేడు ప్రారంభించడం సంతోషదాయకంగా ఉందన్నారు. యువకుడు,స్ఫురద్రూపి, ఉత్సాహంతుడు కిట్టు తో కలిసి కార్యాలయాన్ని ప్రారంభం చేయడం సంతోషదాయకంగా ఉందన్నారు. రాజకీయంగా పరిణతి చెందిన వ్యక్తి పేర్ని నాని అని అన్నారు.వారి వద్ద సమాజానికి పనికి వచ్చే ఎన్నో మంచి విషయాలు నేర్చుకున్నానని తెలిపారు.బందరు వైఎస్ఆర్సిపి అసెంబ్లీ అభ్యర్థి పేర్ని కిట్టు మాట్లాడుతూ ఎందరో పెద్దలు మహామహులు వైయస్సార్సీపి పార్టీలో మంచి పేరు ప్రతిష్టలు గడించారని, తాను అందరికంటే వయసులో చిన్నవాడినని ఎన్నో విషయాలు పెద్దల వద్ద నేర్చుకుంటూ జగనన్న ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితుడనై వైయస్సార్సీపి పార్టీలో గత నాలుగు సంవత్సరాలుగా సేవలందిస్తున్నానని అన్నారు. నిరంతరం తాను పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తానని అన్నారు. తనను బందరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్నుకున్నందుకు జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. విద్య, వైద్యం , అందరికీ అందించాలనే సంకల్పంతో జగన్ ప్రభుత్వం అడుగులు వేస్తుందని రాబోయే ఎన్నికల్లో మరో మారు జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా మనం చూడాలని, చూస్తామని అన్నారు. నిత్యం ప్రజాసేవే లక్ష్యంగా తన తాత గారి తండ్రి గారి అడుగుజాడల్లో అంకితభావంతో పనిచేస్తానని ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా కిట్టు తెలిపారు. పోర్టు అభివృద్ధికి మరింత చిత్తశుద్ధితో కృషి చేస్తామని అన్నారు. బందరు నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా తన పని చేస్తానన్నారు. తనను పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర రావును అఖండ మెజారిటీతో గెలిపించాలన్నారు. డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు ఈనెల 22వ తేదీన నామినేషన్ వేస్తారని, తాను 23వ తేదీన నామినేషన్ వేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్లు మాడపాటి విజయలక్ష్మి, శీలం భారతీ నాగ కుసుమరాణి, మాజీ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, శీలం బాబ్జి, మాజీ చైర్మన్ షేక్ సిలార్ దాదా, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ అచ్చాబా, జోగి చిరంజీవి, పరింకాయల విజయ్, నగర కార్పొరేటర్లు వైఎస్సార్సీపీనాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# యుద్ధం మొదలైంది... విజయం వరించే దాకా విశ్రమించవద్దు



## శంఖారావం కార్యక్రమాన్ని 100% పూర్తి చేయండి

**మైలవరం, ఏప్రిల్ 19: (ఆంధ్రపత్రిక) :** ఏపీలో ఎన్నికల యుద్ధం మొదలైందని, విజయ వరించేదాకా ఎవ్వరూ విశ్రమించవద్దని తెలుగుదేశం పార్టీ బూత్ కమిటీ కన్వీనర్లకు మైలవరం నియోజవర్గ తెదేపా కూటమి అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ పిలుపునిచ్చారు. మైలవరం మండలానికి చెందిన బూత్ కమిటీ కన్వీనర్లు, స్థానిక తెలుగుదేశం నాయకులతో పార్టీ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన సమావేశంలో వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ కీలక సమయంలో అందరూ ఉత్సాహంగా పనిచేయాలన్నారు. శంఖారావం కార్యక్రమాన్ని వచ్చే వారం రోజుల్లో 100% పూర్తి చేయాలన్నారు. సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను ప్రతి ఇంటికి చేరవేయాలన్నారు. ప్రజలను చైతన్యవంతులను చేయాలని సూచించారు. మనం చేసే పనిలో స్పష్టత ఉండాలి అన్నారు. ప్రయత్నంలో లోపం ఉండకూడదన్నారు. నిజాయితీగా కష్టపడి పనిచేస్తే అనుకున్న లక్ష్యాలను సులభంగా సాధించవచ్చన్నారు. మనకందరికీ మంచి రోజులు రాబోతున్నాయన్నారు. నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో మహాకూటమి ఏపీలో అధికారంలోకి వస్తుందన్నారు. అందరూ ఐకమత్యంగా ఉండి సమన్వయంతో రానున్న ఎన్నికల్లో పనిచేయాలన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ జనసేన, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేరాబత్తుల రమణ ఆధ్వర్యంలో కేశినేని చిన్ని ర్యాలీలో పాల్గొన్న టిడిపి శ్రేణులు



**విజయవాడ పశ్చిమ, ఏప్రిల్ 19, (ఆంధ్రపత్రిక) :** విజయవాడ పార్లమెంట్ తెలుగుదేశం అభ్యర్థి కేశినేని శివనాద్ (చిన్ని ) ర్యాలీలో శుక్రవారం తెలుగుదేశం 48వ డివిజన్ అధ్యక్షులు పేరాబత్తుల రమణ ఆధ్వర్యంలో డివిజన్లోని బూత్ కన్వీనర్లు, పలువురు తెలుగుదేశం సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేరా బత్తుల రమణ మాట్లాడుతూ విజయవాడ ఎంపీగా కేశినేని చిన్ని అఖండ విజయం సాధిస్తారని చెప్పారు. అలాగే పశ్చిమలో బిజెపి అభ్యర్థి సుజనా చౌదరి అఖండ విజయం సాధించడం ఖాయమని అన్నారు. తమ నాయకులు బుద్ధ వెంకన్న, నాగుల్ మీరాల ఆధ్వర్యంలో కేశినేని చిన్ని నామినేషన్ ర్యాలీకి తరలివచ్చామని చెప్పారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం కూటమి గెలిచి చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం 48వ డివిజన్ బూత్ కన్వీనర్లు మద్దినేని చెంచయ్య, పిళ్లా బంగారయ్య, బోయళ్ల కృష్ణ, బెవర జోగేశ్వరరావు, లొల్లా కరుణ్ కుమార్, రాయన రాజా, ఎస్.కె నాగూర్ , పిళ్లా సాయికుమార్, ఇల్లిపిల్లి లక్ష్మి, నాగోతి శ్రీనివాసరావు, సగురుపిళ్ల సింహాచలం, వరికుప్పల విజయ్, దాసరి నాగమణి, తెలుగుదేశం సీనియర్ నాయకులు సగురుపిళ్ల రమేష్ ,ఉప్పాడి రాము, ముచ్చిపల్లి శ్రీను, ఈది పార్వతి, పొన్నాడ రాము, రాయన రాజా, పేరా బత్తుల వీరకుమార్, ఎస్.కె.కాజా తదితరులు పాల్గొన్నారు.

# కోలాహలంగా సిపిఐ పశ్చిమ అభ్యర్థి కోటేశ్వరరావు నామినేషన్

## నామినేషన్ ర్యాలీలో కదం తొక్కిన ఎర్రదండు



**విజయవాడ పశ్చిమ, ఏప్రిల్ 19, (ఆంధ్రపత్రిక) :** ఇండియా కూటమి బలపరిచిన విజయవాడ పశ్చిమ నియోజకవర్గ సీపీఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావు శుక్రవారం ఉదయం తన నామినేషన్ దాఖలు చేసారు. ఈ సందర్భంగా చిట్టినగర్‌లోని కెవెల్ రావు పార్క్ వద్ద నుంచి నామినేషన్ ర్యాలీ ప్రారంభమయ్యింది. ర్యాలీ కలరా హాస్పిటల్, చిట్టినగర్, తమ్మిన పోతరాజురోడ్డు(టీ పీ రోడ్డు), నెహ్రూ బొమ్మ సెంటర్, బ్రాహ్మణవీధి, రథం సెంటర్ వరకు కోలాహలంగా సాగింది. కమ్యూనిష్టు నాయకులు ర్యాలీ వాహనంలో నిలబడి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. రెడ్‌షర్ట్ వాలంటీర్లు, కార్యకర్తలు భారీసంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు. వేలాదిమంది కమ్యూనిష్టు కార్యకర్తలు వెంటరాగా కమ్యూనిష్టుల విప్లవగేయాలు ప్రజలను అలరించాయి. అరుణశోభితంగా ర్యాలీ ప్రాంతం కన్పించింది.విచిత్ర వేషధారణలు, కమ్యూనిష్టుల మార్చ్ ర్యాలీలో కన్పించాయి. ర్యాలీలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సిపిఐ నాయకులు దోనేపూడి శంకర్, నక్కా వీరభద్రరావు, పంచదార్ల దుర్గాంబ, మూలి సాంబశివరావు, తాడి పైడియ్య, కొట్టు రమణారావు తదితరులు, వందలాదిమంది పార్టీ కార్యకర్తలు, సిపిఎం, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సొంతగూటికి టిడిపి కార్యకర్త డొక్కా బాబురావు



**జగ్గయ్యపేట, ఏప్రిల్ 19, (ఆంధ్రపత్రిక) :** జగ్గయ్యపేట మండలం, షేర్ మహమ్మద్ పేట గ్రామానికి చెందిన డొక్కా బాబురావు గ్రామంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు వైఎస్ఆర్ పార్టీలో చేరాలని ఒత్తిడి చేసి నిన్న వైసిపి పార్టీ కండువా కప్పారు. కానీ ఇష్టం లేకపోయినా పార్టీ కండువా కప్పడంతో తిరిగి మరల శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మర్రిచెట్టు కోదండ రామాలయంలో 3వ రోజు ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

## మానస హోల్సేల్ మిత్ర బృందం ఆధ్వర్యంలో కనుల పండువగా ఉత్సవాలు అలరిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ





**మచిలీపట్నం ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక) :** శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా రాజుపేట మర్రిచెట్టు కోదండ రామాలయంలో సీతారామ కళ్యాణ ఉత్సవం వైభవంగా నిర్వహించారు. అనంతరం అన్న వితరణ కార్యక్రమం చేయడం జరిగింది. గత మూడు రోజులుగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో ఆహుతులను ఆదరిస్తున్నారు. భక్తులు విశేష సంఖ్యలో హాజరై స్వామి సేవలో తరిస్తున్నారు. దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా విద్యుత్ దీప కాంతులతో అలంకరించడం జరిగింది. జవ్వాది రాంబాబు అనురాధ దంపతులు, సమలం దుర్గా రాజేంద్రప్రసాద్ లక్ష్మీ దుర్గ దంపతులు, మర్రి మాధవ నాంచారయ్య వెంకటలక్ష్మి దంపతులు, యడాలి సుబ్బారావు దుర్గా దంపతులు ,శిర్ల రాజశేఖర్ లక్ష్మీ రేవతి దంపతులు కళ్యాణోత్సవాలు వైభవో పేతంగా నిర్వహించారు. శ్రీరామనవమి నుండి ప్రారంభమైన ఉత్సవాలు నవరాత్రులలో అంగరంగ వైభవంగా సాంస్కృతిక కార్యక్రమాలతో నిర్వహించడం విశేషం. ఎంతో విశిష్ట చరిత్ర కలిగిన ఈ ఆలయాన్ని మానస హోల్సేల్ నిర్వాహకులు,బంధువులు, వారి మిత్ర బృందం స్వయంకృషితో దాతల సహాయ సహకారాలతో, అత్యంత సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ప్రతి సంవత్సరం శ్రీరామనవమి వేడుకలు మర్రిచెట్టు కోదండ రామాలయంలో అత్యంత వైభవంగా నిర్వహించడం ఆనవాయితీ. కోరిన కోర్కెలు తీర్చే కోదండరాముడి ఆలయంగా ఈ దేవాలయానికి విశిష్ట ఖ్యాతి ఉంది కోదండరామ దేవాలయం నిత్య దూప దీప నైవేద్యాలతో అలరారుతోంది.

# ఈనెల 24 నుండి ఎన్ఎస్ఈ నిఫ్టీ నెక్స్ట్ 50ఇండెక్స్‌పై డెరివేటివ్‌ల విడుదల

**విజయవాడ, ఏప్రిల్ 19, (ఆంధ్రపత్రిక) :** ప్రపంచంలోనే నంబర్ వన్ డెరివేటివ్స్ ఎక్స్ఛేంజ్, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్ఈ), నిఫ్టీ నెక్స్ట్ 50 ఇండెక్స్ పై డెరివేటివ్‌ల కోసం సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) నుండి ఆమోదం పొందింది. ఈనెల 24 నుండి ఈ కాంట్రాక్టులను అందుబాటులోకి తీసుకురానుంది. మూడు సీరియల్ నెలవారీ ఇండెక్స్ ఫ్యూచర్స్, ఇండెక్స్ ఆప్షన్స్ కాంట్రాక్ట్ సైకిల్‌ను ఎక్స్ఛేంజ్ అందిస్తుంది. క్యాష్ సెటిల్డ్ డెరివేటివ్స్ కాంట్రాక్టులు గడువు ముగిసే నెల చివరి శుక్రవారంతో ముగుస్తాయి.

## ఎటువంటి లోటు పాట్లు లేకుండా యూపీఎస్సి పరీక్షలను పక్కాగా నిర్వహించాలి

అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయండి

జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు



**విజయవాడ, ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక) :** ఈ నెల 21 ఆదివారం నిర్వహించ నున్న యూపీఎస్సి పరీక్షలను లోటు పాట్లు లేకుండా పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీ రావు అధికారులను ఆదేశించారు. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సి ) ద్వారా నిర్వహించే పరీక్షల నిర్వహణపై శుక్రవారం కలెక్టరేట్లో వెన్యూ సూపర్వైజర్లు, లైజన్ కం ఇన్స్పెక్టింగ్ అధికారులతో కలెక్టర్ ఢిల్లీ రావు అధికారులతో సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 21 ఆదివారం నేషనల్ డిఫెన్స్ అకాడమీ (ఎన్డిఏ), నేవల్ అకాడమీ (ఎన్ఏ), సిడీఎస్ (కంబైండ్ డిఫెన్స్ సర్వీస్)పరీక్షలను యూపీఎస్సి నిర్వహించనుందని తెలిపారు. జిల్లావ్యాప్తంగా 1,872 మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరుకానున్నారని, ఇందుకు 5 (ఐదు) పరీక్షా కేంద్రాలను సిద్ధం చేసినట్లు చెప్పారు. నేషనల్ డిఫెన్స్ అకాడమీ (ఎన్డిఏ), నావెల్ అకాడమీ (ఎన్ఏ) పరీక్షలు ఉదయం 10.00గం.ల నుంచి మధ్యాహ్నం 12.30గం.ల వరకు, మధ్యాహ్నం 2.00గం.ల నుంచి సాయంత్రం 04.30గం.ల వరకు ఉంటుందన్నారు. కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ (సిడీఎస్) పరీక్షలు ఉదయం 09.00గం.ల నుంచి 11.00గం.ల వరకు, మధ్యాహ్నం 12.00గం.ల నుంచి మధ్యాహ్నం 02.00గం.ల వరకు, మధ్యాహ్నం 03.00గం.ల నుంచి సాయంత్రం 05.00గం.ల వరకు జరుగుతాయని తెలిపారు.పరీక్షల నిర్వహణ కోసం ఐదుగురు రూటు అధికారులతో పాటు ఐదుగురు లైజన్ అధికారులను నియమించినట్లు చెప్పారు. ఇప్పటికే పరీక్షా పత్రాలను స్ట్రాంగ్ రూములలో భద్రపరచడం జరిగిందని అన్నారు. సకాలంలో పరీక్షా పత్రాలు కేంద్రాలకు చేరుకునేలా రూటు అధికారులు చర్యలు తీసుకోవాలని, అలాగే పోలీస్, తపాలా, వైద్య ఆరోగ్యం, ఏపీఈపిడిసిఎల్, జీవిఎంసి తదితర శాఖలు వారికి అప్పగించిన విధులను తూ.చ పాటించాలని చెప్పారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీరు, విద్యుత్ అంతరాయం లేకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం కలగరాదని, ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్ , లైజన్ అధికారులు, పోలీస్, తపాలా, వైద్య ఆరోగ్యం, ఏపీఈపిడిసిఎల్, జీవిఎంసి తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశంతోనే సుపరిపాలన

# గద్దెతోనే నియోజకవర్గ అభివృద్ధి

- గద్దె రాజేష్



**విజయవాడ, ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక) :** రాష్ట్రంలో సుపరిపాలన రాలంటే తిరి గి తెలుగుదేశమే రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని యువ నాయకులు గద్దె రాజేష్ అన్నారు. మననియోజకవర్గం, మన డివి జన్లు అభివృద్ధి చెందాలంటే గద్దె రామమోహన్నే ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం మాచ వరం 6వ డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ నగర్, మోడరన్ మార్కెట్ ఏరియాలలో కూటమి అభ్యర్థులు గద్దె రామమోహన్ను ఎమ్మెల్యేగా, కేశినేని చిన్నిని ఎం.పిగా గెలిపించాలని కోరుతూ గద్దె రాజేష్, గద్దె హేమన్స్ లు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి ప్రతి ఒక్కరినీ వ్యక్తిగతంగా కలిసి చేతులు జోడించి ఓట్లు అభ్యర్థించారు. గత ప్రభుత్వంలో గద్దె రామమోహన్ ఎమ్మెల్యేగా డివిజన్ లో వేసిన సిమెంటు రోడ్లు, వాటర్ పైపులైన్లు, డ్రైనేజీ నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలను ఈ సందర్భంగా ప్రజలకు గుర్తు చేశారు. వైకాపా ప్రభుత్వంలో గడిచిన 5 యేళ్ళ పాలనలోనే విజయవాడ నగరం ఏ విధంగా నష్టపోయిందో ప్రజలకు విపులంగా వివరించారు. అభివృద్ధి, సంక్షేమం సమపాలనలో అమలు కావాలంటే ఎమ్మెల్యేగా గద్దె రామమోహన్, ఎం.పిగా కేశినేని చిన్నిలకు రెండు ఓట్లు సైకిల్ గుర్తుకే వేసి అభివృద్ధికి చోటివ్వాలన్నారు. ఈ ప్రాంత ప్రజలు సైడ్ డ్రైయిన్లు, రోడ్లు కావాలని కోరారని, కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆ సమస్యలను తీర్చే బాధ్యత ఎమ్మెల్యేగా గద్దె రామమోహన్ తీసుకుంటారని గద్దె రాజేష్ స్థానికులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పడాల గంగాధర్, పల్లి దుర్గాప్రసాద్, పిట్ల గోవిందు, పునుగుమాటి మోహనరావు, ఉప్పు శివకాంత్, షేక్ షకీలా, పడాల ఆదినారాయణ, స్వయంవరపు తేజ తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకుందాం

నిష్పక్షపాతంగా, పారదర్శకతతో ఎన్నికల విధులు నిర్వహిద్దాం

- జిల్లా జేఏసీ చైర్మన్ ఎ. విద్యాసాగర్



**విజయవాడ, ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక) :** మే 13న జరగబోవు సార్వత్రిక ఎన్నికలలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కుని వినియోగించుకోవాలని నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు విజయవంతం గా నిర్వహించడం ద్వారా జిల్లా ఎన్నికల అధికారి కి జిల్లా యంత్రాంగాన్ని మంచి పేరు తీసుకు వద్దామని ఏపీ ఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు, జేఏసీ చైర్మన్ విద్యాసాగర్ పిలుపునిచ్చారు.రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును వినియోగించుకోవలసిన బాధ్యత అందరికీ ఉందని...ముఖ్యంగా ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌలభ్యాన్ని ప్రభుత్వం కల్పించింది కనుక పోస్టల్ బ్యాలెట్ ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఓటు హక్కునువినియోగించవలసిందిగా విద్యాసాగర్ విజ్ఞప్తి చేశారు. ఎన్నికల విధులు నిర్వర్తించే వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులతో శుక్రవారం గాంధీనగర్ లోని ఏపి ఎన్జీఓ హోం లో అవగాహన సమావేశం నిర్వహించారు. ఎన్నికల సిబ్బందిగా ఉత్తర్వులు జారీకాబడిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఫారం 12 పత్రాన్ని ఇవ్వడం జరిగిందని, ఈ పత్రాన్ని తమ నిర్దేశిత రిటర్నింగ్ అధికారికి నిర్దేశిత సమయంలోపు ఉద్యోగులు సమర్పించవలసి ఉన్నదని, ఉద్యోగులు ఎటువంటి నిర్లక్ష్యాన్ని ప్రదర్శించకుండా ఫారంను సకాలంలో పూర్తిచేసి రిటర్నింగ్ అధికారికి అందజేయాలని కోరారు. ఈ సందర్భంగా ఏదైనా సాంకేతిక సమస్యలు ఉత్పన్నమైనచో తక్షణమే సంఘం దృష్టికి తీసుకురావాలని, సంఘ నాయకత్వం దానిని సంబంధిత అధికారుల దృష్టికి, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి వెంటనే పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తప్పక పాటిస్తూ ఎన్నికల విధులను ధర్మబద్ధంగా నిర్వర్తించాల్సిన బాధ్యత ఉద్యోగ ఉపాధ్యాయులందరి మీద ఉందన్నారు. అధికారులు కూడా పోస్టల్ బ్యాలెట్ అంశంలోనూ ఫెసిలిటేషన్ సెంటర్ల విషయంలోనూ ఉద్యోగ ఉపాధ్యాయులకు ఖచ్చితమైన సమాచారం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే నిర్దేశిత గడువుని మరి కొన్ని రోజులు పొడిగించాలని కోరారు. పోస్టల్ బ్యాలెట్ మీద ఉద్యోగ ఉపాధ్యాయులకున్న సందిగ్ధా ద్ధాన్ని తొలగిస్తూ గైడ్లైన్స్ జారీ చేయాలని కోరారు. ఉద్యోగ ఉపాధ్యాయులతో వారి కుటుంబ సభ్యులు కూడా ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రోత్సహించాలని కోరారు.ఈసారి ఉద్యోగులకు చేతికి పోస్టల్ బ్యాలెట్ ఇవ్వరనీ, వాటిని మే 5, 6 తేదీల్లో సంబంధిత రిటర్నింగ్ అధికారి నిర్దేశించిన ఫెసిలిటేషన్ సెంటర్లో అప్పటికప్పుడు జారీ చేయబడిన పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవలసిన పరిస్థితి ఉందని, దీనిని అందరూ గుర్తించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. సమావేశంలో వివిధ శాఖల ఉద్యోగుల ప్రతినిధులు పి. రమేష్, బి. సతీష్ కుమార్ బి. వి. రమణ, ఎమ్. మధుసూదనరావు, ఎస్.కె నజీరుద్దీన్, సివిఆర్ ప్రసాద్, పి. శ్రీనివాసరావు, కే. శివ శంకర్, కెవి నారాయణరావు, సిహెచ్ రాధాకృష్ణ, డి. విశ్వనాథ్ మహిళా ఉద్యోగుల ప్రతినిధి కె. శివలీల తదితరులతో సహా వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.




# వివక్ష రహితంగా వ్యయ పర్యవేక్షణ

- క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయంతో పనిచేయాలి
- నివేదికల నిర్వహణ వ్యవస్థ సమర్థవంతంగా ఉండాలి
- జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు వి.జస్టిన్, సౌరభ్ శర్మ, మదన్ కుమార్

**విజయవాడ, ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక) :** ఎన్టీఆర్ జిల్లాలో ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఈసీఐ మార్గదర్శకాలకు, ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా వివక్ష రహితంగా ఎన్నికల వ్యయ పర్యవేక్షణ జరిగేలా అధికారులు కృషిచేయాలని జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు వి.జస్టిన్, సౌరభ్శర్మ, మదన్ కుమార్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు ఆధ్వర్యంలో ఎన్నికల వ్యయ పర్యవేక్షణ (ఎలక్షన్ ఎక్స్పెండిచర్ మానిటరింగ్) సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు వి.జస్టిన్బీ విజయవాడ పశ్చిమ, విజయవాడ సెంట్రల్, తిరువూరు, మైలవరం నియోజకవర్గాలకు సంబంధించి ఎన్నికల వ్యయ పరిశీలకులు సౌరభ్ శర్మబీ విజయవాడ తూర్పు, నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల ఎన్నికల వ్యయ పరిశీలకులు మదన్ కుమార్ హాజరయ్యారు. 16 విభాగాల నోడల్ అధికారులు కూడా హాజరైన ఈ సమావేశంలో విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు వి.జస్టిన్ మాట్లాడుతూ క్షేత్రస్థాయి అధికారులతో పటిష్ట సమన్వయంతో పనిచేసి వ్యయ పర్యవేక్షణను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. సహాయ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు, అకౌంటింగ్ బృందాలు ఎలాంటి వివక్షకు తావులేని వాతావరణంలో పనిచేయాలన్నారు. జిల్లా ఎన్నికల అధికారి నేతృత్వంలో మంచి బృందం జిల్లాలో పనిచేస్తోందని.. ఇందుకు అభినందనలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రలోభాలకు తావులేకుండా జిల్లాలో ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేందుకు బృంద స్ఫూర్తితో, నిబద్ధతతో పనిచేయాలని వి.జస్టిన్ సూచించారు. అంతకు ముందు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు జిల్లాకు సంబంధించిన వివిధ అంశాలను పీపీటీ ద్వారా వివరించారు. జిల్లాలో ప్రస్తుతం 16,99,350 మంది ఓటర్లు ఉన్నారని.. అంతర్రాష్ట్ర, జిల్లా చెక్పోస్టులు సమర్థవంతంగా పనిచేస్తున్నాయని తెలిపారు. ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్ (ఈఎస్ఎంఎస్)ను పటిష్టంగా అమలుచేస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటి వరకు రూ. 3.21 కోట్ల నగదుతో సహా మొత్తం రూ. 6.45 కోట్ల మేర సీజర్లు జరిగినట్లు వివరించారు. అదే విధంగా డిస్ట్రిక్ట్ గ్రీవెన్స్ సెల్, ఫిర్యాదుల నిర్వహణ వ్యవస్థ, పోలీస్, సెబ్, ఐటీ తదితర ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీల కార్యకలాపాలు, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ కార్యకలాపాలను కలెక్టర్ డిల్లీరావు తెలియజేశారు.కమాండ్ కంట్రోల్ కేంద్రం సందర్శన: జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు వి.జస్టిన్, సౌరభ్ శర్మ, మదన్ కుమార్.. కలెక్టర్ డిల్లీరావుతో కలిసి కలెక్టరేట్లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని సందర్శించారు. కంట్రోల్ రూమ్లోని సీ-విజిల్, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఐటీ, బ్యాంకింగ్, కమర్షియల్ ట్యాక్స్, ఈఎస్ఎంఎస్ తదితర విభాగాల కార్యకలాపాలను పరిశీలించారు. మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ, సోషల్ మీడియా సెల్ అధికారులు, సిబ్బందితో మాట్లాడి.. మార్గనిర్దేశనం చేశారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, డీఆర్వో వి.శ్రీనివాసరావు, డీసీపీలు అధిరాజ్ సింగ్ రాణా, కె.శ్రీనివాసరావు తదితరులతో పాటు విజయవాడ ఆర్డీవో, విజయవాడ తూర్పు నియోజకవర్గ ఆర్వో బీహెచ్ భవానీ శంకర్, కేఆర్సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఆర్వో ఇ.కిరణ్మయి, తిరువూరు ఆర్డీవో కె.మాధవి, నందిగామ ఆర్డీవో ఎ.రవీంద్రరావు, జగ్గయ్యపేట ఆర్వో జి.వెంకటేశ్వర్లు, జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలన నోడల్ అధికారి ఎస్.శ్రీనివాస్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా స్వార్థ రాజకీయాలకు బలైనా బి.సి బిడ్డ

# శాసనసభ్యులు గద్దె రామమోహన్



**విజయవాడ, ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక) :** రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టంలో 18 సంవత్సరాల లోపు వారిని విచారణ చేయాలంటే వారిని తల్లిదండ్రుల సమక్షంలో చేయాలని కాని, జగన్పై హత్యా దాడి చేసాడంటూ మైనార్టీ తీరని ఒక బి.సి బిడ్డ సతీష్ను వైకాపా స్వార్థ రాజకీయాల కోసం అక్రమంగా అరెస్ట్ చేశారని శాసనసభ్యులు గద్దె రామమోహన్ అన్నారు.శుక్రవారం సాయంత్రం 9వ డివిజన్ పటమటలంక రామాలయం వద్ద నుంచి తెదేపా, జనసేన, బి.జె.పి కూటమి అభ్యర్థి గద్దె రామమోహన్ తన విజయాన్ని, ఎం.పిగా కేశినేని చిన్ని విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గద్దె రామమోహన్ కు ప్రజలు స్వాగత నీరాజనాలు తెలిపి వారికి మద్దతు తెలియజేశారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు గద్దె రామమోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపా పార్టీ ఒక డ్రామాల పార్టీగా మారిందని, కోడి కత్తి కేసులో ఒక దళిత బిడ్డను 5 సంవత్సరాలు జైల్లో పెట్టి జగన్ మోహన్ రెడ్డి రాజకీయంగా లబ్దిపొందారని, అలాగే విజయవాడలో బి.సి బిడ్డ సతీష్ను వాడుకుంటున్నారన్నారు. రూ.5 వేలు ఇచ్చి వాలెంటీర్లను వైకాపా నాయకులు వారి స్వార్థ రాజకీయాలకు వాడుకున్నారని, ఎన్నికల్లో కూడా వారిని వాడుకోవాలని జగన్ భావించారని, కాని ఎన్నికల సంఘం వారు దాన్ని నిలువరించిందని, దాంతో వారి మెడల మీద కత్తి పెట్టి వారిని వాలెంటీర్ల ఉద్యోగాలకు రాజీనామా చేసి వైకాపాకు పనిచేయాలని ఒత్తిడి తెస్తున్నారన్నారు. అసలు రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలు కావడం లేదని, రాజారెడ్డి రాజ్యాంగం మాత్రమే నడుస్తుందని గద్దె రామమోహన్ అన్నారు. వాలెంటీర్లు రాజీనామా చేయాల్సి వస్తే వారు రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీకి పనిచేసి వారిని మోసం చేసిన జగన్ను ఓడించాలని తెదేపా ప్రభుత్వం వచ్చాక వాలెంటీర్లను కొనసాగించటంతో పాటు వారి శ్రమను గుర్తించి నెలకు రూ.10 వేలు జీతం ఇవ్వడం జరుగుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ కూడా ఆపదలో ఉన్నవారిని ఆదుకునే పార్టీయే గాని, వైకాపా వారిలాగా వేధించి అపాయాలు తెచ్చే పార్టీ కాదన్నారు. రాష్ట్రంలో రెండు నెలల్లో ప్రజాపాలన రాబోతుందన్నారు.ఈ కార్యక్రమంలో చెన్నుపాటి గాంధీ, కాంతిశ్రీ, పోతం శెట్టి నాగేశ్వరరావు, యలమంచిలి దేవేంద్ర, అన్నాబత్తుల బాబి, ప్రదీప్, చిలకపూడి లక్ష్మీ నరసింహారావు తదితరులు ఉన్నారు.

# ప్రజలను ఓట్లు అభ్యర్థించిన తాతయ్య



**జగ్గయ్యపేట, ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక) :** జగ్గయ్య పేట నియోజకవర్గం, వత్స వాయి మండలంలో ఎన్నిక ల ప్రచారంలో భాగంగా వేములనర్వ గ్రామంలో టిడి,బిజెపి,జనసేన ఉమ్మడి పార్టీల నాయకులతో కలిసి గ్రామంలో పర్యటించి ప్రజలను ఓట్లు అభ్యర్థించిన టిడిపి జాతీయ కోశాధికారి జగ్గయ్యపేట నియోజకవర్గ టిడిపి,బిజెపి,జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఈ కార్యక్రమంలో టిడిపి బిజెపి జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యోగ భ్యాసము, చిత్రలేఖనముపై

# అవగాహన కార్యక్రమం



**ఆగిరిపల్లి, ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక) :** ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం తోటపల్లి గ్రామంలోని ఫణింద్ర చుండూరి ఇన్స్టిట్యూట్ ఫర్ విజువల్లీ చాలెంజ్డ్ (అం ధుల పాఠశాల)లోని విద్యార్థినీ విద్యార్థులకు ఈ నెల 18, 19 తేదీలలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.బెంగళూరుకు చెందిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ప్రతినిధి కోరే.సురేష్ కార్యక్రమములో పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అందుబాటులో వున్న సాంకేతిక పరిజ్ఞానము, మరియు స్వచ్ఛంద సంస్థలు కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించుకొని అందరి వలె సమాన అవకాశాలు పొందడానికి విభిన్న ప్రతిభావంతులు కృషి చేయాలని అన్నారు.రెండు రోజుల శిక్షణా కార్యక్రమంలో యోగాభ్యాసము, స్పర్శతో వస్తువులను గుర్తించుట, చిత్ర లేఖనము, , వివిధ ఆసనములు, ధ్యానం, ఎఫెక్టీవ్ కమ్యూనికేషన్, భయము మరియు నిరాశను తొలగించుకొనుట మొదలైన అంశాలలో శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణాకార్యక్రమములో ప్రమోద్ భారద్వాజ్, ఎస్. సాయి కిరణ్ మరియు మరో 12 మంది సభ్యులు రిసోర్స్ పర్సన్స్ గా పాల్గొనగా, హీల్ సి.ఈ. ఓ కూరపాటి అజయ్ కుమార్, ప్రిన్సిపాల్ బి. సాయిబాబు, హీల్ ఆంధపాఠశాల ఇన్స్టక్టర్ సుఖవాసి రుష్మంత్ పాల్గొన్నారు.

# పోరాటయోధుడు గౌతు లచ్చన్న



**ఆగిరిపల్లి ,ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక) :** ఆగిరిపల్లి మండలం ఆగిరిపల్లి పట్టణ తెలుగుదేశం పార్టీ జనసేన మరియు బిజెపి మిత్రపక్షాల ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న 18వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆగిరిపల్లి పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు పామర్తి నరసింహారావు మాట్లాడుతూ లచ్చన్న నిరుపేద బలహీన వర్గాల కుటుంబంలో జన్మించి స్వతంత్ర పోరాటంలో పాల్గొని జైలు జీవితం గడపడమే కాకుండా రాజకీయ నాయకుడిగా జీవితాన్ని ప్రారంభించి మంత్రిగా పనిచేయడం జరిగింది. ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న సమయంలో రైతు సమస్యల మీద పోరాటం చేశారని చేశారని, కార్మికుల హక్కులకై పోరాడారని తెలిపారు, .మండల బిజెపి అధ్యక్షుడు కొవ్వలి బాబురావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఉన్నతి కోసం,కుల వ్యవక్ష నిర్మూలన కోసం పోరాడారు.సర్దార్ లచ్చన్న జీవితమంతా కూడా బహుజనుల కోసం వారి అభ్యున్నత కోసం నిరంతరం పోరాటాలుచేసి వారి కాలనీలలో రాత్రుల సమయాల్లో పాఠశాలలు ప్రారంభించి విద్యా వ్యాప్తి కోసం పోరాడిన వ్యక్తి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో , విక్టర్ బాబు, ,బట్టుమర్తి రవీంద్ర, పామర్తి వెంకటేశ్వరరావు, ఆగిరిపల్లి ఉప సర్పంచ్ పల్లగాని శేఖర్, పరసా రాంబాబు, శ్రీ రాములు, , తెలుగుదేశం నాయకులు సీతయ్య, గంప గోపి, వంశీ, శివ, ఉలస వీరబాబు, ఆరేపల్లి శ్రీనివాసరావు,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గద్దె రామమోహన్ను 50 వేల ఓట్ల మెజార్టీతో గెలిపిస్తాం



**విజయవాడ, ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక) :** గద్దె రామమోహన్కు పూర్తి మద్దతు ప్రకటించిన ఏపీఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పేరుపోగు వెంకటేశ్వరరావు టీడీపీ, ఎన్డీఏ అధికారంలోకి వచ్చిన వెంటనే మాదిగ సమస్యలు పరిష్కరిస్తాం-గద్దె రామమోహన్ వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో గద్దె రామమోహనన్ను సుమారు 50 వేల ఓట్లకు పైగా మెజార్టీతో మూడో సారి ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని ఏపీ ఎంఆరీసీవీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పేరుపోగు వెంకటేశ్వరరావు అన్నారు.పటమట ఆశోక్ నగర్ లోని తూర్పు నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే గద్దె రామమోహన్ను ఆంధ్రప్రదేశ్ ఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ కలిశారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపునకు ఏపీఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో తయారు చేసిన కరపత్రాలను గద్దె రామమోహన్ చేతుల మీదుగా ఆవిష్కరింపచేశారు. వచ్చే ఎన్నికల్లో మాదిగలంతా కలిసి గద్దె రామమోహన్ గెలుపునకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఎం.పి అభ్యర్థి కేశినేని చిన్నిని కూడా అత్యధిక ఓట్లమెజార్టీతో గెలిపించేందుకు తమవంతు కృషి చేస్తామని పేరుపోగు వెంకటేశ్వరరావు తెలిపారు.పేరుపేగు వెంకటేశ్వరావు మాట్లాడుతూ వైఎస్. జగన్మోహన్రెడ్డి పాలనలో డాక్టర్ సుధాకర్ నుంచి కాకినాడ సుబ్రహ్మణ్యం వరకు దళితులపై హత్యలు, దాడులు జరిగాయన్నారు. దళితులపై దాడులు చేసిన సంఘటనల్లో దోషులను శిక్షంచకుండా స్టేషన్ బెయిల్ ఇచ్చి విడుదల చేయడం అత్యంత దారుణమని అన్నారు. వైఎస్. జగన్ ఐదేళ్ళ పాలనలో ఎస్సీలకు చెందిన 27 సంక్షేమ పథకాలను రద్దు చేశారని చెప్పారు. మాదిగ కార్పోరేషన్కు లిడ్ క్యాప్కు ఒక్క రూపాయి కూడా నిధులు ఇవ్వకుండా మోసం చేసిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్రెడ్డిని ఓడించాలని చెప్పారు. మాదిగలకు ఎస్సీ వర్గీకరణ, రాజకీయంగా సమాన అవకాశాలు కల్పించిన చంద్రబాబునాయుడిని ఈ ఎన్నికల్లో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

గద్దె రామమోహన్ తూర్పు నియోజకవర్గం అభివృద్ధితో పాటుగా ఇక్కడి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారన్నారు. తూర్పు నియోజకవర్గం అభివృద్ధికి మాదిగల సంక్షేమానికి వచ్చే ఎన్నికల్లో మాదిగలంతా గద్దె రామోహన్కు అండగా ఉండాలన్నారు. వచ్చే ఎన్నికల్లో గద్దె రామమోహన్ను సుమారు 50 వేల ఓట్లకు పైగా మెజార్టీతోనే మూడో సారి ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని అన్నారు.ఈ సందర్భంగా గద్దె రామమోహన్ మాట్లాడుతూ మాదిగల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు కట్టుబడి ఉన్నాడన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మదిగలకు అన్ని రంగాల్లోనూ అధిక ప్రాధ్యానత ఇచ్చి వారి సంక్షేమానికి కృషి చేశారని చెప్పారు. రాష్ట్రం బీజేపీ, జనసేన, టీడీపీ ప్రభుత్వం, కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మాదిగలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. వచ్చే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలంతా కలిసి బీజేపీ, జనసేన, టీడీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా ఆయన్ కోరారు. ఈ కార్యక్రమంలో లింగపోగు దయాకర్, కొడవటి కమలాకర్, పెరికమళ్ళ డేవిడ్ రాజు, కాకర్ల సామ్యేలు తదితరులు ఉన్నారు.

## బాబు తరఫున భువనేశ్వరి నామినేషన్

(మొదటిపేజీ తరువాయి)

వద్దకు చేరుకున్నారు. తెదేపా, జనసేన, భాజపా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తొలుత నిర్వహించిన ర్యాలీలో కార్యకర్తలను ఉద్దేశించి భువనేశ్వరి మాట్లాడుతూ వైకాపా పాలనలో ఏ వర్గానికీ న్యాయం జరగలేదన్నారు. "రాష్ట్రాభివృద్ధి కోసం చంద్రబాబు రాత్రింబవళ్లు కష్టపడ్డారు. ఆయన హయాంలో పెట్టుబడులకు చాలా మంది ముందుకొచ్చారు. ఇవాళ పరిశ్రమలు రాకపోగా.. ఉన్నవి పోయాయి. కులమతాలు వేరైనా మనమంతా ఆంధ్రులం. వైకాపా పాలనలో తెదేపా కార్య కర్తలను తీవ్రంగా వేధించారు. రాక్షస పాలన నుంచి ప్రజలు విముక్తి కోరుకుంటున్నారు. ఓటు అనే ఆయుధంతో రాక్షస పాలనను అంతం చేయాలి. అందరం కలిసి ప్రజల ప్రభుత్వాన్ని తీసుకొద్దాం" అని భువనేశ్వరి పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్‌పై మమతా సంచలన ఆరోపణలు

(మొదటిపేజీ తరువాయి)

కూడా తానే పెట్టానన్నారు. ఇంత చేస్తే పశ్చిమ బెంగాల్‌లో కాంగ్రెస్ బీజేపీ కోసం పనిచేస్తోందని మండిపడ్డారు. 'రాష్ట్రంలో బీజేపీని ఓడించాలంటే కాంగ్రెస్,వామపక్షాలకు ఎవరూ ఓటు వేయకండి'అని మమత పిలుపునిచ్చారు.కాగా,లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమిలో భాగంగా తృణమూల్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీల మధ్య పశ్చిమబెంగాల్‌లో పొత్తు కుదరలేదు. సీట్ల పంపకం ఒప్పందం కుదరకపోవడం వల్లే ఒంటరిగా పోటీ చేయాల్సి వచ్చిందని తృణమూల్ ప్రకటించింది.

## ఓటేయకున్నా ఫర్వాలేదు..

**కొట్టాయం,ఏప్రిల్ 19 :** మీకు కుమారుడికి ఓటేయకపోయినా.. కనీసం అతడిని ఆశీర్వదించండని అంటూ కాంగ్రెస్ సీనియర్ నేత ఏకే ఆంటోనీని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కోరారు. ఆంటోనీ కుమారుడు అనిల్ భాజపా టికెట్‌పై లోక్‌సభ ఎన్నికల్లో పోటీ పడుతున్న సంగతి తెలిసిందే. అనిల్ గతేడాది కమలం పార్టీలో చేరారు. కేరళలోని పథనంథిట్ట నుంచి ఆయనకు టికెట్ దక్కింది. ఆ నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో రాజ్‌నాథ్ పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ..'ఏకే ఆంటోనీజీకి నేను చెప్పాలనుకునేది ఒక్కటే. మీ కుమారుడికి మీరు ఓటు వేయకపోయినా కనీసం ఆశీస్సులైనా అందించాలి. కొద్దిరోజుల క్రితం ఆయన మాటలు ఆశ్చర్యాన్ని కలిగించాయి. ఆంటోనీ ఇబ్బందిని అర్థం చేసుకోగలను. కాంగ్రెస్ ఒత్తిడి వల్ల అలా మాట్లాడి ఉండొచ్చని అన్నారు. అనిల్ భాజపాలో చేరడంపై ఇటీవల ఏకే ఆంటోనీ బహిరంగంగా స్పందించారు. తన కుమారుడు ఓడిపోవాలని, ఆయన ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి అయిన ఆంటో ఆంటోనీ విజయం సాధించాలని అన్నారు. 'కాంగ్రెస్ పార్టీ నా మతం' అని వ్యాఖ్యానించారు. ప్రస్తుత ఎన్నికలు భారత్, దాని రాజ్యాంగ పరిరక్షణకు సంబంధించినవి అయినందునే మీడియా సమావేశంలో మాట్లాడేందుకు వచ్చినట్లు వెల్లడించారు. తన తండ్రి వ్యాఖ్యలపై స్పందించిన అనిల్.. కాంగ్రెస్‌లో కాలం చెల్లిన నేతలు ఉన్నారని, తన తండ్రి పరిస్థితి చూస్తే జాలేస్తోందని వ్యాఖ్యానించారు. పథనంథిట్టలో తన విజయం ఖాయమని స్పష్టంచేశారు.

## ఎపిలో ట్రిబుల్ ఇంజన్ పాలన..

(మొదటిపేజీ తరువాయి)

బీజేపీ పార్లమెంట్ అభ్యర్థిగా దగ్గుబాటి పురందేశ్వరి నామినేషన్ దాఖలు చేశారు. పురంధేశ్వరి నివాసం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహిం చారు.ఈ ర్యాలీలో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కేంద్ర మంత్రులు వీకే సింగ్, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు, ఎన్డీయే కూటమి అభ్యర్థులు గోరంట్ల బుచ్చ య్య చౌదరి, ఆదిరెడ్డి వాసు, మద్దిపాటి వెంకటరాజు, బత్తుల బలరామకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశీ విశ్వనాథరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పురంధేశ్వరి మాట్లాడుతూ... మూడు పార్టీ లకు చెందిన కార్యకర్తలు తన నామినేషన్ ర్యాలీలో పాల్గొని సంఘీభావం తెలిపారని చెప్పారు. సమ న్వయ కమిటీలు ఏర్పాటు చేసుకుని మూడు పార్టీల క్యాడర్‌ను ఎన్నికల్లో సమన్వయం చేసుకుంటు న్నామని వివరించారు. ఏపీలో ఐదేళ్ల వైసీపీ పాలనలో విధ్వంసం సృష్టించారని మండిపడ్డారు. ఏపీలో కొత్త పరిశ్రమలు రావటం లేదని చెప్పారు. మహిళలపై దాడులు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీలకు, ఎస్సీలకు సీఎం జగన్ రెడ్డి అన్యాయం చేశారని విరుచుకు పడ్డారు. దళిత డ్రైవర్ హత్య కేసులో ప్రధాన నిందితుడైన వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబును జగన్ పక్కన కూర్చోబెట్టుకుంటు న్నారని మండి పడ్డారు. గోదావరి ప్రక్షాళన కోసం కేంద్రం రూ.57 కోట్లు మంజూరు చేసినా వైసీపీ ప్రభుత్వం ఎందుకు పనులు చేపట్టలేదని ప్రశ్నించారు. పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాన్ని నిరుప యోగంగా మార్చారని దగ్గుబాటి పురందేశ్వరి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కేసుల భయంతో హోదా తాకట్టు

(మొదటిపేజీ తరువాయి)

అడుగు కూడా ముందుకు కదల్లేదు. 2008లో వైఎస్ఆర్ శిలాఫలకం వేస్తే.. అదే ప్రాజెక్టుకు జగన్ మరో శిలాఫలకం వేశారు. ఈ ప్రభుత్వం శిలాఫలకాల ప్రభుత్వం. ప్రాజెక్టు కట్టి ఉంటే 80వేల ఎకరాలకు సాగునీరు వచ్చి ఉండేది. రైతుల కోసం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ అన్నారు.. కట్టలేదు. ధరల స్థిరీకరణ నిధి అని చెప్పి మోసం చేశారు. రైతును వైఎస్ఆర్ రాజును చేస్తే.. వైకాపా హయాంలో రైతు అప్పుల పాలయ్యారు. మూర్ఖులకు, అహంకారులకు ఓటు వేయొద్దు. మీ ఓటు వృథా కానివ్వొద్దు.. వైకాపాకి ఓటు వేస్తే డ్రైనేజీలో వేసినట్టే. కాంగ్రెస్తోనే అభివృద్ధి సాధ్యం.. హోదా ఇచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే. అధికారమిస్తే 2.25 లక్షల ఉద్యోగాలు ఇస్తాం" అని షర్మిల హామీ ఇచ్చారు..

**ఆదోనిలో బహిరంగ సభ:**

అధికారం రాక ముందు హోదా గురించి మాట్లాడిన జగన్.. ఆ తర్వాత విషయం మరచిపోయాడని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల విమర్శించారు. బీజేపీ మెడలు వంచి హోదా తెస్తాం అని చెప్పాడని గుర్తుచేశారు. సీఎం వైఎస్ జగన్ పై ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. అధికారం రాగానే కేసుల భయంతో బీజేపీకి భయపడి ఒక్కసారి కూడా హోదా గురించి మాట్లాడలేదని మండిపడ్డారు. ఒకవేళ రాష్ట్రానికి హోదా వచ్చి ఉంటే పరిస్థితి మరోలా ఉండేదని స్పష్టం చేశారు. నియోజకవర్గానికి 100 పరిశ్రమలు వచ్చేవని వివరించారు. ప్రత్యేక హోదా అనేది రాష్ట్రానికి సంజీవని అని వైఎస్ షర్మిల స్పష్టం చేశారు. కర్నూలు జిల్లా ఆదోని బహిరంగ సభలో షర్మిల మాట్లాడారు.

## పశ్చిమలో ఆడారి ఆనంద్ కుమార్‌కి పోటెత్తిన అభిమానం

- ◆ పశ్చిమ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు
- ◆ 14 వార్డుల నుంచి తరలి వచ్చిన జనం
- ◆ ఆడారి మంచి మెజార్టీతో విజయం ఖాయం
- ◆ రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి



**విశాఖపట్నం, ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక):** విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో వైసీపీ కార్యకర్తలు కదం తొక్కారు. నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ కి అభిమానం పోటెత్తింది. 14 వార్డులకు చెందిన కార్యకర్తలు, జన సందోహంతో నియోజకవర్గంలోని రహదారులు నిండి పోయాయి. శుక్రవారం పశ్చిమ నియోజ కవర్గం ఎమ్మెల్యే గా నామినేషన్ పత్రాలు దాఖలు చేయడానికి రాజ్యసభ సభ్యులు వై వీ సుబ్బారెడ్డి తో కలిసి ఆడారి ఆనంద్ కుమార్ గోపాలపట్నం నూకాంబికా ఆల యంలో అమ్మవారి ఆశీస్సులు తీసుకుని జ్ఞానాపురం జీవీఎంసీ జోనల్ కార్యాలయానికి ర్యాలీగా బయలు దేరారు. గోపాలపట్నం నుంచి ఎన్ ఏ డి, కరాస, మర్రిపాలెం, కంచరపాలెం మీదుగా, ముఖ్య నాయ కులు, ఆయా వార్డుల కార్పొరేటర్లు, కార్యకర్తలు, అభిమానుల తో కలిసి జ్ఞానాపురం జోనల్ కార్యాలయానికి చేరుకొని, ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఈ సందర్భంగా వైవి సుబ్బారెడ్డి మీడియాతో మాట్లాడుతూ, విశాఖపట్నంలో అన్ని స్థానాల్లో వైసీపీ విజయం సాధిస్తుందని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థిగా ఆడారి ఆనంద్ కుమార్ నామినేషన్ వేసినట్టు తెలిపారు. నియోజకవర్గంలో అత్యంత ప్రసిద్ధి చెందిన నూకాలమ్మ వారి ఆశీస్సులు తీసుకోవడం ఎంతో శుభకరమని అన్నారు. ఆడారి ఆనంద్ కుమార్ మంచి మెజార్టీతో గెలవాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసామన్నారు. విశాఖ పార్లమెంట్ అభ్యర్థిగా బొత్స ఝాన్సీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ ఓటమి భయంతోనే గుడికి తాళాలేశారని సుబ్బారెడ్డి మండిపడ్డారు. పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ, పశ్చిమ నియోజకవర్గంలో వైసీపీ జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో వైసీపీ కి సానుకూల పవనాలు ఉన్నాయని అన్నారు. ఆయా వార్డుల్లో ప్రచారానికి వెళ్ళినపుడు, వారి నుంచి అనూహ్య స్పందన లభిస్తోందన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో సమన్వయ కర్తగా బాధ్యతలు తీసుకున్న తరువాత ఆయా ప్రాంతాల్లో రూ 265 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. అలాగే సొంత నిధులతో అవసరమైన వారికి పెన్షన్ లు, విద్య, వైద్యానికి సంబందించిన ఆర్థిక సహాయాలు అందినట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలే తనను గెలిపించనున్నాయని తెలిపారు.

# విపక్షాల మాటలు నమ్మకండి

(మొదటిపేజీ తరువాయి)

తన మనుషుల్ని పంపితే ఏర్పాటైందన్నారు. దత్తపుత్రుడు టికె ట్లు ఇస్తే కూటమి ఏర్పడలేదని, బాబు చెప్పినట్లుగానే పనిచేస్తుందన్నారు. చంద్రబాబుకు ఎక్కడ కావాలంటే అక్కడ పవన్ పోటీ చేస్తారన్నారు. బాబు సిట్ అంటే సిట్, స్టాండ్ అంటే స్టాండ్ అన్నారు. పవన్‌కు 20 సీట్లిస్తామన్నా జీహుజూర్ అన్నాడన్నారు. ప్యాకేజీ స్టార్‌కు రాష్ట్రమంటే చులకన అని, జ్వరం వస్తే హైదరాబాద్ వెళ్లిపోయేంత చులకన అన్నారు. పవన్‌కు ఏ ప్రాంతమైనా, భార్య అయినా ప్రేమ ఉండదన్నారు. పెళ్ళిళ్లే కాదు నియోజకవర్గాలు కూడా నాలుగయ్యాయన్నారు. కూటమిలో ఉన్న వదినమ్మ (పురందేశ్వరి) బాబు చెబితే కాంగ్రెస్ లో చేరిందని, ఆ తర్వాత బీజేపీలో చేరిందని, బాబు చెప్తే సొంత తండ్రినే పొడిచేసిందన్నారు. బాబు ఏం చెప్తే అదే చేస్తుందన్నారు. బాబు ప్రలోభాలు ఏ స్థాయిలో ఉంటాయంటే బీ ఫాం కాంగ్రెస్, బీజేపీదైనా, గాజుగ్లాస్ ది అయినా యూనిఫామ్ టీడీపీదే అన్నారు. చంద్రబాబు మ్యానిఫెస్టో కూడా ఎన్నికలయ్యేదాకా రంగురంగుల స్వప్నాలు చూపిస్తుందని, ఎన్నికలయ్యాక చెత్తబుట్టలో కనిపిస్తుందన్నారు. 22 నుంచి బస్సు యాత్రతో జనంలోకి చంద్రబాబు వర్గానికీ, పేదలకూ మధ్య క్లాస్ వార్ జరుగుతోందని సీఎం వైఎస్ జగన్ తెలిపారు. పేదల వ్యతిరేక కూటమిని ఓడించేందుకు సిద్ధమా అని ప్రజలను ప్రశ్నించారు. వచ్చే ఐదేళ్లలో మీ బతుకులు మార్చే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలన్నారు. ఇవాళ జగన్



ద్వారా అందుతున్న పథకాలు ఇకపై కూడా అందాలా వద్దా అన్నది మీ ఓటు మీద ఆధారపడి ఉంటుందన్నారు. బాబుకు ఓటేస్తే పథకాలన్నీ ముగిసిపోతాయన్నారు. చంద్రబాబు మోసాల మ్యానిఫెస్టో చెబుతున్న వాస్తవం ఇదేనన్నారు. ఫ్యాన్‌కు ఓటేస్తే జగన్ మార్క్ సచివాలయాలన్నీ కొనసాగుతాయని, వాలంటీర్లు కొనసా గుతారని లేకపోతే బాబు మార్క్ కత్తిరింపులు ఉంటాయని జగన్ తెలిపారు. రెండు ఓట్లు ఫ్యాన్ మీద వేస్తే జగన్ మార్క్ పథకాలు కొనసాగుతాయని, లేకపోతే బాబు మార్క్ వివక్ష ఉంటుందన్నారు. పొరబాటున చంద్రబాబుకు ఓటేస్తే మళ్లీ ఓ చంద్రముఖి నిద్రలేస్తుందని, ఓ పశుపతి నిద్రలేస్తాడని, వదల బొమ్మాళీ అంటూ ఐదేళ్లు రక్తం తాగేందుకు మీ ఇంటికి వస్తాడన్నారు. ఫ్యాన్ కు రెండు ఓట్లేస్తేనే రైతులకు పథకాలు అందుతాయని, ఉచిత విద్యుత్ అందుతుందని జగన్ తెలిపారు. పిల్లలకు మూడో తరగతిలోనే టోఫెల్ విద్య, ఎనిమిదో తరగతిలో బైజూస్ ట్యాబ్ లు వస్తాయ న్నారు. లేదంటే ప్రభుత్వ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియం రద్దు, నాడు-నేడు రద్దు, విద్యాకానుక, గోరుముద్ద రద్దవుతాయన్నారు. ఎవరికి ఓటేస్తే మంచి జరుగుతుందో ఒకటికి పదిసార్లు ఆలోచించాలన్నారు. ఈసారి ఎన్నికలు ఎంపీలు, ఎమ్మెల్యేలను ఎన్నుకునే ఎన్నికలు మాత్రమే కాదని వచ్చే ఐదేళ్లలో మీ తలరాతల్ని మార్చేవి అన్నారు. గత ఎన్నికల్లో వివిధ కారణాలతో ఇతర పార్టీలకు ఓటు వేసిన వారు కూడా ఈసారి ఆలోచించాలని జగన్ కోరారు. గత ఎన్నికల్లో తనకు ఓటు వేయకపోయినా ఈ ఐదేళ్లలో మంచి చేశానన్నారు. మీ ఇంటికొచ్చిన విపక్షాల నేతలు అబద్ధాలు చెప్పొచ్చు కానీ మీ ఖాతాల్లో ఐదేళ్లలో జమ అయిన పథకాలు నిజమే చెప్తాయన్నారు. ఐదేళ్లలో మీకు మంచి చేశాను కాబట్టే తాను ఒంట రిగా ఓటు అడుగుతున్నానని, కానీ విపక్షాలు మోసం చేశాయి కాబట్టి కూటమిగా వస్తున్నాయన్నారు. మీ బిడ్డ ఒక్కడేనని, కానీ అటు నక్కలు, తోడేళ్లు అనేకం అన్నారు.

## దుబాయ్‌లో స్తంభించిన జనజీవనం

(మొదటిపేజీ తరువాయి)

ప్రవాహానికి కార్లు, బైకులు, వస్తువులు కొట్టుకుపోయాయి. దాదాపు నాలుగు రోజులు గడుస్తున్నా.. ఇప్పటికీ పరిస్థితులు చక్కబడలేదు. ఓ వైపు అధికారులు.. సహాయ బృందాలు పని చేస్తున్నా.. వర్షపు నీరు ఇంకా రోడ్లు, ఇళ్ల మధ్య నిలిచిపోయి ఉన్నాయి. దీంతో ప్రజలు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీస అవసరాలు తీరక అల్లాడిపోతున్నారు. ఇంట్లో నుంచి బయటకు వచ్చే పరిస్థితులు లేవంటూ పలువురు సోషల్ మీడియా వేదికగా పరిస్థితులను కళ్లకు కట్టినట్లుగా వీడియోలు పెడుతున్నారు. అంటే వర్షం ఎంతగా కురిసిందో దీని బట్టి చెప్పొచ్చు.ఏప్రిల్ 15 సోమవారం అర్థరాత్రి నుంచి మంగళవారం వరకు ఏకధాటిగా వర్షం కురిసింది. మొదట చినుకులతో నెమ్మదిగా ప్రారంభమై.. అనంతరం ఒక్కసారిగా తీవ్ర ప్రభావం చూపించింది. విపరీతంగా వర్షం కురిసింది. 1949 తర్వాత అంతటి వర్షం కురవడం మళ్లీ ఇదే కావడం విశేషం. ఇక వర్షపునీరు అపార్ట్‌మెంట్ల కింద నిలిచిపోవడంతో కార్లు వెళ్లే పరిస్థితులు లేవు. దీంతో ఉద్యోగులంతా ఇళ్లకే పరిమితమైపోయారు. మరోవైపు వర్షపునీరు బయటకు పంపేందుకు అధికారులు ప్రయ త్నిస్తున్నారు. ఇదిలా ఉంటే పలు కార్యాలయాలు, స్కూళ్లకు సెలవులు ప్రకటించాయి.ఇక భారీ వర్షానికి దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయం వర్షపునీటితో నిండిపోయింది. దీంతో ఆయా దేశాలకు చెందిన విమాన సర్వీస్‌లన్నీ నిలిచిపో యాయి. మరోవైపు అధికారులు వేగంగా పరిస్థితులను చక్కదిద్దేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు చాలా ప్రాంతాల్లో ఇప్పటికీ విద్యుత్ సరఫరా పునరుద్ధరించబడలేదు. దీంతో చీకట్లోనే ప్రజలు మగ్గుతున్నారు. విద్యుత్ అధికారులు కూడా విద్యుత్ లైన్లను సరి చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఈ ఏడాది సహజంగానే వర్షాలు కురుస్తాయని వాతా వరణ శాఖ తెలిపింది. కృత్రిమ వర్షాలతో పని ఉండదని సాధారణంగా వర్షాలు పడొచ్చని సూచించింది. ప్రస్తుతం పరిస్థి తులు చక్కబడుతున్నాయని వాతావరణ శాఖ తెలిపింది.

## ఎపికి ఒక్క పరిశ్రమ తెచ్చారా?

(మొదటిపేజీ తరువాయి)

ఇవ్వలేని పరిస్థితికి తీసుకొచ్చారని ధ్వజమెత్తారు. కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తామన్నారు.. తెచ్చారా? అని ప్రశ్నించారు. కూటమి అధికారంలోకి రాగానే.. స్థానిక సంస్థలకు ప్రాధాన్యమిస్తామని, గ్రామాల్లో సర్పంచ్‌లకే అధికారం ఉంటుందని హామీ ఇచ్చారు. కేంద్రంలో మళ్లీ వచ్చేది ఎన్డీయే ప్రభుత్వమేనని, కేంద్రం సహకారం కూడా రాష్ట్రానికి అవసరమన్నారు. 'వైకాపా పాలనలో ప్రజల ఆదాయం పెరిగిందా? విద్యపై పెట్టిన ఖర్చు ఎంత? వచ్చిన ఫలితాలేంటి? వైకాపా నేతలు దోచింది ఎంత? దాదుచుకున్నది ఎంత? రాష్ట్రంలోనే అత్యంత ధనికుడు జగన్ ఇష్టానుసారం భూములు దోచుకున్నారు. జగన్ చేసే పనులకు.. చెప్పే మాటలకు పొంతన ఉందా? రాయలసీమకు ఒక్క సాగునీటి ప్రాజెక్టు కూడా ఇవ్వలేదు. ఒక్క పరిశ్రమ తెచ్చారా? ఒక్క ఉద్యోగం ఇచ్చారా? ఆరోగ్యశ్రీ బిల్లులు చెల్లించకుండా పేదల ఆరోగ్యాలతో ఆడుకునే పరిస్థితి వచ్చిందని చంద్రబాబు మండిపడ్డారు. ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులను బంపర్ మెజారిటీతో రాష్ట్ర ప్రజలు గెలిపించబోతున్నారని చంద్రబాబు నాయుడు అన్నారు. ఎంపీటీసీని ఎంపీగా గెలిపించబోతు న్నామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ చరిత్ర మార్చే కీలక తరుణమిది. ఏపీ ప్రజల భవిష్యత్‌ను మార్చే ఎన్నికలు ఇవి. ఆలూరు అదరగొట్టింది.. కర్నూలు సై అంటూ కాలు దువ్వింది. వైసీపీని చిత్తుగా ఓడించడం కూటమికే సాధ్యం. కేంద్రంలో మళ్లీ వచ్చేది ఎన్డీఏ ప్రభుత్వమే. కేంద్ర సహకారం కూడా ఏపీకి అవసరం. సాధారణ కార్యకర్తకు ఎమ్మెల్యే సీటు ఇచ్చిన ఘనత టీడీపీదే. ఎంపీటీసీని ఎంపీగా నిలబెట్టి గెలిపించబోతున్నాం. టీడీపీ అభ్యర్థులను బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిపించాలని చంద్రబాబు అన్నారు. అధికారం ఇస్తే అన్ని రంగాలను, వ్యవస్థలను ధ్వంసం చేశారని ధ్వజమెత్తారు. అధికారం ఇస్తే బాధ్యతగా ఉండాలని, జగన్ మాత్రం అహంకారంతో విర్రవీగుతున్నారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ పాలనలో ఏపీ అప్పులకుప్పగా మారిందని, రాష్ట్రంలో ఉద్యోగులకు వేతనాలు ఇవ్వలేని దుస్థితి నెలకొందని మండిపడ్డారు. రాయలసీమకు ఒక్క ప్రాజెక్టు కూడా నిర్మించలేదని విమర్శలు గుప్పించారు.

## ముగిసిన తొలి విడత ఎన్నికల సమరం

(మొదటిపేజీ తరువాయి)

5గంటల వరకు 59.7% పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం అధికారులు వెల్లడించారు. శుక్రవారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగింది. ఓటేసేందుకు పోలింగ్ కేంద్రాలకు వచ్చి క్యూలైన్లలో ఉన్నవారికి అవకాశం కల్పించారు. తొలి విడతలో 21 రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాల్లోని 102 లోక్‌సభ స్థానాలతో పాటు అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. అండమాన్ నికోబార్దీవులు 56.87%, అరుణాచల్ ప్రదేశ్ 64.91%, అస్సాం 70.77%, బిహార్ 46.32%, బిహార్ 46.32%, ఛత్తీస్‌ఘఢ్ 63.41%, జమ్మూకశ్మీర్ 65.08%, లక్షద్వీప్ 59.02%, మధ్యప్రదేశ్ 63.25%, మహారాష్ట్ర 54.85%, మణిపూర్ 68.62%, మేఘాలయ 69.91%, మిజోరం 53.96%, నాగాలాండ్ 56.77%, పుదుచ్చేరి 72.84%, రాజస్థాన్ 50.27%, సిక్కిం 68.06%, తమిళనాడు 62.08%, త్రిపుర 79.83%, ఉత్తరప్రదేశ్ 57.54%, ఉత్తరాఖండ్ 53.56%, పశ్చిమబెంగాల్ 77.57% చొప్పున నమోదయ్యాయి. లోక్‌సభతో పాటు అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న అరుణాచల్ ప్రదేశ్లో 66.94శాతం, సిక్కింలో 67.95 శాతం చొప్పున ఓటింగ్ నమోదైంది.పశ్చిమబెంగాల్లోని కోచిహార్ లో తృణమూల్, భాజపా వర్గాల మధ్య హింస చోటుచేసుకుంది. ఇరువర్గాలు పరస్పరం ఫిర్యాదులు చేసుకు న్నాయి. మరోవైపు, ఛత్తీస్‌ఘఢ్ గ్రెనేడ్ దాడి జరగడంతో ఓ సీఆర్పీఎఫ్ జవాన్ ప్రాణాలు కోల్పోయారు. అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, అండమాన్ నికోబార్ దీవులు వంటి పలుచోట్ల ఈవీఎంలలో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో పలుచోట్ల దాదాపు గంట ఆలస్యంగా పోలింగ్ మొదలైంది. తొలి విడత ఎన్నికల్లో ఓటేసేందుకు కొత్తగా ఓటు హక్కు పొందిన యువతతో పాటు కొత్తగా పెళ్లయిన జంటలు సంప్రదాయ వస్త్రధారణతో పోలింగ్ కేంద్రానికి ఉత్సాహంగా వచ్చి ఓటేశారు. అలాగే, దివ్యాంగులు, వృద్ధులు సైతం పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించు ఏకున్నారు. తొలివిడత పోలింగ్‌కు 1.87 లక్షల పోలింగ్ కేంద్రాల్లో దాదాపు 18 లక్షల మంది పోలింగ్ సిబ్బంది విధులు నిర్వహించారు.

పలువురు నేతలు ఇప్పటికే తమ ఓటు హక్కు వినియో గించుకున్నారు. సీఎం స్టాలిన్, తమిళనాడు సౌత్‌లో తెలంగాణ మాజీ గవ ర్నర్ తమిళిసై, సేలంలో పళనిస్వామి, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి పి చిదంబరం శివగంగ పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. మాజీ ఆర్థిక మంత్రి పన్నీర్ సెల్వం, తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలైతో పాటు పలువురు ప్రముఖులు ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. సినీ రంగానికి చెందిన ప్రముఖులు కూడా ఓటు వేశారు. రజినీకాంత్, కుష్బూ, కార్తీక్, అజిత్, శివకార్తికేయన్ ఉదయాన్నే వచ్చి తమ ఓటు వేశారు.రాజస్తాన్ సీఎం భజనలాల్ శర్మ తనకు కేటాయించిన పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇక మధ్యప్రదేశ్‌లో కూడా లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ పర్వం కొనసాగుతోంది. మాజీ సీఎం కమల్‌నాథ్ ఓటు హక్కు వినియోగించుకోగా ఆయన కుమారుడు, కాంగ్రెస్ నేత నకుల్ నాథ్ చింద్వారా లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తు న్నారు. చింద్వారాలో పోలింగ్ కొనసాగుతోంది. తీవ్రమైన ఎండల నేపథ్యంలో ఉదయాన్నే వచ్చి ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు ఓటర్లు. దీంతో మధ్యాహ్నం సమయానికే మంచి పోలింగ్ శాతం నెలకొనే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు.

## ఇరాన్‌పై ప్రతీకార దాడులు..

(మొదటిపేజీ తరువాయి)

వెలువడిన కాసేపటికే సదరు అధికారి ఈ విధంగా స్పందించారు. తమ దేశంపై పరిమిత స్థాయిలో దాడికి దిగినా.. పరిణామాలు తీవ్రంగానే ఉంటాయని ఇజ్రాయెల్‌ను ఇరాన్ ప్రధాని ఇబ్రహీం రైసీ హెచ్చరించిన రోజు వ్యవధిలో ఈ పరిణామాలు చోటు చేసుకున్నాయి. తాము మరింత భారీ దాడులకు దిగితే ఇజ్రాయెల్ మిగలదని ఆయన తేల్చి చెప్పారు. ఇరాన్‌లో అణు కార్యక్రమాలకు కేంద్రంగా ఉన్న ఇస్ఫహాన్ నగరంలో శుక్రవారం ఉదయం భారీ పేలుడు శబ్దాలు వినిపించినట్లు స్థానికులు తెలిపారు. అవి ఏంటనేది ఇంకా అక్కడి ప్రభుత్వం అధికారికంగా వెల్లడించలేదు. కానీ, ముందు జాగ్రత్తగా దేశవ్యాప్తంగా గగనతలాన్ని మూసివేసింది. వాణిజ్య, పౌర విమానాలకు అనుమతులను రద్దు చేసింది. మరికొన్నింటిని ప్రత్యామ్నాయ మార్గాలకు మళ్లించారు. ఆ నగరంలో అతిపెద్ద సైనిక శిబిరంతో పాటు పలు అణు కేంద్రాలు ఉన్నాయి. మరోవైపు ఇరాన్ తమ గగనతల రక్షణ వ్యవస్థను యాక్టివేట్ చేసినట్లు అక్కడి అధికారిక మీడియా ఐఆర్ఎన్ఏ వెల్లడించింది. అలాగే ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను సైతం సిద్ధం చేసింది. గుర్తు తెలియని మినీ డ్రోన్లను ధ్వంసం చేయడానికి ఈ చర్య తీసుకొన్నట్లు ఓ ప్రభుత్వ అధికారిని ఉటంకిస్తూ ఇరాన్ మీడియా ఐఆర్ఐబీ వెల్లడించింది. సిరియాలోని తమ రాయబార కార్యాలయంపై ఇటీవల జరిగిన గగనతల దాడి ఇజ్రాయెల్ పనేనని ఇరాన్ భావి స్తోంది. ఆ దాడిలో ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ దళానికి చెందిన ఏడుగురు సైనికాధికారులు మృతి చెందారు. దానికి ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరించిన ఇరాన్.. శనివారం ఏకంగా 170 డ్రోన్లు, 30కి పైగా క్రూజ్, 120కి పైగా బాలిస్టిక్ క్షిపణులతో విరుచుకుపడింది. 'ఆపరేషన్ ట్రూ ప్రామిస్' పేరుతో విడతల వారీగా డ్రోన్లను ప్రయోగించింది. తర్వాత సైనిక స్థావరాలే లక్ష్యంగా క్రూజ్, బాలిస్టిక్ క్షిపణులతో దాడి చేసింది. దీంతో అప్రమత్తమైన ఇజ్రాయెల్.. ఇరాక్ గగనతలం మీదుగా వస్తున్న డ్రోన్లను బహుళ అంచెల రక్షణ వ్యవస్థతో కూల్చివేసింది. క్రూజ్ క్షిపణులనూ విజ యవంతంగా అడ్డుకుంది. 'ఆపరేషన్ ట్రూ ప్రామిస్'లో ఇరాన్‌తో పాటు.. ఆ దేశానికి మద్దతిస్తున్న లెబనాన్, సిరియా, ఇరాక్‌లోని మిలిటెంట్ సంస్థలూ పాల్గొన్నాయి. ఇజ్రాయెల్‌పై డ్రోన్లు, రాకెట్ల వర్షం కురిపించాయి. వాటన్నిటినీ అమెరికా సహకారంతో టెల్ అవీవ్ సమర్థంగా తిప్పికొట్టింది. అప్పటి నుంచి ఇరాన్‌పై ప్రతీకారం తప్పదని ఇజ్రాయెల్ హెచ్చరిస్తూ వచ్చింది. అమెరికా సహా ప్రపంచ దేశాలు సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేసిన ప్పటికీ.. టెల్ అవీవ్ మాత్రం తన ప్రణాళికలను అమలు చేసింది!

## ప్రజలు కాంగ్రెస్‌ని తిరస్కరించారు

(మొదటిపేజీ తరువాయి)

పలు వ్యాఖ్యలు చేశారు. గత ఎలక్షన్లలో ప్రజలు వారిని తిరస్కరించినా.. వారు మళ్లీ తమకు ఓటు వేయా లంటూ ప్రజల ముందుకు వస్తున్నారంటూ ఆయన అన్నారు. యూపీలోని అమ్రోహాలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతిపక్షాలు బీజేపీపై దాడి చేసి.. బంధుప్రీతి, అవినీతి, బుజ్జగింపుల బుట్టను మోస్తున్నాయని మోదీ ఆరోపించారు. ప్రజలు తమ పార్టీవైపే ఉన్నారంటూ ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అయోధ్య రామమందిర ప్రాణప్రతిష్ఠ ఆహ్వానాన్ని తిరస్కరించినందుకు సమాద్ వాదీ పార్టీ, కాంగ్రెస్ పై మోదీ విమర్శలు గుప్పించారు. ఇటీవల రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్ ప్రెస్ కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి, పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ కేవలం 150 సీట్లు మాత్రమే గెలుచుకుంటుందని వారు అన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ స్ట్రాంగ్ అయ్యిందని, అదేవిధంగా తమతో కలిసి పోటీ చేస్తున్న పార్టీలు కూడా ఆయా రాష్ట్రాల్లో బలంగా ఉన్నాయన్నారు. ఖచ్చితంగా అత్యధికంగా సీట్లు గెలుచుకుంటామని ఆయన అన్నారు. అయితే, యూపీలో మొత్తం 63 స్థానాల్లో సమాజ్ వాదీ పార్టీ తమ అభ్యర్థులను బరిలోకి దింపింది. ఇటు కాంగ్రెస్ పార్టీ 17 మంది అభ్యర్థులను బరిలోకి దింపింది. అయితే, గత పార్లమెంటు ఎలక్షన్లలో కూడా సమాద్ వాదీ పార్టీ, కాంగ్రెస్ కలిసి పోటీ చేశాయి. అయితే, ఎక్కువ సీట్లు సాధించలేకపోయాయి. ప్రస్తుత యూపీ సీఎం యోగి ఆధిత్య నాథ్ కూడా ఎంపీగా పోటీ చేసి గెలిచారు. ఆ తరువాత అసెంబ్లీ ఎలక్షన్స్ అనంతరం ఆయనను ముఖ్యమంత్రిగా బీజేపీ ఎంపిక చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో ఇద్దరు యువరాజుల జంట సంచరిస్తోందని, తమ సినిమా షూటింగ్ జరుగుతోందని ప్రధాని మోడీ అన్నారు.

## జగన్‌పై చర్యలు తీసుకోండి

**అమరావతి,ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక):** ఏప్రిల్ 16న భీమవరంలో సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలపై జనసేన పార్టీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. సీఎం వ్యాఖ్యలు కోడ్ ఉల్లంఘన కిందకు వస్తాయని పేర్కొంది. "మోడల్ కోడ్ విరుద్ధంగా పవన్ కల్యాణ్ వ్యక్తిగత జీవితం గురించి జగన్ మాట్లాడారు. రాష్ట్రంలో మహిళల్ని కించపరిచేలా రోడ్ షోలో ప్రసంగించారు. సానుభూతితో ఎన్నికల్లో గెలిచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు" అని జనసేన ప్రధాన కార్యదర్శి టి.శివశంకం రావు.. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి కలిసి ఫిర్యాదు చేశారు.

**పోలీసుల వైఖరిపై తెదేపా ఫిర్యాదు..**

ఎన్నికల్లో పోలీసు అధికారుల పక్షపాత వైఖరిపై తెదేపా మరోమారు సీఈవో మీనాకు ఫిర్యాదు చేసింది. "మాచర్లలో తెదేపా నేతలపై దాడి జరిగిన సమయంలో సీఐ భక్తవత్సలరెడ్డి అక్కడే ఉన్నారు.

## తిరుమలలో అగ్నిప్రమాదం

(మొదటిపేజీ తరువాయి)

పాప వినాశనం మార్గంలో పార్వేటి మండపానికి కూతవేటు దూరంలోని అటవీ ప్రాంతంలో కార్చిచ్చు రేగింది. దీంతో మంటలు భారీ ఎత్తున ఎగిసి పడ్డాయి. వెంటనే గుర్తించిన టీటీడీ ఫారెస్ట్,వైల్డ్ లైఫ్ అధికారులు అప్రమత్తమై మంటలను అదుపు చేసే ప్రయత్నం చేస్తున్నారు. అటు పోలీసులు కూడా ఫైరింజన్లతో ఘటనా స్థలానికి చేరుకొని మంటల్ని అదుపు చేసే పనిలో పడ్డారు. ఈ ప్రాంతంలో టీటీడీ శ్రీవారి కోసం శ్రీగంధం చెట్లను ఏర్పాటు చేసి పెంచుతుంది. ఘట నా స్థలంలో రెండు ఫైర్ ఇంజన్లు రెండు వాటర్ ట్యాంకులతో అధికారులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. అయితే ఈ ప్రమాదం ఎలా జరిగిందనేది ఇంత వరకు ఎవరికి సమాచారం లేదు. టీటీడీ అధికారులు వేసవి దృష్ట్యా చర్యలు తీసుకున్నారు. అటవీ ప్రాంతంలో మంటలు వ్యాపించకుండా మట్టిరోడ్లు, మధ్యలో ఎండిన చెట్లు ఏమైనా ఉన్నా కూడా వాటిని కూడా తొలగించారు. అయినప్పటికీ ప్రమాదం జరగడంతో టీటీడీ అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ మంటలకు సంబంధించిన వీడియోను ఓ నెటిజన్ సోషల్ మీడియాలో పంచుకున్నారు. శేషాచలం అడవుల్లో మంటలు కనిపించిన దృశ్యాలను ఆ వీడియోలో చూడొచ్చు. ఈ వీడియోలోని విజువల్స్ ప్రకారం గత రాత్రి నుంచే శేషాచలం అడవుల్లో మంటలు చెలరేగినట్టు తెలుస్తోంది.

# గుంటూరు పశ్చిమలో టీడీపీకి భారీ షాక్




**గుంటూరు : ఏప్రిల్ 19( ఆంధ్రపత్రిక ):** గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి గట్టి షాక్ తగిలింది. ఇది పెద్ద ఎదురుదెబ్బే. ఆ పార్టీకి చెందిన పలువురు కీలక నేతలు శుక్రవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని ఆధ్వర్యంలో, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సమక్షంలోమాజీ కార్పొరేటర్ ఎస్. కె. సైదా గుంటూరు నగర మాజీ మేయర్ అభ్యర్థి కూడా .మొండి బండ సంఘం జిల్లా అధ్యక్షుడు పి.కృష్ణ టీడీపీ గుంటూరు జిల్లా ఉపాధ్యక్షుడు మేకల మాధవయాదవ్ మరియు ఇతర నేతలు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వీరిని ఆప్యాయంగా పలుకరించి , కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కాకినాడ జిల్లా రాజానగరం నియోజకవర్గం ఎస్.టి.రాజాపురం నైట్ స్టే పాయింట్ వద్ద ఈ చేరికలు.

బస్సు యాత్ర సందర్భంగా కలిసిన నేతలు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఒక ఆదర్శవంతమైన పాలన అందిస్తూ ప్రజల గడప వద్దకే ప్రజా పాలన అందించి ముఖ్యంగా సంక్షేమ పాలన ద్వారా బడుగు బలహీన వర్గాల అభివృద్ధి అభ్యున్నత దినంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ ముందుకు సాగుతుందని రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు వైఎస్ఆర్సిపి పార్టీతో కలిసి పని చేసేందుకు తమ సిద్ధంగా ఉన్నట్లు తెలియజేశారు.

## ఆమంచికి మద్దతు పలికిన పందిళ్ళపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాసరావు



**వేటపాలెం, ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక):** చీరాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆమంచి కృష్ణమోహన్ కు మండలంలోని పం దిళ్ళపల్లి పంచాయతీ మాజీ సర్పంచ్, టిడిపి నాయకులు గౌరబత్తుని శ్రీనివాసరావు మద్దతు తెలియజేయడం జరి గింది. శుక్రవారం ఆమంచి కృష్ణమోహన్ మాజీ సర్పంచ్ ఇంటి వద్ద కలిసి రాబోయే ఎన్నికల్లో తనకు మద్దతుగా నిలిచి చీరాల నియోజక వర్గ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. సుదీర్ఘ చర్చల అనంతరం సానుకూలంగా స్పందించిన మాజీ సర్పంచ్ శ్రీనివాసరావు త్వరలో జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆమంచి కృష్ణమోహన్ గెలుపు కోసం పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని, తమ ప్రాంత అభివృద్ధి, చేనేత సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని, తన వర్గంలోని ఓటర్లందరి చేత హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని తెలిపారు. కార్యక్రమంలో బండ్ల బాబు, ఏరాసు అరుణ్ బాబు, కోలుకుల వెంకటేష్, దేవన సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి 3, ఎమ్మెల్యేకు 3 నామినేషన్లు



**బాపట్ల ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక):**సార్వత్రిక ఎన్నికల సందర్భంగా శుక్రవారం బాపట్ల పార్లమెంట్ స్థానానికి మూడు నామినేషన్లు దాఖలు అయినట్లు జిల్లా ఎన్నికల అధికారి పి రంజిత్ భాష ఒక ప్రకటనలో తెలిపారు.బి ఎస్ పి అభ్యర్థిగా డొక్కా జగన్ మోహనరావు, టిడిపి అభ్యర్థిగా తెన్నేటి కృష్ణ ప్రసాద్, వైసిపి పార్లమెంట్ అభ్యర్థిగా నందిగం సురేష్ బాబు నామినేషన్ లు వేశారు. నామినేషన్ పత్రాలను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రంజిత్ భాష కు అందించారు. అలాగే అసెంబ్లీ బాపట్ల తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నరేంద్ర వర్మ రాజు తరుపున ఆయన సతీమణి హరి కుమారి, వైసీపీ తరపున కోనా రఘుపతి, ఆయన సతీమణి కోన రమాదేవి నామినేషన్లు దాఖలు చేశారు. సందర్భంగా పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. ఆయా కార్యాలయాల వద్ద బ్యారికెడ్లు ఏర్పాటు చేసి, ఎన్నికల నిబంధనలు అమలు పరిచారు.

## నిరాడంబరంగా కావ్య క్రిష్ణారెడ్డి నామినేషన్



**కావలి,ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక):**నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం లో శుక్రవారం 12:20 నిమిషాలకు ఎన్నికల అధికారి శీనా నాయక్ కు కావలి టిడిపి అభ్యర్థి దాగుమాటి వెంకట కృష్ణా రెడ్డి (కావ్య కృష్ణారెడ్డి )నామినేషన్ పత్రాలు అందజేశారు.నిరాడంబరంగా కావ్య క్రిష్ణారెడ్డి నామి నేషన్ చేసారు.కావ్యకు మద్దతుగా బీద రవిచంద్ర, మాలేపాటి సుబ్బానాయుడు, వంటేరు వేణుగోపాల్ రెడ్డి, అలహరి సుధాకర్, సీవీసి సత్యం, తదితర నాయకులు వెంటవచ్చారు సేవ చేయడానికి వచ్చాను.. అర్భాటాలకు కాదాని కావ్య తెలియజేసారు.ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు.

## కోన ఆస్తుల విలువ రూ.24.20 కోట్లు



**బాపట్ల ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక):** బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గ వైకాపా అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే కోన రఘుపతి తన కుటుంబ ఆస్తుల విలువను రూ.24.20 కోట్లుగా ఎన్నికల నామినేషన్ అఫిడవిట్ లో చూపించారు.రఘుపతి పేరుతో రూ.10.63 కోట్ల ఆస్తులు సతీమణి రమాదేవికి రూ.13.56 కోట్ల ఆస్తులు ఉన్నాయని ఎలాంటి నేరచరిత్ర లేదని పేర్కొన్నారు.తన పేరిట ఓ ఆయిల్ ట్యాంకర్, రెండు కార్లు, సతీమణి రమాదేవి పేరుతో ఓ కారు ఉన్నట్లు తెలిపారు. వ్యవసాయ భూములు లేవని పేర్కొన్నారు. ఇద్దరికీ కలిపి బ్యాంకుల్లో రూ.1.41 కోట్ల రుణాలు ఉన్నాయి.

## పొన్నూరులో ధూళిపాళ్ల ఎన్నికల ప్రచారం



**పొన్నూరు ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక) :** ఎన్నికల ప్రచారంలో భాగంగా పొన్నూరు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ శుక్రవారం 1, 31 వ వార్డుల్లో పర్యటించారు. తెలుగుదేశం-జనసేన-బిజెపి ప్రకటించిన బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ, సూపర్ 6 లోని సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి వెళ్లి వివరించారు. కరపత్రాలు పంచుతూ తన గెలుపు కోసం సహకారం అందించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం-జనసేన-బిజెపి పార్టీల మహిళలు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజలకు మీలాంటి నాయకుడే కావాలి

### బొమ్మిడాల కృష్ణమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన పెమ్మసాని



**గుంటూరు : ఏప్రిల్ 19 ( ఆంధ్రపత్రిక ):** ప్రజలు మీలాంటి నాయకుడినే కోరు కుం టున్నారు. ముక్కుసూటిగా మాట్లాడే నాయకత్వం భరోసా ఇవ్వగలదు.' అని ప్రముఖ పారిశ్రామిక వేత్త బొమ్మిడాల కృష్ణ మూర్తి చెప్పారు. గుం టూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమసాని చంద్ర శేఖర్ రింగ్రోడ్డు వద్ద గల బొమ్మిడాల కృష్ణ మూర్తి నివాసానికి శుక్రవారం వెళ్లి కలిశారు. కృష్ణమూర్తికి శాలువా కప్పి గౌరవించిన అనంతరం పెమ్మసాని మాట్లాడుతూ సామాజిక స్పృహ కలిగిన వ్యక్తులకు ఏటా 'స్ఫూర్తి' అవార్డుతో సత్కరిస్తున్న విధి విధానాలను అడిగి తెలుసుకున్నారు.

అలాగే గుంటూరులోని స్థానిక సమస్యలపై పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా ఉన్న వంతెనలు, డ్రైనేజీ ఇతర విషయాలపై ఇద్దరు కాసేపు మాట్లా డుకున్నారు. అనంతరం రైతాంగ సమస్యలపై చర్చించుకుంటూ కౌ లు రైతుల సమస్యలపై దృష్టి పెట్టాలని పెమ్మసానిని కృష్ణమూర్తి కో రారు. ప్రజా సమస్యలపై సునిశిత దృష్టి గల పెమ్మసాని వంటి నాయకులు ప్రస్తుత రాజకీయాలకు ఎంతో అవసరమని ఆయన తెలిపారు.

## శ్రీకాళహస్తిలో జోరుగా టీడీపీ ప్రచారం

### గజమాలలని క్రెన్ సహాయంతో వేసిన కార్యకర్తలు




**శ్రీకాళహస్తి , ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక):** శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలోని, శ్రీకాళహస్తి పట్టణం లోని 14,31,32వ వార్డులో టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఎన్నికల ప్రచారం శుక్రవారం నిర్వహి ంచారు. రాష్ట్రంలో ప్రజలందరూ ఒక స్థిర నిర్ణయంతో ఉన్నారనీ వై.ఎస్. ఆర్. కాంగ్రెస్ పార్టీని ఇంటికి పంపించాలని బొజ్జల సుధీర్ రెడ్డి అన్నారు. తెలుదేశం పార్టీ, జనసేన పార్టీ, బీజేపీ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని అన్నారు.గత ఐదేళ్లుగా ఇబ్బందుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తులో అగ్రగామిగా అభివృద్ధి చెందాలంటే అనుభవజ్ఞుడైన చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్న భావన ప్రజల్లో ఉందన్నారు. వైసిపి నాయకుల బెదిరింపులకు వాలంటీర్లు భయ పడి రాజీనామాలు చేయొద్దని ,ప్రజలకు సేవచేసే వాలంటీర్లు ను ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించం అన్నారు. వాలంటీర్లును యధా విధిగా చంద్రబాబు కొనసాగిస్తారని వారికి రెట్టింపు జీతా లు పెంచుతామని చంద్ర బాబు హామీ ఇచ్చారు తెలిపారు. మీకు ఏ సమస్య వచ్చినా, కష్టం వచ్చినా తాము అండగా ఉంటామని ఎన్డీఏ కూటమి నుంచి తెలుగుదేశం పార్టీ తరపున శ్రీకాళహస్తి నియోజ కవర్గ ఎమ్మెల్యే గా పోటీ చేస్తున్న నన్ను సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించండని కోరారు .ఈ కార్యక్రమం లో ఎస్సీవీ నాయుడు,పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, క్లస్టర్ కంట రమేష్, ఎస్ సి వి దిలీప్, సత్రవాడ ప్రవీణ్, కాసారం రమేష్,కిట్టు, గుర్రప్ప శెట్టి,పోలూరు శ్రీనివాసులు రెడ్డి, యస్వంత్,వికీ, నారాయణ, ప్రతాప్,ప్రసాద్ నాయుడు, జయప్రకాశ్, మల్లీశ్వరి,శివ కుమార్ రెడ్డి,విజయ్,బాబు రెడ్డి, లెన్నిన్ బాబు,జయ నాయుడు, మునికృష్ణ ఆచారి,డాబా హరి, ప్రకాష్ నాయుడు,రకేష్, షఫీ, యస్వంత్, మునిరాజా యాదవ్, రేవంత్, నారాయణ యాదవ్, జగనధం నాయుడు, లక్కామనేని మధు, బీజేపీ కంద్రిగ ఉమ,అమర్నాథ్, ఉమ సింగ్,జనసేన చక్రధర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నరు.

## శ్రీకాళహస్తి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా బియ్యపు మధుసూదన్ రెడ్డి నామినేషన్ దాఖలు



**శ్రీకాళహస్తి ,ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక):** శ్రీకాళహస్తి నియోజక వర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా బియ్యపు మధుసూదన్ రెడ్డి శని వారం నామినేషన్ దాఖలు చేయనున్నారు.దేవుని దయతో ముఖ్యమంత్రి వర్యులు వై.యస్.జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో ,శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదాలతో శనివారం ఉదయం 09:00 గ.లకు శ్రీరామ నగర్ కాలనీ, విజయ గణపతి స్వామి వారి ఆలయం నుండి ర్యాలీగా వెళ్లి 2024 సార్వత్రిక ఎన్నికలకు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయ నున్నారు.కావున శ్రీకాళహస్తి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ విచ్చేసి నామినే షన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయవల సిందిగా కోరారు. శ్రీరామ్ నగర్ కాలనీ(విజయ గణపతి స్వామి గుడి) అగ్రహారం కూడలి పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్ రామసేతు వంతెన(బ్రిడ్జ్) , బియ్యపు కృష్ణారెడ్డి మండపం పెండ్లి మండపం, బేరివారి మండపం, గాలిగో పురం జలవినాయక స్వామి కూడలి పొన్నాల మ్మ గుడి వరకు జరుగును .అనంతరం ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ కార్యక్రమానికి ప్రతి ఒక్క పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రావాలని కోరారు.

## 23న అంబటి నామినేషన్



**పొన్నూరు, ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక):** పొన్నూరు అసెంబ్లీ వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా ఈ నెల నామినేషన్ వేస్తున్నట్లు అంబటి మురళి కృష్ణ తెలిపారు. శుక్రవారం పొన్నూరు పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పెదకాకాని గ్రామం నుంచి పూజా కార్యక్రమాలు పూర్తి చేసుకొని,అక్కడి నుండి ర్యాలీగా బయలుదేరి పొన్నూరు మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేస్తున్నట్లు ఆయన వెల్లడి చేసారు. పార్లమెంట్ అభ్యర్థి కిలారి రోశయ్య కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో బాపట్ల అసెంబ్లీ పరిశీలకురాలు డాక్టర్ ఎన్. రూత్ రాణి, షేక్.నాజర్, వడ్రాణం ప్రసాదరావు, అంబటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కొల్లిపరను మింగేస్తున్న ఇసుక మాఫియా

### -వ్యవసాయాన్ని, నీటిపారుదలను పట్టించుకోని ప్రభుత్వం -కొల్లిపర మండల పర్యటనలో పెమ్మసాని




**గుంటూరు, ఏప్రిల్ 19 ( ఆంధ్రపత్రిక ):** ఎన్నికల ప్రచారంలో భాగంగా గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కొల్లిపర మండల కేంద్రంలో గురువారం పర్యటించారు. ఈ పర్యటనలో మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, నియోజకవర్గ అసెంబ్లీ కూటమి అభ్యర్థి నాదెండ్ల మనోహర్ కూడా పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా కొల్లిపర శివారు ప్రాం తం నుంచి ప్రారంభమైన ప్రచార యాత్ర అంగరంగ వైభవంగా ముందుకు సాగింది. వీధి వీధినా కొనసాగిన ప్రచార రథానికి స్థానికులు అడుగడుగునా పూల వర్షం కురిపించారు. మహిళలు హారతులు పట్టి నాయకులకు స్వాగతం పలుకగా, అభిమానులు, కార్యకర్తలు పలు కూడళ్ల వద్ద గజమా లలు వేసి ఆహ్వానించారు. పెమ్మసాన్ని చంద్రశేఖర్ పట్టిసీమను నిర్వహి ంచే సామర్థ్యం కూడా ఈ ప్రభుత్వానికి లేదు. కేంద్ర ప్రభుత్వం సహాయం అందించే డ్రిప్ ఇరిగేషన్ ఈ ప్రాంతంలోను అందుబాటులో ఉంది. అయితే డ్రిప్ ఇరిగేషన్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ వాటాను ఈ ప్రభుత్వం అందిం చలేకపోవడంతో ఆ పథకం కూడా మూలన పడిరది. ఇసుక మాఫియా జరుగుతుందని ఫిర్యాదులు చేస్తే అలాంటివి ఏమీ జరగడంలేదని మాయ మాటలు చెప్పి ఈ నాయకులు తప్పించుకున్నారు. ఇసుక మాఫియా తవ్విన గోతుల వల్ల కొల్లిపర పరిసర ప్రాంతాల్లోని 38 మంది గడిచిన ఐదేళ్లలో ప్రాణాలు వదిలారు. అటు ప్రకృతి పరంగా ఇటు ప్రాణాల పరంగా భారీ నష్టం జరుగుతున్నా ఈ ప్రభుత్వానికి పట్టడం లేదు. మన ప్రాంతంలో ఇసు క, మైనింగ్, గ్రావెల్ అన్నీ పక్క రాష్ట్రాలకు తరలిపోతున్నాయి. ఈ అవినీతి సొమ్మంతా నాయకులే తింటున్నారా? లేదా పెద్ద తలలకు అందిస్తున్నారా? ప్రజా ధనాన్ని కొందరు అధికారులు, నాయకులు ఇలా దోచుకుంటూ ఉంటే ప్రశ్నించడానికి ఓ పవన్ కళ్యాణ్, ఒక పెమ్మసాని రాకూడదా? అని ప్రశ్నిస్తున్నాను. రాజధాని కోసం 33 వేల ఎకరాలను అందించగా, అందులో 20వేల ఎకరాలను ఒక ఎకరం మాత్రమే ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతులు అందించారు.

కానీ ఆ భూములన్నీ కేవలం ఒక సామాజిక వర్గమానికి మాత్రమే చెందినవంటూ ఈ ప్రభుత్వం నెపం మోపింది. ఒక వ్యక్తి పై కక్షతో వేలాది, లక్షలాది మంది ప్రజలకు చెందాల్సిన భూములను, ఆస్తులను, భవనాలను నిర్వీర్యం చేసింది. రాష్ట్రానికి రాజధాని అమరావతికి ఇంత ద్రోహం చేసిన నాయకులను ఇంకా నమ్మాలా! వద్దా! అని ప్రజలే నిర్ణయిం చుకోవాలి దనాదెండ్ల మనోహర్లి. రోడ్లు, సంక్షేమ పథకాలు, రైతుల కు కావలసిన అవసరాలు తీర్చడంలో పూర్తి సహకారం అందిస్తాం. రాష్ట్ర పాలన చేతకాక జగన్ అడ్డదారుల్లో ముందుకు సాగారు. ప్రశ్నించిన టిడిపి, జనసేన, బిజెపి నాయకులను వేధించారు. అరెస్టులు చేసి హింసాత్మక ఘటనలకు తెర తీశారు. ఇన్నాళ్లు కార్యకర్తలంతా పోరాటం చేశారు, ఇంకొక్క నెల గట్టిగా ప్రయత్నిస్తే ఈ రాక్షస పాలనకు చరమ గీతం పాడేయవచ్చు అన్నారు .ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఇల్లు పేరు చెప్పి, పథకాల పేరు చెప్పి ప్రజలను మోసగించి దోచుకున్న ఈ జగన్ ప్రభుత్వాన్ని మీ ఓటు హక్కుతో తరిమికొట్టండి. టిడిపి, జనసేన, బిజెపి కూటమి బలపరిచిన గుంటూరు ఎంపీ అభ్యర్థి పెమసాని చంద్రశేఖర్, అసెంబ్లీ అభ్యర్థి నాదెండ్ల మనోహర్లకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి విజయం చేకూర్చాలని కోరుతున్నాను.

## లాడ్జిలను పరిశీలించిన కంభం సీఐ రామకోటయ్య

### బేస్తవారిపేట ఎస్సై బి నరసింహారావు



**బేస్తవారిపేట ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక):** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో, నేర నియంత్రణ చర్యలు, అసాంఘిక కార్యకలాపాలు అరికట్టేందుకు పటిష్టమైన చర్యలలో భాగంగా ప్రకాశం జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ ఆదేశాల మేరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకోటయ్య ,బేస్తవారిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని లాడ్జిలను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.ఎన్నికలు నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జిల్లాలోని లాడ్జీల్లో పోలీసులు ప్రతీ గదిని క్షుణ్ణంగా తనిఖీ చేసి, రాత్రి వేళల్లో లాడ్జిలులో బస చేసిన వ్యక్తుల వివారాలను పరిశీలించి, కొత్త వ్యక్తులను ప్రశ్నిస్తూ వివరాలపై ఆరా తీశారు. అదేవిధంగా రాత్రి వేళలో బస చేసిన ప్రయాణికులను తనిఖీ చేసి అను మానిత వ్యక్తుల వివరాలు సేకరించి నేర నియంత్రణకు జిల్లా పోలీసులు పటిష్ట చర్యలు తీసుకుం టున్నారు. బేస్తవారిపేట సబ్ ఇన్స్పెక్టర్ బి నరసింహారావు మాట్లాడుతూ లాడ్జీలలో బస చేసే వ్యక్తుల నుంచి ఆధార్ కార్డులు, ఇతర వివరాల కోసం సరైన రిజిస్టర్ నిర్వహించాలని నిర్వహకులకు సూచిం చారు. చట్ట విరుద్ధంగా ఎవరికీ గదులు ఇవ్వరాదని, లాడ్జి పరిసరాలు స్పష్టంగా కన్పించేలా తప్పని సరిగా సి.సి.కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. అనుమానాస్పద వ్యక్తులు లాడ్జిల్లో బస చేసిన సమయంలో పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. లాడ్జిల్లో ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు తావిచ్చినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# ఈ ఎన్నికలు అభివృద్ధి- అరాచకం మధ్య పోరాటం

### బొల్లాపల్లి మండలం గరికపాడు వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు

### జీవీ, మక్కెన, లావు రత్తయ్య, రాణి రుద్రమదేవి సమక్షంలో 40 కుటుంబాలు చేరిక



**వినుకొండ,ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక) :** రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు అభివృద్ధి – అరాచకం మధ్య పోరాటం అన్నారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వినుకొండ కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులు. ఎటువైపు నిలబ డాలో ప్రజలు వివేకంతో ఆలోచించాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. నవ్యాంధ్రప్రదేశ్ పదేళ్ల ప్రయా ణంలో తెలుగుదేశం – వైకాపా పాలన, ఈ రెండు ప్రభుత్వాల హయంలో రాష్ట్ర అభివృద్ధి, ప్రాజెక్టులు, జీవనస్థితిగతులు, ధరలు వంటి అన్ని విషయాలు పరిగణలోకి తీసుకుని ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. శుక్రవారం స్థానిక బొల్లాపల్లి మండలం గరికపాడు వైసీపీ నుంచి తెలుగుదేశంలోకి పెద్దఎత్తున చేరికలు జరిగాయి. 40 కుటుంబాలు ఆ పార్టీకి వీడ్కోలు పలికి తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నాయి. వినుకొండలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వారందరి కీ జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో పాటు లావు రత్తయ్య, రాణి రుద్రమదేవి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన జీవీ వైసీపీ ప్రభుత్వం ప్రజలను , వారి అవసరాల్ని కనీసం పట్టించుకోక పోవడం వల్లనే అయిదేళ్లలో రాష్ట్రంలో 40 ఏళ్లు వెనక్కి వెళ్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. వినుకొండ నియోజకవర్గాన్నే తీసుకుంటే ఇక్కడ అత్యంత వెనకబడిన బొల్లాపల్లి వైకాపా పాలన, ఎమ్మెల్యే బొల్లా నిరాదరణ వల్ల ఎంతో నష్టపోయిందన్నారు. ఇక్కడి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, సుగాలీలకు బొల్లా ఒక్క ఇల్లు గానీ మరుగుదొడ్డి గానీ ఇవ్వలేదన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు ఇవ్వకపోవడంతో పేద విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రాయితీ రుణాలు ఇవ్వకపోవడం ఈ ప్రభుత్వ వైఫల్యం కాదా అని ప్రశ్నించారు. అనంతరం మాట్లాడిన విజ్ఞాన్ విద్యా సంస్థల అధినేత లావు రత్తయ్య మంచి వ్యక్తులు, అందరికీ అందుబాటులో ఉండే జీవీ ఆంజనేయులు, శ్రీకృష్ణదేవరాయలును ఆదరించాలని కోరారు. చిన్న కష్టమొచ్చినా, పెద్ద కష్టమొచ్చినా ప్రతిఒక్కరికీ అందుబాటులో ఉండి అండగా, రక్షణగా ఉంటారని పేర్కొన్నారు. ముస్లింలకు కూడా రక్షణగా నిలబడతారని జీవీ సమక్షంలో తనమాటగా చెబుతున్నా అన్నారు.

మంచిని, ధర్మాన్ని, న్యాయాన్ని ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. పురాణాలు, భగవద్గీత, బైబిల్ కూడా అదే చెబుతోం దన్నారు. ఏ మత గ్రంథమైనా ధర్మం దగ్గరే ఆగిపోతుందని వ్యాఖ్యానించారు. ధర్మాన్ని రక్షించండి, మంచివాళ్లను ప్రోత్సహించండి, మంచి వాళ్లతో నడవాలని, మంచి వాళ్లతో స్నేహం చేస్తే ప్రజలకు, వారి బిడ్డలకు చాలామంచిదని అభిప్రాయపడ్డారు లావు రత్తయ్య. తర్వాత మాట్లాడిన విజ్ఞాన్ విద్యా సంస్థల వైస్ ఛైర్‌పర్సన్ రాణి రుద్రమదేవి తెలుగుదేశం పార్టీపై నమ్మకంతో చేరిన అందరికీ అభినందనలు తెలిపారు.
ఎంపీగా శ్రీకృష్ణదేవరాయలు చేసిన పనులు అందరికీ సుపరి చితమేనని చెప్పారు. వరికపూడిశెల ప్రాజెక్టుకు కేంద్రం నుంచి అనుమతులు, నిధులు తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఆ ప్రాజెక్టును పూర్తి చేసి లక్షన్నర ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు 2.50 లక్షలమందికి తాగునీరు అందించాలన్నదే శ్రీకృష్ణదేవరాయలు ధ్యేయమని పేర్కొన్నారు. రాబోయే ఐదేళ్లలో ఆ ప్రాజెక్టును పూర్తి చేసి పల్నాడు ప్రాంత ప్రజలకు అంకితం చేస్తారని హామీ ఇచ్చారు. జల్‌జీవన్ మిషన్ కింద రూ.500 కోట్లు నిధులు ఇప్పటికే తీసుకొచ్చారని అన్నారు. దానిలో భాగంగా ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా సురక్షిత మంచినీరు సరఫరా చేస్తారని తెలిపారు. శ్రీకృష్ణదేవరాయలు చేసే పనిలో నీతి, నిజాయతీ ఉందనుకుంటే 10 మందికి చెప్పాలని మంచి మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వినుకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకుడు మానుకొండ శివప్రసాద్, ఇంకా బొల్లాపల్లి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సామాజిక పింఛన్ల పంపిణీ ఇళ్ల వద్దనే జరగాలి

### - సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ




**గుంటూరు,ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మే నెల 1 మరియు 2వ తేదీలలో పెన్షనర్లకు సామాజిక పెన్షన్లు వారి ఇళ్ల వద్దనే పంపిణీ చేయాలని సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ విజ్ఞప్తి చేస్తుంది. ఈనెల 19వ తేదీన గుంటూరులో జనచైతన్య వేదిక హాలులో జరిగిన మీడియా సమావేశంలో సిటిజన్ ఫర్ డెమోక్రసీ సంయుక్త కార్యదర్శి వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి తో పాటు యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ రాజనీతిశాస్త్ర పూర్వ ఆచార్యులు ప్రొఫెసర్ కొండవీటి చిన్నయసూరి, ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయ పూర్వ రిజిస్ట్రార్, సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ కార్యవర్గ సభ్యులు ప్రొఫెసర్ ఎన్ .రంగయ్యలు ప్రసంగించారు. ఏప్రిల్ నెలలో పింఛన్ల పంపిణీలో అనేక లోపాలు జరిగాయని అనేకమంది వృద్ధులు మరణించారని మే నెలలో ముందస్తు జాగ్రత్తలు తీసుకొని కచ్చితమైన ప్రణాళికను రూపొందించుకుని, గ్రామ/వార్డు సచివాలయ సిబ్బందిని, పంచాయితీ సిబ్బందిని, ఇతర ప్రభుత్వ ఉద్యోగులను ఉపయోగించుకుని 65లక్షల మంది పెన్షనర్లకు వారి వారి ఇళ్ల వద్దనే పింఛన్లు ఇవ్వాలని కోరారు. వేడిగాలులు వీస్తూ ఎండలు విపరీతంగా ఉన్న నేటి పరిస్థితులలో తప్పనిసరిగా ఇళ్ల వద్దనే పింఛన్లు పంపిణీ చేయాలని కోరారు. అందరికీ పింఛన్లు ఇవ్వడానికి కావలసిన సొమ్మును ముందుగానే విడుదల చేయాలని కోరారు. ఏప్రిల్ నెలలో జరిగిన లోపాలు పునరావృత్తం కాకుండా చూడాలన్నారు. ప్రతి గ్రామానికి నోడల్ ఆఫీసర్లను ముందుగానే నియమించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పింఛన్లు పంపిణీ విషయంలో ముందుగానే తగిన ప్రచారం కల్పించి, వృద్ధులలో ధైర్యాన్ని, నమ్మకాన్ని కల్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ఆఖరి నిమిషంలో రాజీనామాలు చేసి అధికార పార్టీ తరపున పోలింగ్ ఏజెంట్లుగా కూర్చోవడానికి కొందరు వాలంటీర్లు సిద్ధమవుతున్నారని, అధికార పార్టీ నేతలు వారిని ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. వాలంటీర్లు పోలింగ్ ఏజెంట్లుగా పోలింగ్ బూతులలో కూర్చుని ఓటర్లను ప్రభావితం చేసే అవకాశం ఉందన్నారు. కావున ఎట్టి పరిస్థితులలో ను రాజీనామా చేసిన వాలంటీర్లను పోలింగ్ ఏజెంట్లుగా అనుమతించరాదని ఎన్నికల కమిషన్ కు సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ విజ్ఞప్తి చేస్తుందని వివరించారు. రాజకీయ కార్యకలాపాలలో పాల్గొంటున్న ప్రభుత్వ సలహాదారులు వ్యవహారంపై కూడా తక్షణ చర్యలు చేపట్టాలని సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ కోరుతుంది. సలహాదారులు పబ్లిక్ సర్వెంట్ గా ఉంటూ, ప్రభుత్వ వేతనాలు పొందుతూ రాజకీయ కార్యకలాపాలలో అధికార పార్టీ తరపున రాజకీయ ప్రచారం చేయడం వంటివి ఎన్నికల ప్రవర్తన నియమావళికి విరుద్ధమని వివరించారు.

# చిన్న తరహా పరిశ్రమలకు చేయూత



**చీరాల ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక) :** తెలుగుదేశం ప్రభుత్వం చిన్న తరహా పరిశ్రమలకు చేయోత ఇచ్చి ప్రోత్సహిస్తుందని చీరాల తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం ఎం కొండయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రామకృష్ణాపురం ఏబీసీ ఫ్యాషన్ సంస్థ కార్మికులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ పరిశ్రమలు ప్రోత్సహించుటయే కాకుండా, కార్మికుల జీవనం మెరుగుపరిచేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు ఆయన చెప్పారు. కార్మిక జీవితాల్లో వెలుగు నింపేందుకు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఎన్నో మంచి పథకాలను ముందుకు తెస్తున్నారని చెప్పారు. కార్మిక శ్రామిక కర్షక వర్గాలకు తెలుగుదేశం పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, నరాల తిరుపతి రాయుడు, జనసేన నాయకులు సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

# ఫస్ట్ టైం ఓటర్లు దిశ నిర్దేశకులు



**చీరాల ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక) :** తొలిసారి ఓటు హక్కును పొందినవారు వారి ఓటు ద్వారా రాజకీయాలను సమూలంగా మార్చి వేయగల శక్తి గలవారని తెలుగుదేశం పార్టీ చీరాల ఎమ్మెల్యే అభ్యర్థి ఎం ఎం కొండయ్య అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో చీరాల మండలం వాడరేవు గ్రామం యువత , ఫస్ట్ టైం ఓటర్స్ తో ఆయన మాట్లాడారు. మద్దులూరి మాలకొండయ్యకి మద్దతు తెలిపి పార్టీలో చేరారు. వారిని కొండయ్య పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాబోవు ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీరాల మండల కార్య నిర్వాహక కార్యదర్శి గోశాల శీను, చీరాల మండల ఉపాధ్యక్షులు వినుకోట జగదీష్, పృధ్వి రామారావు , భువనగిరి గురునారాయణ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యశాలల్లో అగ్నిప్రమాదం జరగకుండా రక్షణ చర్యలు చేపట్టాలి



**పొన్నూరు ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక) :** వైద్యశాలల్లో అగ్ని ప్రమాదాలు సంభవించకుండా రక్షణ చర్యలు చేపట్టాలని పొన్నూరు అగ్నిమాపక శాఖ స్టేషన్ హౌస్ ఆఫీసర్ కే. ప్రసాద్ రావు అన్నారు. అగ్నిమాకు ఒక శాఖ వారోత్సవాల్లో సందర్భంగా శుక్రవారం స్థానిక అమెరికన్ కృష్ణ నర్సింగ్ హోమ్ లో అగ్ని ప్రమాదాలు వాటి నివారణ చర్యల గురించి డెమో నిర్వహించారు.వైద్యశాలల్లో తప్పకుండా అగ్రి మాపక నివారణ యంత్రాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.అగ్ని ప్రమాదాలు సంభవించి నప్పుడు వైద్యశాలలో ఏర్పాటు చేసి ఉన్న పైపులైన్ల ద్వారా మంటలను ఎలా అదుపు చేసుకోవాలి , నీటి సరఫరా చేసే రైతుల ద్వారా ఏ విధంగా మంటలను ఆర్పి వేయాలి అనే అంశాలు సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా వైద్యశాలల సిబ్బంది,అగ్నిమాపక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# వేటపాలెం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ



**చీరాల, ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక):** చీరాల మండలం జాండ్రపేట లోని యూనియన్ బ్యాంక్ ఎదురుగా ఉన్న బట్ట వారి వీధిలో ఏర్పాటు చేసిన సీతారాముల మందిరం వద్ద శుక్రవారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేటపాలెం రోటరీ క్లబ్ అధ్యక్షుడు బట్ట మోహన్ రావు మాట్లాడుతూ శ్రీరామనవమి సందర్భంగా ఏర్పాటు చేస్తున్న ఈ కార్యక్రమంలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నట్లు తెలిపారు. ప్రథమ బహుమతి సజ్జ భారతీదేవి అందించగా పి విజయలక్ష్మి కైవసం చేసుకున్నారు. రెండు మూడు నాలుగు ఐదు బహుమతులను పి అంబికా, బి నమిత, గుణసుందరి, వరలక్ష్మి, రాజ్యలక్ష్మి అందుకున్నారు. రోటరీ కార్యదర్శి ఏవి సురేష్ బాబు, సర్వేయర్ సాయి, గుత్తి పరంజ్యోతి, ఇందుమతి, సావిత్రి, మానస, సబ్జా భారతీదేవి, మాధురి పాల్గొన్నారు.

# హాస్పటల్లో అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

### అగ్నిమాపక అధికారి వై వెంకటేశ్వరరావు



**బాపట్ల ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక):** రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరుగుతున్నాయి దీని దృష్ట్యా రాష్ట్ర వ్యాప్తంగా వేసవికాలంలో జరుగుతున్న అగ్ని ప్రమాదాలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి అగ్నిమాపక శాఖ సన్నద్ధం అయ్యింది. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా హాస్పటల్లో జరుగు అగ్ని ప్రమాదాలపై దృష్టి సారించారు. బాపట్ల అగ్నిమాపక అధికారి వై వెంకటేశ్వరరావు.

# యానాదుల రాజకీయ ప్రాధాన్యత టిడిపి తోటే సాధ్యం



**బాపట్ల ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక):** బాపట్ల జిల్లా బాపట్ల మండలం లోని కంకటపాలెం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఎస్టీ కాలనీలో నివసిస్తున్న యానాది కుటుంబాలను యానాది హక్కుల పోరాట సమితి అధ్యక్షులు తిరువీధుల శంకర్ ప్రసాద్ పరామర్శించారు. ఆయన ఈ సందర్భంగా కాలనీలో మురుగు కాలువల దుస్థితిని, ఇళ్లు, స్థలాలు రాకపోవడం, లోన్లు అందకపోవటం, కరోనా టైంలో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్న వారికి ధైర్యం చెప్పారు.

రాబోయే రోజుల్లో ఎన్ డి ఏ కూటమిని గెలిచి చంద్రబాబు నాయుడు ని సీఎం అయితే, మనకు కార్పొరేషన్ ఇతర నామినేటెడ్ పదవులు, 90% సబ్సిడీతో లోన్ లు, ఇల్లు, ఇళ్ల స్థలాలు అన్నీ కాబట్టి ఐదు సంవత్సరాలలో జగనన్న ప్రభుత్వంలో యానాది కుటుంబాలకు ఎటువంటి లబ్ధి చేకూరలేదు, యానాది కార్పొరేషన్ ఇవ్వలేదు కాబట్టి మన మనము జనసేన టిడిపి బిజెపిల ఎన్డీఏ కూటమి మద్దతు తెలిపిన టిడిపి పార్టీ బాపట్ల ఎమ్మెల్యే అభ్యర్థి నరేంద్ర వర్మ మరియు బాపట్ల ఎంపీ గారైన తేనేటి కృష్ణ ప్రసాద్ కి ఓటు వేసి గెలిపించి నారా చంద్రబాబు సీఎంగా తీసుకొని యానాది కార్పొరేషన్ ఏర్పాటు, యానాదుల అభివృద్ధి తోడ్పడదామని యానాది హక్కుల పోరాట సమితి అధ్యక్షులు తిరువీధుల శంకర్ ప్రసాద్ కోరారు.

# బంపర్ మెజార్టీలతో రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం: జీవీ ఆంజనేయులులి

### వినుకొండ తెదేపా అభ్యర్థిగా జీవీ ఆంజనేయులు నామినేషన్



**వినుకొండ,ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక) :** రాష్ట్రంలో జూన్ 4 ఫలితాల్లో బంపర్ మెజార్టీలతో ప్రభుత్వం ఏర్పాటు చేయబో తున్నామని స్పష్టం చేశారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయ కులు, వినుకొండ కూటమి అభ్యర్థి జీవీ ఆంజనే యులు. కనీసం లో కనీసం 150 నుంచి 160 మంది ఎమ్మెల్యేల బలంతో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. శుక్రవారం పల్నాడు జిల్లా వినుకొండ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గా నామినేషన్ దాఖలు చేశారు జీవీ ఆంజనేయులు. ఒక సెట్ నామినేషన్ పత్రాలను శుక్రవారం రిటర్నింగ్ అధికారికి అందజే శారు. నామినేషన్ దాఖలు చేయడానికి ముందు వినుకొండ పాత శివాలయంలో కుటుంబ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. నామినేషన్ పత్రాలకు జీవీ ఆంజనేయులు దంపతులు కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వినుకొండ తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని రిటర్నింగ్ అధికారి వి.సుబ్బారావుకు ఒక సెట్ నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఎలాంటి ఆర్భాటాలు లేకుండా నామినేషన్ సమర్పించారు. ఆయన అభ్యర్థిత్వాన్ని మక్కెన మల్లికార్జురావు సంతకం చేసి ప్రతిపాదించారు. ఈ నెల 24న జీవీ ఆంజనేయులు రెండో సెట్ నామిషన్ దాఖలు చేయనున్నారు. అనంతరం మాట్లాడిన జీవీ తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వచ్చి ఈ నెల 24న రెం డో సెట్ నామినేషన్ వేస్తానని తెలిపారు. పల్నాడు ఫ్యాక్షన్ పగలు చల్లారన్నా, ఈ కరవుసీమకు పచ్చతోరణం కట్టాలన్నా అది చంద్రబాబుతోనే సాధ్యమన్నారు.
అందుకోసం పల్నాడు జిల్లాలో ఏడు కు ఏడు అసెంబ్లీ స్థానాలు, నరసరావుపేట ఎంపీ స్థానాన్ని ప్రత్య ర్థుల్ని ఊహించని ఆధిక్యాలతో గెలిపించి అధిష్ఠానానికి కానుకగా ఇవ్వాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు నాగశ్రీను రాయల్, న్యాయవాది రామకోటేశ్వరరావు, పాల్గొన్నారు.

# వైకాపా అభ్యర్థికే చేనేతల మద్దతు



**చీరాల, ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక):** రాబోయే ఎన్నికల్లో చీరాల వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ బాబుకే తమ సంపూర్ణ మద్దతు తెలుపుతూ, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని పలువురు చేనేత పెద్దలు తెలిపారు. శుక్రవారం రామకృష్ణాపురంలోని పార్టీ కార్యాలయంలో వెంకటేష్ బాబు వీరికి వైఎస్ఆర్ సిపి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

అనంతరం వెంకటేష్ బాబు మాట్లాడుతూ రోజంతా కష్టపడ్డా కష్టానికి తగ్గ ఫలితం లేక చేనేత కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యే వారిని, నేతన్న నేస్తం పథకంతో ఒక్కో చేనేత కుటుంబానికి సంవత్సరానికి 24,000/- వేల రూపాయలు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అందించిందని తెలిపారు. చేనేతలకు ఎన్నడూ ఏ ప్రభుత్వము ఇలాంటి సాయం చేయ లేదని, అందుకే చేనేతలు స్వచ్ఛందంగా తమ బాగు కోరుకునే జగనన్న వైకాపా ప్రభుత్వానికే మద్దతు తెలుపుతున్నారన్నారు. కార్యక్రమంలో పలువురు చేనేతల పాల్గొన్నారు.

# అనాధ వృద్ధ శరణాలయంలో గర్భిణీలకు పౌష్టికాహారం పంపిణీ



**వేటపాలెం, ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక):** మండలంలోని దేశాయి పేట పంచాయతీ నీలకంఠపురం అనాధ వృద్ధ శరణాలయంలో, ఆశ్రమ కన్వీనర్ సత్రం మల్లేశ్వర రావు ఆధ్వర్యంలో ప్రతి నెల మూడో శుక్రవారం గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి హైమా హాస్పిటల్ డాక్టర్ జి. సుబ్బారావు ముఖ్య అతిథులుగా పాల్గొని గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ హైమా సుబ్బారావు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు విద్యావంతులైనట్లయితే ప్రెగ్నెన్సీ సమయంలో మూఢ నమ్మకాలు వదలి పరిస్థితుల కనుగుణంగా నడుచుకోగలరని, పౌష్టికాహారం పై దృష్టి, శరీరానికి తగు వ్యాయామం, మానసిక ప్రశాంతత ఉండేలా చూసుకోవాలని, అప్పుడే నార్మల్ డెలివరీ జరిగేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు నెలవారి మందులు ఉచితంగా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో దేశాయి పేట నుండి సుమారు 25 మంది గర్భిణీ స్త్రీలు పౌష్టికాహార పంపిణీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ శాశ్వత అధ్యక్షులు గుత్తి విశ్వేశ్వరరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బాపట్లలో ఘనంగా సర్దార్ గౌతు లచ్చన్న వర్ధంతి



**బాపట్ల ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక):** బాపట్లలో ఘనంగా సర్దార్ గౌతు లచ్చన్న వర్ధంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహిం చారు. గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా బీసీ బడుగు బలహీన వర్గాల సం క్షేమ సంఘం జాతి అధ్యక్షు డు ఉప్పల మురళి మాట్లాడు తూ.. మహా నుభావులని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని తెలిపారు. సర్దార్ గౌతు లచ్చన్న చేసిన సేవలును కొనియాడారు.

# సంక్షేమ సారథికుడిని గెలిపించేందుకు ప్రతీ ఒక్కరూ సిద్ధం "కండి

## అంగరంగ వైభవంగా నూరి ఫాతిమా నామినేషన్ కార్యక్రమము





**గుంటూరు: ఏప్రిల్ 19( ఆంధ్రపత్రిక ):** సంక్షేమ సారథికుడిని గెలిపించేందుకు ప్రతీ సినిమా సిద్ధం "కండి అని పిలుపునిచ్చారు. తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి నూరిఫాతిమ శుక్రవారం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఈ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి అభ్యున్నత ధ్యేయంగా అభివృద్ధి చేస్తూ సంక్షేమ పాలన కొనసాగిస్తూ దేశంలో ఏ రాష్ట్రంలో





ఉదయం గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ నందు నామినేషన్ దాఖలు చేశారు. నూరిఫాతిమ "ఆమె వెంట ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా మరియు కుటుంబ సభ్యులు పార్టీ ముఖ్య నాయకులు ఉన్నారు. తూర్పు నియోజకవర్గంలోని మంగళదాస్ నగర్ ఇంటి దగ్గర నుంచి వేలాది మంది కార్యకర్తలు పార్టీ ముఖ్య నాయకులు అభిమానులతో భారీ ర్యాలీగా బయలుదేరి గడ్డిపాడు మీదుగా తిరిగి మణిపురం బ్రిడ్జ్ మీదుగా యన్.టీఆర్ బొమ్మ, బి ఆర్ స్టేడియం మీదుగా జిన్నాటవర్ వయా" నగరపాలక సంస్థ నందు నామినేషన్ దాఖలు చేశారు. మార్గం మధ్యలో ఎంపీ అయోధ్య రామిరెడ్డి, ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, డిప్యూటీ మేయర్ డైమండ్ బాబు, ఇతర ముఖ్య నాయకులు అభినందనలు తెలియజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా గుంటూరు తూర్పు నియోజకవర్గంలో మహమ్మద్ ముస్తఫా ప్రజలకు సేవ చేస్తూ తనదైన శైలిలో ప్రజా హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని అటువంటి వారసత్వం నుండి వస్తున్న నూరి ఫాతిమా రానున్న రోజుల్లో గుంటూరు తూర్పు నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఆంధ్ర ప్రదేశ్ లోనే తూర్పు నియోజకవర్గం ను ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తయారు చేయని విధంగా ప్రజలకు అవసరమైన ప్రతి అవసరాన్ని ప్రభుత్వం ప్రజల గడప వద్దకు తీసుకువెళ్లి ప్రజా రంజిక పాలనతో ముందుకు సాగుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో మరోసారి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కొరకై అవకాశాన్ని కల్పించడానికి ప్రజలందరూ తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుంటూరు అంజుమాన్ అధ్యక్షులు అబ్దుల్ కర్నూమా, నరసరావుపేట అసెంబ్లీ పరిశీలకులు గులాం రసూల్ ,వైసీపీ నాయకులు జియా ఊర్ రహమాన్" నసిర్, వాకా శ్రీనివాస్ రెడ్డి, అగ్గిపెట్టి రాజు, తోటఆంజనేయులు, ఎర్ర బాబు, మద్దిరెడ్డి సుధాకర్ రెడ్డిమద్దిరెడ్డి జగన్ మోహన్ రెడ్డి,గుదే నాగేశ్వరరావు మరియు కార్పొరేటర్లు కామిరెడ్డి రంగారెడ్డి, మర్రి అంజలీ సత్యం, పోలవరపు జ్యోతి వెంకటేశ్వరరావు, మెహమూద్, యట్ల రవి, మరియు జఫర్ ఖాన్,ఇర్రి ధనలక్ష్మి సాయి, రాచమంటి భాస్కర్,అభిద్, సలీం, సంకూరి శ్రీనివాస్, రామనబోయిన అజయ్, డైమండ్ బాబు ,చేన్నుపాటి వెంకటరమణ శ్రీనివాస్, దుపాటి వంశీ, మల్లవరపు రమ్య, పాపతోటి అంబెద్కర్, అయిశెట్టి కనకదుర్గ శ్రీనివాస్, పఠాన్ రిహాన, మరియు వార్డు ప్రెసిడెంట్స్, జంబో కమీటీ సభ్యులు, క్లస్టర్ ఇంచార్జిలు, కన్వీనర్స్, యువజన విభాగం మరియు విద్యార్థి విభాగం, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# విఐటీ - ఏపి విశ్వవిద్యాలయంలో

## VITEEE-2024 ( విఐటీ ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష ) ప్రారంభం



**అమరావతి, ఏప్రిల్ 19( ఆంధ్రపత్రిక ):** వెల్లూరు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష (VITEEE)-2024 ది 19 -30 ఏప్రిల్ 2024 వరకు నిర్వహిస్తున్నారు. వెల్లూరు క్యాంపస్, చెన్నై క్యాంపస్, అమరావతి (ఆంధ్రప్రదేశ్) క్యాంపస్ మరియు భోపాల్ క్యాంపస్‌లలో అందించే బి. టెక్ ప్రోగ్రామ్‌లలో అడ్మిషన్ కోసం ప్రతి సంవత్సరం కంప్యూటర్ ఆధారిత ప్రవేశ పరీక్షను నిర్వహిస్తారు.ది 19 -30 ఏప్రిల్ వరకు వివిధ పరీక్షా కేంద్రాలలో ఆన్‌లైన్ ప్రవేశ పరీక్ష జరుగుతుందని , దేశవ్యాప్తంగా 125 నగరాలు మరియు విదేశాలలో 6 నగరాలలోని పరీక్ష కేంద్రాల నుండి విద్యార్థులు కంప్యూటరు అధారిత ప్రవేశ పరీక్షకు హాజరవుతారని, ఫలితాలు తాత్కాలికంగా, మే 3 , 2024 న www.vit.ac.in వెబ్ సైట్ లో అందు బాటులో ఉంటాయని వైస్ ఛాన్సలర్ డా. ఎస్.వి. కోటా రెడ్డి తెలిపారు.ఈ ప్రవేశ పరీక్ష ది 19 -30 ఏప్రిల్ వరకు ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుండి మూడు స్లాట్లలో నిర్వహించబడుతోంది. మొదటి స్లాట్ 9 గంటల నుండి 11.30 గంటల వరకు ., రెండవ స్లాట్ 12.30 గంటల నుండి వరకు 3 గంటల వరకు మరియు మూడవ స్లాట్ 4 గంటల నుండి వరకు 6.30 గంటల వరకు నిర్వహిస్తామని, ఈ పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల సౌకర్యార్థం విజయవాడ మరియు గుంటూరు నుండి బస్సులు ఏర్పాటు చేశామని విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్ చంద్ర ముదుగంటి తెలిపారు.1 లక్ష ర్యాంకులోపు సాధించిన విద్యార్థులు బి.టెక్‌లో ప్రవేశానికి ఆన్లైన్ కౌన్సెలింగ్‌లో పాల్గొనడానికి అర్హులు. ఈ కౌన్సెలింగ్ షుమారుగా 3 మే నుండి 10 జూన్, 2024 వరకు ర్యాంకుల ఆధారంగా వివిధ దశలలో నిర్వహించబడు తుంది. మొదటి దశ కౌన్సిలింగ్ (ర్యాంక్ 1-20,000 వరకు) 7 -8 మే 2024 వరకు రెండవ దశ కౌన్సిలింగ్ (ర్యాంక్ 20,001 -45,000 వరకు ) 18 మే నుండి 19 మే 2024 వరకుమూడవ దశ కౌన్సిలింగ్ (ర్యాంక్ 45,001- 70,000 వరకు) 29 మే నుండి 30 మే 2024 వరకునాల్గవదాశ కౌన్సిలింగ్ (ర్యాంక్ 70,001-1,00,000 వరకు ) 9 జూన్ నుండి 10 జూన్ 2024 వరకు1 లక్ష కంటే ఎక్కువ ర్యాంక్ సాధించిన దరఖాస్తుదారులు విఐటీ - ఏపి విశ్వవిద్యాలయం మరియు విఐటీ భోపాల్‌లలో ప్రవేశానికి అర్హులు. ఈ విద్యార్థుల కోసం 5వ దశ కౌన్సెలింగ్ 10 జూన్ తరువాత నిర్వహిం చబడుతుందని, మరిన్ని వివరాలకు www.vit.ac.in వెబ్ సైట్ ను సందర్శించవలసిందిగా విశ్వ విద్యాలయ డిప్యూటీ డైరెక్టర్ (అడ్మిషన్స్) డా.జాన్ ప్రదీప్ తెలియచేసారు

# ప్రజా స్వామ్య పరిరక్షణలో మీడియా పాత్ర కీలకం

## - ఎస్ఆర్ఎం అంతర్జాతీయ సదస్సులో వక్తల అభిప్రాయం

**అమరావతి, ఏప్రిల్ 19( ఆంధ్రపత్రిక ):** ప్రజా స్వామ్య పరిరక్షణలో మీడియా పాత్ర ఎంతో కీలకమైనదనీ, ప్రజల హక్కులను, బాధ్యతలను మీడియా గుర్తు చేస్తుందని ఏపీ ఎస్ఆర్ ఎం వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ అరోరా పేర్కొన్నారు. యూనివర్సిటీ ఆడిటోరియంలో గురు, శుక్రవారాల్లో 'భారత్లో ఆధునిక మీడియా- ప్రజా సంబంధాలు అంశంపై ఏర్పాటు చేసిన రెండు రోజుల చర్చా గోష్టిని వైసఛాన్సలర్ ప్రారంభించి ప్రసంగించారు. ఈ సదస్సుకు పేరున్న పలు యూనివర్సిటీల సీనియర్ ప్రొఫెసర్లు, ప్రసార మాధ్యమ నిపుణులు, పాత్రికేయులు హాజరయ్యారు. ప్రధానంగా మీడియా వ్యవహారాలు, ప్రజలతో మీడియాకున్న సంబంధాలు, ఆధునిక మీడియా పాత్ర, మీడియాలో ఉపయోగిస్తున్న భాష వంటి అంశాలపై వక్తలు సమగ్రంగా చర్చించి తమ అభిప్రాయాలను వెల్లడించారు. హాజరైన విద్యార్థులు, ప్రొఫెసర్లు లేవనెత్తిన పలు సందేహాలను నివృత్తి చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, బిగ్ డేటాల సాయంతో మీడియా రంగం వినూత్నంగా అభివృద్ధి చెందుతుందన్నారు.



ఈశ్వరీ స్కూల్ ఆఫ్ లిబిరల్ ఆర్ట్స్ డీన్ డాక్టర్ విష్ణుపథ్, కార్యక్రమ కన్వీనర్ ఆసిజిత్ దత్తా వక్తలను పరిచయం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తలుగా రూజెర్స్ యూనివర్సిటీ (యూఎస్ఏ) అసోసియేట్ ప్రొఫెసర్ మెహెలీ సేన్, న్యూస్ లాండ్రి సంస్థ సహ వ్యవస్థాపకులు అభినందన్ సేక్రి, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ప్రొఫెసర్ ప్రమోద్ నాయర్. క్రియా యూనివర్సిటీ ప్రొఫెసర్ గుండిమెడ సాంబయ్య, అజియ్ ప్రేమ్ జీ యూనివర్సిటీ ప్రొఫెసర్ మరియు జర్నలిస్టు అనూరాధ నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాజరైన వక్తలకు ఈశ్వరీ స్కూల్ డీన్ డాక్టర్ విష్ణుపథ్, డాక్టర్ వందనా సామిలు జ్ఞాపికలను ప్రదానం చేశారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమకుమార్ కార్యక్రమానికి వందన సమర్పణ చేశారు.

# రౌడీల రాజ్యంతో రాష్ట్రం అధోగతి పాలయ్యింది

## కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ళ లలిత కుమారి



**వేపాడ,ఏప్రిల్,19(ఆంధ్రపత్రిక):** రౌడీల రాజ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంఅధోగతి పాలయ్యిం దని, రాష్ట్రం అభివృద్ధి చెందిందా అని ఒక సారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని, అలాగే విజన్ ఉన్న చంద్ర బాబు నాయుడుతో నాడు రాష్ట్రం ఎంత అభివృద్ధి చెందిందో అందరూ గ్రహించాలని శృంగవరపుకోట నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ళ లలిత కుమారి అన్నారు.మండలంలోని వల్లంపూడి,వేపాడ,జంట గ్రామాల్లో మండల పార్టీ అధ్యక్షుడు గొంప వెంకట్రావు సారథ్యంలో శుక్రవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో రౌడీలు అవినీతిపరులు, రాజ్యమేలి రాష్ట్రాన్ని అతలాకుతలం చేసి అభివృద్ధి కుంటుపడి 10ఏళ్ళు వెనక నెట్టేసారని, ఇలాంటి పరిపాలన మన రాష్ట్రానికి అవసరమా అని దుయ్యబట్టారు.రాష్ట్రంతోపాటు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.అలాగే టిడిపి మేనిఫెస్టోలో గల సూపర్ సిక్స్ హామీలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.అలాగే రాష్ట్ర అధికార ప్రతినిధి గొంప కృష్ణ,రాష్ట్ర కార్యదర్శి ఇందుకూరి సుధారాజు,జనసేన నియోజకవర్గం సమన్వయకర్త ఒబ్బిన సత్యనారాయణలు మాట్లాడుతూ రాష్ట్ర విడిపోయిన తర్వాత ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు రాజధాని పేరుతో అమరావతిలో నిర్మించిన నాటి భవనాలు తప్ప నేడు ఈ ముఖ్యమంత్రి చేసింది ఏమైనా ఉందా అని ప్రశ్నించారు.నాడు ఎన్నికల్లో భాగంగా వైయస్ జగన్ చేతకాని హామీలను ఇచ్చి అమరావతిలో రాజధాని నిర్మించకపోగా మూడు రాజధానుల పేరుతో రాష్ట్ర ప్రజలను మోసం చేశారని,అలాగే రాష్ట్ర అభివృద్ధి దృష్ట్యా వచ్చిన కంపెనీలను వెనకకు తరిమేసిన ఈ సైకో ముఖ్యమంత్రి రాష్ట్రంలో యువతను నిరుద్యోగంలోకి నెట్టేసారని, అలాగే మద్యనిషేధం అని చెప్పి రాష్ట్ర మహిళలను మోసం చేశారని,అలాగే ప్రతి గ్రామంలో కల్తీ మద్యంతో ఏరులై పారిస్తూ ప్రజల జీవితాలతో ఆడుకున్న ఈ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి రాష్ట్రానికి అవసరమా అని అన్నారు.అలాగే యువతకి ఉద్యోగ అవకాశాలు లేక వలస వెళ్లే పరిస్థితి తీసుకొచ్చారని ధ్వజమెత్తారు.అరకొర సంక్షేమ పథకాలతో సామాన్య ప్రజలను మభ్యపెట్టి మోసం చేశారని.రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని అన్నారు.

మసి పూసి మారేడు చేసినట్లు సీఎం జగన్మోహన్ రెడ్డి లేని అభివృద్ధిని చూపించి రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశారని అన్నారు. ఇలాంటి దుర్మార్గమైన పాలనను గతంలో ఎక్కడా చూడలేదని అన్నారు.అలాగే శృంగవరపుకోట నియోజకవర్గం విశాఖ పార్లమెంటు పరిధిలో ఉన్నప్పటికీ విశాఖ జిల్లాలో కలపకుండా నియోజకవర్గ ప్రజలకు ఉపాధి లేకుండా చేసి నియోజకవర్గాన్ని సర్వనాశనం చేసిన విజయనగరం జిల్లా పెద్దలు నేడు నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని సందర్శించి తాము అభివృద్ధి చేసి చూపిస్తామని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు.రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే అది కేవలం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని స్పష్టం చేశారు.తెలుగుదేశం పార్టీని గెలిపిస్తే శృంగవరపుకోట నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చెందుతుందని.తెదేపా అధికారంలోకి వస్తే మహిళలకు పెద్దపేట వేస్తామని అన్నారు. సామాన్య పేద మధ్యతరగతి కుటుంబాల ప్రజల ఆర్థిక బలోపేతమే తెలుగుదేశం లక్ష్యమన్నారు. వచ్చే ఎన్నికల్లో కోళ్ల లలిత కుమార్ ని ఎమ్మెల్యేగా, శ్రీ భరత్ ను ఎంపీగా గెలిపించేందుకు ప్రజలు సైకిల్ గుర్తుపై రెండు ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి మహిళా అధ్యక్షురాలు గుమ్మడి భారతి,మండల పార్టీ ఉపాధ్యక్షుడు పోతల వెంకటరమణ,జనసేన నియోజకవర్గ సీనియర్ నాయకులు ఒబ్బిన సన్యాసిరావు,మండల పార్టీ అధ్యక్షులు సుంకరి అప్పారావు,మండల బిజెపి అధ్యక్షుడు గోకాడ మహేష్, ఐ టి డి పి కార్యదర్శి సేనాపతి గణేష్,ఆయా గ్రామాల నాయకులు గోకాడ సత్యం, సేనాపతి రమణ,నిరుజోగి దాలినాయుడు,రంభ శంకర్రావు,భోజంకి లక్ష్మణరావు,సూర్యదేముడు, నిరుజోగి బంగారు నాయుడు,టిడిపి నాయకులు, గొర్లె నాగరాజు,గోగాడ జగన్నాథం నాయుడు, దుల్ల వెంకట రమణ,గుంటపల్లి దేముడు నాయుడు,నిరుజోగి అమ్మ తల్లినాయుడు,భోజంకి మహేష్,సేనాపతి అప్పారావు,గోకాడ నాగభూషణం,రంది మహేష్,వంటాకు త్రినాద్ నాగిరెడ్డి ముత్యాలయుడు,గుమ్మడి గణేష్, మహిళలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శని ఆదివారాల్లో ఎల్ఈఎం స్కూల్లో ఐపీఎల్ ఫ్యాన్ పార్క్



**గుంటూరు : ఏప్రిల్ 19( ఆంధ్రపత్రిక ):** గుంటూరు నగర క్రికెట్ ప్రియుల కోసం క్రికెట్ అభిమానుల కోసం ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఐపీఎల్ ఫ్యాన్ పార్క్ పేరుతో ప్రత్యేక ప్రత్యక్ష ప్రసార ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు బీసీసీఐ క్రికెట్ ఆపరేషన్ ప్రెసిడెంట్ అరవింద్ తెలియజేశారు. ఈ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ గుంటూరు క్రికెట్ అభిమానులలో మరింత ఉత్సాహం నింపేందుకు స్టేడియంలో ప్రేక్షకుల పొందే అనుభూతిని గుంటూరు నగర క్రికెట్ ప్రియుల కోసం అందించేందుకు గుంటూరు నగరం లాడ్జి సెంటర్లోని ఎల్ఈఎం స్కూల్ నందు శని ఆదివారాలలో ఐపీఎల్ ఫ్యాన్ పార్క్ పేరుతో ప్రేక్షకులకు ప్రత్యక్ష ప్రసారాన్ని అతిపెద్ద భారీ వెండితెరపై డిజిటల్ సౌండ్ ఎఫెక్ట్స్తో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గ్యాలరీలతో దీన్ని ప్రదర్శించడం జరుగుతుందని తెలియజేశారు. దీనిలో ప్రవేశం అందరికీ ఉచితంగా అందించడం జరుగుతుందని ముఖ్యంగా క్రికెట్ అభిమానులను ఉత్సాహపరిచేందుకు ఇటువంటి ఐపిఎల్ ఫ్యాన్ పార్క్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. సమావేశంలో గుంటూరు క్రికెట్ అసోసియేషన్ నాయకులు సీతాపతి, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్యులలో ఒకే ఒక్కడు డాక్టర్ కొల్లూరి సత్యనారాయణ (చిన్నా)

**పెదన ఏప్రిల్ 19( ఆంధ్రపత్రిక ):**పెదన పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, అఖిలభారత ఆర్యవైశ్యులు పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు, కొల్లూరి చారిటబుల్ ట్రస్ట్ (కెసిటి) వ్యవస్థాపకులు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా.కొల్లూరి సత్యనారాయణ (చిన్నా) తెలంగాణ రాష్ట్రం పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన వెలుగు స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు డా. సురభి వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులను గుర్తించి శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పురస్కారాలు జాతీయ అవార్డులు ఇవ్వనున్నారు. దీనిలో భాగంగా సేవా రంగంలో గత నాలుగు దశాబ్దాల నుండి పెదన పట్టణ మరియు పరిసర ప్రాంత పేద ప్రజలకు తన సొంత నిధులతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి ఎనలేని సేవలు అందించిన డా. కొల్లూరి చిన్నాను సేవా భూషణ్ జాతీయ అవార్డు కు ఎంపిక చేశారు వెలుగు స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు డా. సురభి శ్రీధర్. ఈ అవార్డును ఈ నెల 22న గోదావరిఖని లక్ష్మీ ప్రసన్న ఏసీ ఫంక్షన్ హాల్ నందు వెలుగు స్వచ్ఛంద సేవా సంస్థ వారు నిర్వహిస్తున్న ఉభయ తెలుగు రాష్ట్రాల ఉగాది పురస్కారాలు జాతీయ అవార్డులు కార్యక్రమంలో డా. కొల్లూరి సేవా భూషణ్ జాతీయ అవార్డును అందుకోనున్నారు. ఆంధ్రప్రదేశ్ నుండి సేవా రంగంలో ఆర్యవైశ్య సామాజిక వర్గం నుండి ఎంపికైన ఒకే ఒక్కడు డా. కొల్లూరి కావడం గర్వించదగ్గ విషయం. ఈ సందర్భంగా డా. కొల్లూరి చిన్నాను పెదన మండల ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, వాసవి సేవాదళ్, వాసవి క్లబ్, శ్రీ వాసవి మహిళా మండలి,అమరజీవి పొట్టి శ్రీరాములు స్పోర్ట్స్ క్లబ్ తదితర స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులతో పాటు పలువురు పుర ప్రముఖులు డా. కొల్లూరి చిన్నాకు అభినందనలు తెలియజేశారు.



# బిసి కోసం ప్రత్యేక రక్షణ చట్టం తెస్తున్నాము

## టిడిపి పశ్చిమ నియోజకవర్గ ఎంఎల్ఏ అభ్యర్థి గళ్ళా మాధవి



**గుంటూరు : ఏప్రిల్ 19( ఆంధ్రపత్రిక ):** ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అధికంగా బీసీ ల మీద దాడులు జరిగాయి అని, ఇటువంటి కక్షసాధింపుదారుల నుండి బిసిలను చట్టపరంగా రక్షణ కల్పించటం కోసం టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో "ప్రత్యేక రక్షణ చట్టం" తెస్తున్నామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గళ్ళా మాధవి పేర్కొన్నారు. శుక్రవారం 19వ డివిజన్ నల్లచెరువు లో గళ్ళా మాధవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భముగా గళ్ళా మాధవి మాట్లాడుతూ ఆనాడే రాజకీయంగా, ఆర్థికంగా, సామాజిక పరంగా బీసీలను ముందుకు తీసుకోచ్చి చదువుకున్న బీసీ యువకులను శాసన సభ్యులుగా మంత్రులుగా చేసిన పార్టీ తెలుగుదేశం ఆనాడు బీసీలకు స్థానిక సంస్థలలో 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తే దాన్ని ఈ ప్రభుత్వం 24 శాతానికి తగ్గించి 10 శాతం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో జగన్ రెడ్డి అవకాశాన్ని కోతపెట్టాడు నా ఎస్సీలు,నా బీసీలు, నా మైనారిటీలు అని అంటున్న జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం , గత టిడిపి ప్రభుత్వంలో బలహీన వర్గాల కోసం తీసుకొచ్చిన కార్యక్రమాలు ఏమైనా ఈనాడు కొనసాగిస్తున్నారా?,నేను బటన్ నొక్కుతాను అనే కార్యక్రమం తప్పించి ఈ రోజు బీసీలకు సంబంధించి కార్పొరేషన్ లు గాని ఫెడరేషన్లు గానీ నామమాత్రంగా పెట్టి కులాలను విభజించాడు గానీ వాటికి ఒక్క రూపాయి నిధులు ఇవ్వని మోసకారి జగన్ రెడ్డి బీసీలలో చదువుకున్న యువకులుచాలామంది ఉన్నారు. కనీసం బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ చేసే బాధ్యత తీసుకోలేదు , గత ప్రభుత్వంలో ఆదరణ పథకం ద్వారా కులవృత్తులు చేసుకునే వారికై తీసుకొచ్చిన పనిముట్లను గతంలో కొన్ని పంపిణీ చేయగా ప్రస్తుతం గోడౌన్ లో మగ్గుతో నాలుగున్నరేళ్ళుగా తుప్పు పడుతున్నాయని వాటిని ఇచ్చే ప్రయత్నం జగన్ రెడ్డి చేయలేదు గతంలో బీసీలు పేదవాళ్లు బయట చదువులు చదువుకునే ఉద్దేశంతో విదేశీ విద్య పథకాన్ని గతంలో తీసుకొస్తే ఈ రోజు ఒక్క రూపాయ్ నిధులను గానీ విదేశాలలో చదువుకునే అవకాశాన్ని పోగొట్టింది జగన్ రెడ్డి ప్రభుత్వం బీసీ కులస్తులు దాదాపు 75 మందిని ఊచకోత కోసి, అన్ని విధాల బీసీ కులస్తులను అనుగులోకే ప్రయత్నం చేసాడు జగన్ రెడ్డి రేపు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక ఏ బీసీ కులాలను అయితే అనగదొక్కారో వారికి ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చి రక్షణ కల్పించే చట్టాన్ని తీసుకొస్తాం రేపు జనసేన, తెలుగుదేశం ప్రభుత్వం అధికారం చేపట్టాక బలహీన వర్గాల తో కలిసి అధికారాన్ని పంచుకునేది కూడా తెలుగుదేశం ప్రభుత్వంమే బీసీలకు చిత్తశుద్ధితో పనిచేసే పరిస్థితి లేదు బీసీలను పూర్తిగా నమ్మే పరిస్థితి వైకాపా ప్రభుత్వానికి జగన్ మోహన్ రెడ్డికి లేదు బలహీన వర్గాలు తెలుగుదేశం పార్టీతో కలిసి ముందుకెళ్లాలి.

ఈ కార్యక్రమంలో రాళ్లబండి రామరాజు, లక్ష్మణ్ హేమంత్ కుమార్,బద్రి, చంద్రగిరి బాబు,అబ్దుల్ రహీం, సభాపతి విజయలక్ష్మి, పరిమి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కార్యాలయాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన జిల్లా పోలీస్ అధికారులు



**బాపట్ల ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక):** చెడునడత కలిగిన వ్యక్తులు, రౌడీ షీటర్స్ పై నిఘా ఉంచాలి ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో నామినేషన్ దాఖలు ప్రక్రియ సజావుగా జరిగే విధంగా ముందస్తు చర్యలు తీసుకోవాలి.చెడునడత కలిగిన వ్యక్తులు, రౌడీ షీటర్స్ పై నిఘా ఉంచాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పోలీస్ అధికారులను ఆదేశించారు. బాపట్ల జిల్లాలోని అసెంబ్లీ, పార్లమెంట్ నియోజక వర్గాలకు ఏప్రిల్ 18వ తేదీ నుండి నామినేషన్ ల ప్రక్రియ మొదలైనందున ఏటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో రాజకీయ పార్టీ అభ్యర్థులు నామినేషన్ దాఖలు ప్రక్రియ సజావుగా సాగేందుకు ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు, సిబ్బంది ఏప్రిల్ 19న శుక్రవారం రాజకీయ పార్టీల అభ్యర్థుల ర్యాలీలు నిర్వహించు మార్గంలో, ఆర్.ఓ కార్యాలయాల వద్ద పటిష్ట బందోబస్తు విధులు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద భద్రత ఏర్పాట్లను అడిషనల్ ఎస్పీ టి.పి. విఠలేశ్వర్ స్వయంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఏప్రిల్ 18 గురువారం నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైనందున జిల్లాలోని ఆర్.ఓ కార్యాలయాల వద్ద విధులు నిర్వహించే పోలీస్ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఆర్.ఓ కార్యాలయానికి 100 మీటర్ల పరిధిలోకి అభ్యర్థికి సంబంధించిన మూడు వాహనాలను మాత్రమే అనుమతించాలన్నారు. ఆర్.ఓ వద్ద నామినేషన్ దాఖ లు చేయడానికి అభ్యర్థితో పాటు నలుగురు వ్యక్తులను మాత్రమే కార్యాలయంలోకి అనుమతించాలన్నారు. అభ్యర్థులకు రక్షణగా వచ్చే ఆయుధాలు కలిగిన పి.ఎస్.ఓ లను సైతం ఆర్.ఓ కార్యాలయంలోకి అనుమతించరాదని, వారు కూడా కార్యాల యం బయటే వేచి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రధాన రాజకీయ పార్టీ లకు చెందిన అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయడానికి ఆర్.ఓ కార్యాలయానికి ర్యాలీ లు గా వెళ్లే అవకాశం ఉంటే వారు సంబంధిత అధికారుల నుండి పొందిన అనుమతి పత్రాలను పరిశీలించాలన్నారు. ఏ రాజకీయ పార్టీ అభ్యర్థి అయిన అధికారుల నుండి సరైన అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రాజకీయ పార్టీ అభ్యర్థులు ర్యాలీలు నిర్వహించుకుంటూ వచ్చే సమయంలో సాధారణ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా, ట్రాఫిక్ కు అంతరాయం కలుగకుండా ముందస్తు చర్యలు తీసు కోవాలన్నారు. ఈనెల 25వ తేది వరకు జరగనున్న నామినేషన్ ప్రక్రియలో ఎటువంటి అవాం ఛనీయ ఘటనలు చోటుచేసుకో కుండా పటిష్ట ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. చెడునడత కలిగిన వ్యక్తులు, రౌడీ షీటర్స్ పై నిఘా ఉంచాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.

# కంచుకోట పసుపు మయం..

-చరిత్ర వ్రాయాలన్న మేమే

తిరిగి వ్రాయాలన్న మేమే..

-ఇప్పటికి..ఎప్పటికి పురంలో

ఎగిరేది టీడీపీ జెండానే..



**హిందూపురం, ఏప్రిల్ 19 (ఆంధ్ర పత్రిక):** హిందూపురం పట్టణ రహదారులు టీడీపీ జెండాలతో పసుపు మయంగా మారింది. శుక్రవారం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బాలయ్య నామినేషన్ వేసిన అనంతరం సాయంత్రం సూగూరు ఆంజనేయ స్వామి దేవాలయం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థి నందమూరి బాలకృష్ణ, ఎంపీ అభ్యర్థి బికె పార్థసారథిలు చైతన్య ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయస్వామి దేవాలయం నుండి ఇందిరానగర్, వాల్మీకి సర్కిల్, పొట్టి శ్రీరాములు సర్కిల్, మెయిన్ బజార్, గాంధీ సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్, అంబేద్కర్ సర్కిల్, సద్భావన సర్కిల్,గురునాథ్ సర్కిల్ మీదుగా చౌడేశ్వరి కాలనీ వరకు భారీ ఎన్నికల ప్రచార ర్యాలీ నిర్వహించారు. జై బాలయ్య జై జై బాలయ్య చంద్రబాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలి అనే నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.



ఈ సందర్భంగా చిలమత్తూరు, లేపాక్షి, హిందూపురం రూరల్ మండలాలతో పాటు పట్టణంలోని టిడిపి నాయకులు, జనసేన, బిజెపికి సంబంధించిన వేలాది మంది నాయకులు పాల్గొని టిడిపికి మద్దతు పలికారు. ఎన్నడూ లేని విధంగా కనివిని ఎరుగని రీతిలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తన ఎన్నికల ప్రచార కార్యక్రమం చైతన్య ర్యాలీ ద్వారా నిర్వహించడంతో పలువురిని ఎంతగానో ఆకట్టుకుంది. ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి నందమూరి బాలకృష్ణ చైతన్య రథంపై రెండు వేళ్ళ విక్టరీ చూపిస్తూ అభివాదం అభివాదం చేస్తూ ముందుకు సాగారు. హిందూపురం పట్టణం మొత్తం పసుపు మయంగా మారింది. జనసేన, బిజెపి, టిడిపి జెండాలు అభిమాను లు చేతుల్లో రెపరెపలాడాయి ఈ సందర్భంగా అభిమానులు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు గజమాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. వాల్మీకి విగ్రహం, పొట్టి శ్రీరాములు విగ్రహం, గాంధీ విగ్రహం అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా హిందూ పురంలో పసుపు జెండా అత్యధిక మెజార్టీతో ఎగరవేస్తుందని ఇందుకు ఉదాహరణ మీరు చూపిస్తున్న అభిమానమే అని అయన పేర్కొన్నారు. నాటి స్వర్గీయ రామారావు స్వర్గీయ హరికృష్ణ నుండి తన వరకు హిందూపురం ప్రాంత ప్రజలు ఎంతగానో ఆదరిస్తున్నారని మీ రుణం ఏమిచ్చిన తీర్చుకోలేని తెలిపారు. నాటి టిడిపి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు నేటి వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనతో విసిగి వేశారని ప్రజలు ఎన్నికలు ఎప్పుడు వస్తాయి ఎప్పుడు టిడిపి అధికారంలోకి వస్తుందని ఎదురు చూస్తున్నారని ఆయన తెలిపారు.

జనసేన,బిజెపి తో కలిసి టిడిపి ఎన్నికల్లో ముందుకు పోవడం ఎంతో సంతోషమన్నారు. తాను మూడోసారి మీ ఆశీర్వాదంతో ఎమ్మెల్యే అవుతానని తద్వారా ఓ ప్రక్క ప్రజా సంక్షేమం మరో ప్రక్క ప్రజాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, బాలయ్య అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్యాపిలిలో

# మంత్రి బుగ్గన రోడ్ షో

**మంత్రి బుగ్గన సమక్షంలో భారీగా చేరికలు**

**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న 500 కుటుంబాలు**



**డోన్, ఏప్రిల్ 19, (ఆంధ్ర పత్రిక) :** రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ చెప్పినట్లే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి భారీగా వలసలు వెల్లువెత్తాయి. ప్యాపిలి పట్టణంలోని 500 కుటుంబాలు మంత్రి బుగ్గన సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నాయి. ప్యాపిలి, కలచట్ల, ఎస్.రంగాపురం, నల్లబల్లి గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆర్థిక మంత్రి బుగ్గన ఆహ్వానించారు. మహిళలు పెద్దఎత్తున తరలి వచ్చి పార్టీలో చేరడం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కొత్త ఉత్సాహం నింపుతుందని మంత్రి బుగ్గన పేర్కొన్నారు. ప్యాపిలి మండలంలో మంత్రి బుగ్గన చేపట్టిన అభివృద్ధి గతంలో తమ ప్రాంతంలో మరే నాయకుడు చేయలేదని మంత్రి కృషిని కొనియాడారు. భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని మంత్రి బుగ్గన చేపట్టిన అభివృద్ధివల్ల ప్యాపిలి స్వరూపమే మారిపోయిందన్నారు. అందుకు కృతజ్ఞతగా మహిళలకు మంత్రి బుగ్గన అభివాదం చేశారు. ప్యాపిలి పట్టణంలో ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ నాయకత్వంలో భారీ రోడ్ షో జరిగింది. వందలాది జనం మధ్య పట్టణంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను ఆత్మీయంగా పలకరించారు. వందలాది మంది మంత్రి రోడ్ షోకు హాజరై తమ మద్దతు తెలిపారు. అడుగడుగునా పూలమాలలు వేస్తూ మంత్రికి హారతులు పట్టారు. అక్కడి నుంచి మంత్రి శ్రీరామా టాకీస్, నడిమిగేరి. నేసేపేట మీదుగా ప్రచారం నిర్వహించారు. స్థానిక కొత్త బస్టాండ్ వద్ద మంత్రికి క్రేన్ సాయంతో గజమాలతో ఘనస్వాగతం పలికారు. గడపగడపకు తిరుగుతూ మంత్రి చేసిన అభివృద్ధిని తెలిపే కరపత్రాలను అందజేస్తూ వారికి ప్యాపిలి ప్రగతిని మంత్రి స్వయంగా వివరించారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్యాపిలికి వచ్చిన ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డికి ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. మంత్రికి విజయ తిలకం దిద్ది హ్యాట్రిక్ విజయం బుగ్గనదేనంటూ పార్టీ శ్రేణులు నినదించాయి. అనంతరం పట్టణంలోని బీసీ కాలనీ హుసేనాపురం వీధుల్లో మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ జనంతో మమేకమయ్యారు. ఈ కార్యక్రమంలో మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, జెడ్పీటీసీ బోరెడ్డి శ్రీరామి రెడ్డి, సర్పంచ్ లక్ష్మీదేవి, వ్యవసాయ సలహామండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర రెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ బోరెడ్డి పుల్లారెడ్డి, ఉప సర్పంచ్ గడ్డం భువనేశ్వర్ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బొర్రా మల్లికార్జునరెడ్డి, మాజీ జడ్పీటిసి దిలీప్ చక్రవర్తి , సింగిల్ విండో అధ్యక్షులు బోరెడ్డి రాము, అడ్వకేట్ నాగభూషణం రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పోతుదొడ్డి కృష్ణమూర్తి, వైఎస్సార్ సీపీ నాయకులు రామచంద్రారెడ్డి, రాజా మురళీకృష్ణ, చిన్న సుంకయ్య, శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, రజనీ రెడ్డి, గండికోట చిన్న రామాంజనేయులు, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

జీడీ నెల్లూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రమేష్‌కు

# బిఫామ్ ఇచ్చిన షర్మిల!



**పాలసముద్రం మండలం, ఏప్రిల్ 19(ఆంధ్రపత్రిక):** గంగాధర నెల్లూరు నియోజకవర్గ శాసనసభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దెయ్యాల రమేష్ కు పీసీసీ అధ్యక్షురాలు షర్మిల కర్నూలు జిల్లా ఆలూరులో బీఫామ్ అందజేశారు.ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలకు మరింత తీసుకెళ్లాలని ఈ సందర్భంగా షర్మిల సూచించినట్లు రమేష్ తెలిపారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రజల అభిప్రాయం ప్రకారం చూస్తే జీడీ నెల్లూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బీఫామ్ అందించిన షర్మిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

సూపర్ సిక్స్ పథకాల ప్రచారంలో పాల్గొన్న

# మాజీ జెడ్పీటీసి కళావతి మహేంద్ర



**బంగారుపాళ్యం-ఏప్రిల్ 19(ఆంధ్రపత్రిక):** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారు పాళ్యం మండలం పరిధిలోని గుండ్లకట్ట మంచి పంచాయతీ నలసిద్ధనపల్లి గ్రామంలో శుక్రవారం మాజీ జెడ్పీటిసి కళావతి మహేంద్ర,జనసేన యువత ఎ. కిషోర్, వంశీల ఆధ్వర్యంలో టిడిపి సూపర్ సిక్స్ పథకాలను గురించి ఇంటింటికి వెళ్లి వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యే గా మురళీమోహన్, ఎంపీగా ప్రసాద్ రావును గెలిపించి మళ్ళీ చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసి సంక్షేమ పథకాలు పొందుదాం అని తెలిపారు. గుండ్లకట్టమంచి గ్రామంలో వైసీపీలో ఉండి అక్కడ న్యాయం జరగలేదని ఈ రోజు కాంచనపల్లి రమణ అనే కార్యకర్త టిడిపి లో చేరారు.ఈ కార్యక్రమంలో గిరి,మహేష్, సదాశివ, జయశంకర్, లోకేష్, పాళ్యం సుధాకర్, హేమాద్రి, సతీష్, మోహన్, వెంకటేష్, జగదీష్, పి.గోవిందయ్య, వెంకటేష్, బూత్ ఇంచార్జ నాగరాజ,బంగారు మురళి, రమేష్, ఓ.మధు, వెంకటాద్రి, ఓ.గోపి తదితరులు పాల్గొన్నారు.

ఒంటిమిట్ట శ్రీసీతా రాముల కల్యాణానికి

# తిరుమల లడ్డూ సిద్ధం



**తిరుమల,ఏప్రిల్ 19, ఆంధ్రపత్రిక :** ఒంటిమిట్ట శ్రీ సీతా రాముల కల్యాణానికి విచ్చేసే భక్తులకు అందించేందుకు తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాలు సిద్ధమయ్యాయి. తిరుమల లోని శ్రీవారి సేవా సదన్ 1లో శ్రీవారి సేవకుల సహకారంతో మినీ (25 గ్రాముల) లడ్డూల ప్యాకింగ్‌ను శుక్రవారం నిర్వహించారు. డెప్యూటీ ఇఓ (జనరల్) శివప్రసాద్, పోటు ఏఇఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో దాదాపు 250 మంది మహిళా, పురుష శ్రీవారి సేవకులు 1.20 లక్షల లడ్డూలను 60 వేల జిప్‌లాక్ ప్యాకెట్లలో ఒక్కో ప్యాక్‌లో రెండు లడ్డూలు ఉంచారు. కడపజిల్లా ఒంటిమిట్టలో జరుగుతున్న శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 22వ తేదీ సాయంత్రం 6:30 నుంచి 8:30 గంటల మధ్య అత్యంత వైభవంగా జరిగే రాష్ట్ర పండుగ శ్రీ సీతా రాముల కల్యాణంలో పాల్గొనే భక్తులకు ఈ లడ్డూలను ప్రసాదంగా అందజేయను న్నారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి సేవా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సింహ వాహనంపై శ్రీ సీతారామలక్ష్మణుల అభయం

**తిరుమల,ఏప్రిల్ 19, ఆంధ్రపత్రిక :** ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజు శుక్రవారం రాత్రి శ్రీ సీతారామలక్ష్మణులు సింహ వాహనంపై భక్తులకు అభయమిచ్చారు. రాత్రి 7 గంటల నుండి ఊరేగింపు వైభవంగా జరిగింది. కేరళ డ్రమ్స్, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీవారి దశావతారాల్లో నాలుగవది నరసింహ అవతారం కావడం సింహం గొప్పదనాన్ని తెలియజేస్తోంది. యోగశాస్త్రంలో సింహం బలానికి(వహనశక్తి), వేగానికి (శీఘ్రగమన శక్తి) ఆదర్శంగా భావిస్తారు. భక్తుడు సింహబలం అంతటి భక్తిబలం కలిగినప్పుడు భగవంతుడు అనుగ్రహిస్తాడు అని వాహనసేవలో అంతరార్థం. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఇఓ నటేష్ బాబు, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్ పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీరామపట్టాభిషేకం

**తిరుమల,ఏప్రిల్ 19, ఆంధ్రపత్రిక :** తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో శుక్రవారం రాత్రి శ్రీరామ పట్టాభిషేకం వైభవంగా జరిగింది. ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, మూలవర్లకు అభిషేకం నిర్వహించారు. ఉదయం 8 గంటలకు ఉత్సవమూర్తులను ఊంజల్‌మండపానికి వేంచేపు చేశారు. అనంతరం నరసింహతీర్థం నుండి తెచ్చిన తీర్థంతో శ్రీకోదండరామునికి అభిషేకం చేశారు. ఉదయం 9 నుండి 11 గంటల వరకు యాగశాలలో అగ్నిప్రతిష్ట, చతుర్దశ కలశ స్నపన తిరుమంజనం నిర్వహించారు. రాత్రి 7 గంటల నుండి శ్రీరామపట్టాభిషేకం వైభవంగా జరిగింది. రాత్రి 8.30 గంటలకు బంగారు తిరుచ్చిపై శ్రీ సీతారామలక్ష్మణులు, ప్రత్యేక తిరుచ్చిపై శ్రీఆంజనేయస్వామి వారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఓ నాగరత్న, అదనపు ఎఫ్ ఏ అండ్ సిఏఓ రవి ప్రసాదు, ఏఇఓ పార్థసారథి, సూపరింటెండెంట్ సోమశేఖర్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పదవీ విరమణ పొందిన

# ఉపాధ్యాయునికి సన్మానం



**పాలసముద్రం మండలం, ఏప్రిల్ 19(ఆంధ్రపత్రిక):** మండలంలో ఎస్ఆర్ఆర్ కండ్రిగ జడ్పీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న చిన్నరాజ్ శుక్రవారం పదవీవిరమణ పొందారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు శాలువ, పులామాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మనోహర్ నాయుడు, స్థలదాత మున్రోత్తం నాయుడు,ఉపాధ్యాయులు ఎలుమలై, రఘు, రమేష్, సునీత,తదితరులు పాల్గొన్నారు.

ప్రజలతో మమేకమవుతూ ముందుకు

సాగుతున్న ఉప్పల హారిక రాము

# ప్రజా దీవెన కార్యక్రమం



**గూడూరు19 ఏప్రిల్ (ఆంధ్రపత్రిక) :** గూడూరు మండలం తరకటూరు ఎన్నికల ప్రచారం భాగంగా ప్రజా దీవెన కార్యక్రమంలో పాల్గొని గడపగడపను సందర్శిస్తున్న పెడన నియోజకవర్గ శాసనసభ అభ్యర్థి ఉప్పాల రాము మరియు కృష్ణా జిల్లా జడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారిక ప్రజా దీవెన కార్యక్రమం నిర్వహిస్తూ ప్రతి గడప గడపకూ వెళ్లి కరపత్రం పంపిణీ చేస్తూ ప్రతి ఒక్కరిని మర్యాదపూర్వకంగా కలిసి మీ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి పెడన నియోజకవర్గ శాసనసభ్యుడిగా ఉప్పాల రాము మరియు మచిలీపట్నం పార్లమెంట్ సభ్యునిగా సింహాద్రి చంద్రశేఖర్ ని గెలిపించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో పెడన నియోజకవర్గ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రజల ఆర్థికాభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా.మురళి మోహన్ యాదవ్**



**పుంగనూరు, ఏప్రిల్ 19, ఆంధ్ర పత్రిక :** ప్రజల ఆర్థికాభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ పుంగనూరు నియోజకవర్గ అభ్యర్థి డా.మురళి మోహన్ యాదవ్ అన్నారు. గురువారం ఆయన తన నామీనేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుంగనూరు నియోజకవర్గంలో రాష్ట్రంలో కనుమరుగైన జాతీయ కాంగ్రెస్ పార్టీ ఇప్పుడిప్పుడే కోలుకొంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రం, కర్ణాటక రాష్ట్రంలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలన్న సంకల్పంతో తెలుగు రాష్ట్రాలలో ప్రజలకు అనేక నూతన సంక్షేమ పథకాలు అమలుకు శ్రీకారం చుట్టారన్నారు.ఈ క్రమంలోనే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అధికారం సాధించేందుకు నూతన అధ్యక్షురాలుగా దివంగత మాజీ ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె షర్మిలను నియమించారన్నారు. ఈ నేపథ్యంలో పుంగనూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా సామాజిక కార్యక్రమాలు చేపట్టిన బి.సి. యువతగా తనకు అవకాశం కల్పించారన్నారు. రాష్ట్రంలో ప్రజలు సుఖ సంతోషాలుతో ఉండాలన్నా, రాష్ట్రంలో ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందలన్నా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని తెలిపారు. అలాగే రాష్ట్రంలో తెలుగుదేశం ,బి.జె.పి.కి ఓటువేస్తే బడుగు బలహీన వర్గాలు ఇంకా అధః పాతాళానికి వెళతారని తెలిపారు. బడుగు బలహీన వర్గాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే ప్రజలు అందరు హస్తం గుర్తు పై తమ అమూల్యమైన ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైష్ణవిదేవి ఆలయంలో విశేష పూజలు



**చౌడేపల్లి,ఏప్రిల్19(ఆంధ్రపత్రిక) :** మండలంలోని పుదిపట్లలో వెలసిన వైష్ణవీదేవి ఆలయంలో విశేష పూజలు జరిగాయి.శుక్రవారం ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు,అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి చల్లని ఆశీస్సులు ప్రజలు అందరిపై ఉండాలని,పంటల సమృద్ధిగా పండి ప్రతి ఇంట ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.వైష్ణవి దేవి కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా ప్రసిద్ధిగాంచిందన్నారు.భక్తుల కొంగు బంగారంగా అమ్మవారు ప్రసిద్ధిగాంచారన్నారు. ప్రతి శుక్రవారం సాంప్రదాయ బద్ధంగా ఆలయంలో పూజలు నిర్వహిస్తారన్నారు.అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తుల కోసం అన్ని వసతులు కల్పించడంతోపాటు,తీర్థ ప్రసాదాలు అందజేయడం జరుగుతుందన్నారు.ఆలయాన్ని ఎంతో అభివృద్ధి చేశామని,దాతల సహకారంతో మరింత అభివృద్ధి చేస్తామని ఆయన వెల్లడించారు.

జవహర్ నవోదయ విద్యాలయంలో

# జిల్లా స్థాయి ప్రేరణ ఉత్సవము



**ఆత్మకూరు, ఏప్రిల్ 19,ఆంధ్రపత్రిక :** జవహర్ నవోదయ విద్యాలయం క్రిష్ణాపురం నందు జిల్లాస్థాయి ప్రేరణ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మం డల స్థాయిలో వ్యాస రచన,పద్య పఠనం, చిత్ర లేఖనం, కథలు, పాటలు తదితర అంశాలలో విజేతలుగా నిలిచిన విద్యార్థినీ విద్యార్థులకు నేడు జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో జిల్లాలోని అన్ని మండలాల నుండి విద్యార్థులు పాల్గొన్నారు.వీరిలో 15 మంది బాలికలు,15 మంది బాలురు ను మొదటి రౌండ్‌కు ఎంపిక చేశారు.వీరికి ఇంటర్వ్యూ లు నిర్వహించి రాష్ట్ర స్థాయికి ఇద్దరిని ఎంపిక చేస్తారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఉషా రాణి,ప్రేరణ కార్యక్రమ రాష్ట్ర పరిశీలకులు శారదా కుమారి,అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సుధీర్ బాబు,జవహర్ నవోదయ విద్యాలయ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ గౌసియా బేగం తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి జడ్జిలుగా బ్రాహ్మణపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు మాధవరావు, జవహర్ నవోదయ విద్యాలయ సీనియర్ లెక్చరర్ రాజశేఖర్,ఉపాధ్యాయులు శంకర్, రాజేంద్రకుమార్,మంజుల,భాగ్యలక్ష్మి,జవహర్ నవోదయ విద్యాలయ సిబ్బంది,విద్యార్థులు,గైడ్ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# కేశినేని శివనాథ్ నామినేషన్





- ప్రత్యర్థుల గుండెలు బేజారు... ఎన్డీయే కూటమి హుషారు
- విజయోత్సవాన్ని తలపించిన కేశినేని శివనాథ్ నామినేషన్ ర్యాలీ
- సబ్ కలెక్టర్ ఆఫీస్‌లో నామినేషన్ దాఖలు చేసిన శివనాథ్
- ర్యాలీలో పాల్గొన్న కేశినేని శివనాథ్ కుటుంబ సభ్యులు
- ర్యాలీలో పాల్గొన్న గద్దె... సబ్ కలెక్టర్ ఆఫీస్‌కి వచ్చిన తంగిరాల సౌమ్య
- ప్రచార రథంపై తన మాటలతో ఆకట్టుకున్న నాగుల్ మీరా
- బుద్దా వెంకన్న డ్రైవింగ్‌లో బుల్లెట్ ఎక్కి సందడి చేసిన శివనాథ్
- ర్యాలీలో పాల్గొన్న ఆటో కార్మికులు, అసంఘటిత శ్రామికులు
- రోడ్డుకి ఇరువైపుల జెండాలతో స్వాగతం పలికిన ప్రజానీకం





**విజయవాడ, ఏప్రిల్ 19 (ఆంధ్రపత్రిక):** కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల్లో విజయవాడ నగరవీధుల్లో పండుగ వాతావరణం కనిపించింది. అదే బిజెపి జనసేన బలపరిచిన విజయవాడ పార్లమెంట్ టిడిపి అభ్యర్ధి కేశినేని శివనాథ్ నామినేషన్ కార్యక్రమం...కనకదుర్గమ్మ కొండ కింద నుంచి బందరు రోడ్‌లోని సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు జనసందోహం ఒకే మాట... ఒకే బాటగా ఎండను సైతం లెక్క చేయ కుండా నడిచింది. విజయవాడనగర వీధులు ఎన్డీయే కూటమిలోని మూడు రంగుల జెండాలతో రెపరెపలాడాయి. ఓర్పుతో... ఓర్చుకొని... ఓర్చుకొని కట్టలు తెంచుకున్న ఆవేశం... ఉత్సాహంగా మారి ఓ ప్రవాహంగా పొంగి కేశినేని శివనాథ్ నామినేషన్ ర్యాలీ జనసంద్రాన్ని తలపించింది.విజయోత్సవాన్ని తలపించిన ఈ ర్యాలీ తెలుగుదేశం కార్యకర్తల్లోనే కాదు బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తల్లో ఎనలేని ఉత్సాహాన్ని, ప్రత్యర్థుల గుండెల్లో బేజారును కలిగించిందని చెప్పాలి. శుక్రవారం ఉదయం విజయవాడ టిడిపి ఎంపి అభ్యర్ధి కేశినేని శివనాథ్ నామినేషన్ దాఖలు ఒక ప్రభంజనంలా సాగింది. విజయో త్సవ ర్యాలీని తలపించింది. విజయవాడ ఇంద్రకీలాద్రిపై ఉన్న కనకదుర్గమ్మ ఆశీస్సులు అందుకోని..వేలాదిమంది ప్రజల ఆదరాభిమానాలతో, నినాదాల హోరుతో, జయ జయ ధ్వానాల మధ్య బందరు రోడ్డులోని సబ్ కలెక్టర్ కార్యా లయంలో కేశినేని శివనాథ్ నామినేషన్ దాఖలు చేశారు. మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్ ప్రపోజ్ చేయగా కేశినేని శివనాథ్ నామినేషన్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేశారు. గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్ విజయవాడ పార్లమెంట్ కార్యాయలంలో శుక్రవారం ఉదయం కేశినేని శివనాథ్ కుటుంబ సభ్యులు... నామినేషన్ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబ పెద్దల ఆశీర్వచనాలు శివనాథ్ అందుకున్నారు. అనంతరం బెంజి సర్కిల్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆ తర్వాత కుటుంబ సభ్యులతో కలిసి కనకదర్గమ్మ దర్శనం చేసుకున్నారు. అలాగే కొండ కింద వున్న హజ్రత్ సయ్యద్ షాహ్ ఖాదిరి దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఆ తర్వాత వినాయకుడి గుడిలో పూజలు నిర్వహించి ప్రచార రథం ఎక్కారు..ప్రచార రథం ఎక్కటానికి ముందు ఎన్టీఆర్ జిల్లా మహిళ అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషా రాణి ఆధ్వర్యంలో తెలుగు మహిళ సంఘం నాయకులు వరుసుగా నిలబడి మంగళ హారతులిచ్చి... విజయతిలకం దిద్దారు. అంతకు ముందు మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న బుల్లెట్ బండి నడపగా, దానిపై శివనాథ్ కూర్చొని కండువా గాల్లో ఊపుతూ కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. ఎన్డీయే నాయకులు ప్రతి సెంటర్‌లో గజమాలతో శివనాథ్‌కి స్వాగతం పలికారు. వినాయకుడి గుడి దగ్గర ప్రచార రథం ఎక్కిన శివనాథ్ ప్రజలకు అభివాదం చేస్తూ భారీ జన సందోహం మధ్య కదిలింది. ప్రచార రథంపై శివనాథ్‌తో పాటు జిల్లాపార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్, తూర్పు నియో జకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్ధి గద్దె రామ్మోహన్, టిడిపి జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాబిరామ్, రాష్ట్ర అధికార ప్రతినిధి కె.నాగుల్ మీరా, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, ఎమ్.ఎస్. బేగ్ బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్..జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా సమన్వయకర్త అమ్మిశెట్టి వాసు వుండి కార్యకర్తల్లో ఉత్సాహన్ని నింపారు. కాళేశ్వరరావు మార్కెట్ సెంటర్ దగ్గరకి ర్యాలీ వచ్చిన సమయంలో ఫ్లైఓవర్‌పై నుంచి



ప్రచార రథం పైకి పూల వర్షం కురిపించారు. అలాగే రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫతావుల్లా ఆధ్వర్యంలో శివనాథ్ విజయాన్ని కాంక్షిస్తూ మస్లిం మత పెద్దలు ప్రార్ధనలు నిర్వహించి.. ఆశీస్సులు అందించారు. ఈ ర్యాలీలో ఆటో కార్మికులు, అసంఘటిత శ్రామికులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతు తెలియ జేశారు. అలాగే ఎపి ఎమ్మార్పిఎస్ నేతలు కూడా ఈ ర్యాలీలో పాల్గొని శివనాథ్‌కు మద్దతు అందించారు. తమ్మలపల్లి కళాక్షేత్రం ఎదురువున్న అంబేడ్కర్ విగ్రహానికి సోషల్ డెమోక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు మాదిగాని గురునాథం ఆధ్వర్యంలో శివనాథ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఆ తర్వాత యునైటెడ్ క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు అప్పికట్ల జవాహర్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో ఫాదర్స్‌తో ప్రార్ధనలు జరిపించి జపమాల బహుకరించారు. సమయ బావం కావటంతో పాత బస్టాండ్ సెంటర్ నుంచి ప్రచార రథం దిగి...కారులో సబ్ కలెక్టర్ ఆఫీస్ కి వెళ్లిఅక్కడ మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్ ను కలుపుకుని .నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ దాఖలు చేసి వచ్చే సమయంలో నందిగామ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్ధి తంగిరాల సౌమ్య శివనాథ్‌ను కలిసి అభినందనలు తెలియజేశారు.

**జీవన ప్రమాణాలు పెంచటమే లక్ష్యం : కేశినేని శివనాథ్**

ఎన్టీఆర్ జిల్లాలో సగటు సామాన్యుల జీవన ప్రమాణాలు పెంచేవిధంగా కృషి చేస్తానని కేశినేని శివనాథ్ అన్నారు. నామినేషన్ దాఖలు చేసిన అనంతరం సబ్ కలెక్టర్ ఆఫీస్ ముందు మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు నమ్మకాన్ని నిలబెడతానని, జిల్లాలోని ఏడు నియోజకవర్గాలో ఎన్డీయే అభ్యర్ధుల్ని గెలిపించి కానుకగా అందిస్తానని తెలియజేశారు. ఈ ప్రయాణంలో అండగా నిలబడిన కార్యకర్తలకు ఎప్పుడు తోడుగా వుంటానని చెప్పారు. ఏడు నియోజవర్గాలనుంచి వచ్చిన ఎన్డీయే నాయకులకు, కార్యకర్తలకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. నామినేషన్ ర్యాలీ బ్రహ్మాండంగా సాగిందని..ఈ ర్యాలీ చూసి ప్రత్యర్ధుల గుండెల్లో వణుకు మొదలైందని...వైసిపి పై ఎంత వ్యతిరేక వుందో ర్యాలీకి వచ్చిన ప్రజానీకాన్ని చూస్తే అర్ధమైవుందన్నారు. రాష్ట్రంలో, దేశంలో ఎన్డీయే కూటమి రాబోతుందన్నారు. రాష్ట్రంలో కుంటుపడిన అభివృద్దిని చంద్రబాబు నాయకత్వంలో... మోదీ సహకారంతో గాడిన పెడతామని చెప్పారు. రాష్ట్రంలో చాలా సమస్యలు వున్నాయి..వాటిని పరిష్కరించటంతోపాటు యువతకి ఉద్యోగాలు, అమరావతి రాజధాని, పోలవరం నిర్మాణం త్వరిగతిన చేపట్టి పూర్తి చేస్తామన్నారు. అలాగే త్వరలో లోకల్ మేనిఫెస్టో విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజు, రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సొంగా సంజయ్ వర్మ, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు ఇత్తడి చార్లెస్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు కరీముల్లా, చెన్నుపాటి శ్రీను, కాకు మల్లిఖార్జున యాదవ్, వెనిగళ్ల రాము, తిరువూరు నియోజవకర్గ టిడిపి నాయకులు శావల దేవదత్తు, బిసి నాయకురాలు నూకాలమ్మ, జనసేన పార్టీ సెంట్రల్ నియోజకవర్గ ఇన్ చార్జ్ వంశీలతోపాటు ఏడు నియోజకవర్గాల బిజెపి, టిడిపి, జనసేన పార్టీ ఇన్ చార్జులు, మండలాధ్యక్షులు, గ్రామ సర్పంచులు, మహిళనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







ఒంగోలులోని కాపు కల్యాణ మండపంలో ఒంగోలు శాసనసభ అభ్యర్థి దామచర్ల జనార్దన్ రావు ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయులు యువ నాయకులు మాగుంట రాఘవ రెడ్డి సమక్షంలో వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర కార్యదర్శి కోలా ప్రభాకర్ నేడు వై.యస్.ఆర్.సి.పి ని వీడి తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ నాయకులు,అధ్యక్షులు, అభిమానులు పాల్గొనడం జరిగింది.



ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి మరియు వారి తనయులు మాగుంట నిఖిల్ రెడ్డిని కలిసిన మార్కాపురం తెలుగుదేశం పార్టీ, జనసేన, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండల పార్టీ అధ్యక్షులు, అభిమానులు.



ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి మరియు వారి తనయులు మాగుంట నిఖిల్ రెడ్డిని కలిసిన మార్కాపురం తెలుగుదేశం పార్టీ, జనసేన, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండల పార్టీ అధ్యక్షులు, అభిమానులు





యర్రగొండపాలెం నియోజకవర్గంలో యర్రగొండపాలెం శాసనసభ అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి వారి తనయులు నిఖిల్ రెడ్డి మరియు ర్యాలీలో పాల్గొన్న నాయకులు, తెలుగుదేశం,జనసేన, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



కొండపి నియోజకవర్గంలో యం.ఆర్.ఓ కార్యాలయం ప్రక్కన ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్న ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయులు యువ నాయకులు మాగుంట రాఘవ రెడ్డి, యువ నాయకులు దామచర్ల సత్య, జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, కొండేపి నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ కనపర్తి మనోజ్ కుమార్, వరికూటి నాగరాజు మరియు తదితర నాయకులు, తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



కరవదిలో జరిగిన తెలుగుదేశం పార్టీ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి కోడలు యువ నాయకులు మాగుంట రాఘవ రెడ్డి సతీమణి చందన, మాగుంట శ్రీనివాసులు రెడ్డి మరదలు శశికళ, చెల్లెళ్లు సురేఖ, సుధా, సంధ్య, ప్రణతి, దామచర్ల జనార్దన్ రావు అత్తమ్మ సీతకుమారి, ఒంగోలు శాసనసభ అభ్యర్థి దామచర్ల జనార్దన్ కుమార్తె అనిషా లక్ష్మి, ఆత్మకూరి బ్రహ్మయ్య మరియు పలువురు మహిళా కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.







Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com